మనసులోమాట
KANCHARLA
నిజమే మా ఇజం.. అదే మా జర్నలిజం..
సంచలన తెలుగు దిన పత్రిక
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం | విజయ నగరం | విశాఖపట్నం
ఆదివారం 24 మే, 2026
పేజీలు : 16

ఘనంగా

స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర

పార్వతీపురం(సాలూరు)మనసులో మాట జిల్లా ప్రతినిధి, మే 23: సాలూరు పట్టణంలో నిర్వహించిన "స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి గుమ్మిడి సంధ్యారాణి పాల్గొని ప్రజల్లో పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. స్వచ్ఛత ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొంటూ పట్టణాలను పరిశుభ్రంగా ఉంచడంలో ప్రజలు భాగ స్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఇంధన పొదుపు చర్యల్లో భాగంగా మంత్రి ఇంటి నుంచి బైక్‌పై కార్యక్రమానికి హాజరయ్యారు. కారు వినియోగాన్ని తగ్గించి ఇంధనాన్ని ఆదా చేయాలని

-మిగతా2లో

తీవ్రమైన వడగాల్పుల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- ఇన్‌ఛార్జ్ కలెక్టర్ ఎస్. సేధు మాధవన్

విజయనగరం (మనసులో మాట) జిల్లా ప్రతినిధి, మే 23: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ శాఖ సమాచారం ప్రకారం ఈ నెల 20వ తేదీ నుండి 24వ తేదీ వరకు జిల్లాలో తీవ్రమైన వడగాల్పులు వీచే అవకాశం ఉందని, ఈ నేపథ్యంలో ప్రజలందరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని విజయనగరం జిల్లా ఇన్-ఛార్జ్ కలెక్టర్ ఎస్. సేధు మాధవన్ ఒక ప్రకటనలో కోరారు. ఎండ తీవ్రత, వడగాల్పుల పట్ల జిల్లా ప్రజలను చైతన్యపరిచేందుకు, వడదెబ్బ బారిన పడకుండా ఉండేందుకు తీసుకోవలసిన జాగ్రత్తలను ఆయన సూచించారు.

ఎండ తీవ్రత సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు

ఎండ వేడికి తట్టుకునేందుకు వీలుగా తెలుపు రంగు గల పలుచటి కాటన్ వస్త్రాలను మాత్రమే ధరించాలి. ఎండలో బయటకు వెళ్లేటప్పుడు తప్పనిసరిగా తల పై టోపీ పెట్టుకోవాలి లేదా రుమాలు కట్టుకోవాలి. రోజులో ఎక్కువ సార్లు మంచి నీరు త్రాగాలి. ఇంటి నుండి బయటకు వెళ్లేముందే ఒక గ్లాసు మంచి నీరు త్రాగడం అలవాటు చేసుకోవాలి. ఉప్పు కలిపిన మజ్జిగ, గ్లూకోజ్ కలిపిన నీటిని త్రాగడం ఎంతో శ్రేయస్కరం. ఎండలో నుంచి వచ్చిన వెంటనే చల్లని నిమ్మరసము గాని, కొబ్బరినీరు లేదా చల్లని నీరు త్రాగాలి. ఒకవేళ ఎవరైనా వడదెబ్బకు గురైతే వారిని వెంటనే నీడగా ఉన్న చల్లటి ప్రాంతానికి చేర్చాలి. తడిగుడ్డతో శరీరం అంతా రుద్దుతూ ఉండాలి. పరిస్థితి సాధారణ స్థితికి రాకపోతే శీతల వాతావరణంలో దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించాలి. తీవ్రమైన ఎండలో బయటికి వెళ్ళినప్పుడు తల తిరగడం వంటి ఇతర అనారోగ్య సమస్యలు ఏర్పడితే, ఏ మాత్రం ఆలస్యం చేయకుండా దగ్గరలో ఉన్న వైద్యున్ని సంప్రదించి ప్రాథమిక చికిత్స పొందాలి. ఉదయం 11.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల మధ్యకాలంలో అత్యవసరమైతే తప్ప ప్రజలు ఎవరూ బయటికి రాకూడదు. వేసవి

-మిగతా2లో

ఎలక్ట్రికల్ స్కూటర్‌పై ప్రయాణించిన ఎమ్మెల్యే అదితి

విజయనగరం, మే 23 (మనసులో మాట): ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇంధనం పొదుపు చేయుటకు ఇచ్చిన పిలుపు మేరకు శనివారం విజయనగరం మండలం ద్వారపూడి గ్రామంలో నిర్వహించిన స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొనుటకు స్థానిక శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు ఎలక్ట్రిక్ స్కూటర్ పై ప్రయాణం చేశారు. ద్వారపూడి గ్రామంలో గల చెత్త నుండి సంపద తయారీ కేంద్రానికి మంజూరైన నూతన యంత్రాలను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇంధన పొదుపుకు ప్రతి ఒక్కరూ తమ వంతు ప్రయత్నం చేయాలని కోరారు.

చీపురుపట్టి రోడ్డును క్లీన్ చేసిన ఇన్చార్జి కలెక్టర్

ఆపరేషన్ క్లీన్ స్వీప్‌కు శ్రీకారం

శ్రీకాకుళం, మే23 (మనసులో మాట): నగరం రూపురేఖలు మార్చేందుకు ప్రతీ బాధ్యత తీసుకోవాలని ఇన్ చార్జ్ కలెక్టర్ ఫర్మాన్ అహమ్మద్ ఖాన్ పిలుపునిచ్చారు. శనివారం నుండి జూన్ 20 వరకు నిర్వహించనున్న ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమాన్ని ఏడు రోడ్ల జంక్షన్ వద్ద శనివారం జెండా ఊపి కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న పారిశుధ్యం మెరుగుదలకై ప్రత్యేక చర్యలు చేపడుతుందన్నారు. మే 23 నుండి జూన్ 20వ తేదీ వరకు నిర్వహించే ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమంలో భాగంగా మొదటి వారం రోజులు నగరంలోని రోడ్స్ & బ్లాక్ స్పాట్స్, ఎల్లో &రెడ్ స్పాట్స్ క్లీనింగ్ చేయనున్నట్లు పేర్కొన్నారు. రెండవ వారంలో మురుగునీటి కాలువలు, వరద నీటి కాలువలలో పూడిక తొలగించడం జరుగుతుందని తెలిపారు. మూడో వారంలో చెత్త వర్గీకరణపై ప్రజలకు అవగాహన, వాణిజ్య ప్రాంతాలలో ప్రత్యేక పారిశుధ్యంపై దృష్టిపెట్టడం జరుగుతుందన్నారు. నాలుగో వారంలో సామూహిక మరుగుదొడ్లు నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించడం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. పారిశుధ్య కార్మికులు ఉదయాన్నే ఇంటింటికీ వెళ్లి చెత్త సేకరణకు వచ్చినపుడు చెత్తను వారికి అందజేయాలన్నారు. నగరాన్ని

-మిగతా2లో

కొమరాడ ఇసుక త్రవ్వకాలపై వాస్తవాలు...ఇవే.

మైన్స్ ఎ.డి కె. రాము.

కురుపాం, మే 23 (మనసులో మాట) : కొమరాడ ఇసుక త్రవ్వకాలకు కోరిశీల గ్రామం నాగావళి నదిలో మే 20 వ తేదీన నిబంధనల ప్రకారం మైనింగ్ కంపెని వారికి అనుమతులు ఇవ్వడం జరిగిందని ఏ.డి.కె రామ్ ఒక ప్రకటనలో తెలిపారు.. మైనింగ్ కంపెనీ వారు నదిలోకి వెళ్లి కొబ్బరికాయ కొడుతుండగా కొందరు వ్యక్తులు 1) పువ్వల లక్ష్మి, 2) పువ్వల ఆదయ్య మరియు కొండ గొర్రి కంబయ్య అడ్డుకున్నారని కంపెనీ వారు తెలిపారని అన్నారు. అదే రోజు సాయంత్రం అనగా మే 20వ తేదీన పైన తెలిపిన వారు ఎ.డి కార్యాలయానికి వచ్చి తమ పొలాల్లో ఇసుక త్రవ్వకానికి వచ్చారని, విచారణ చేసి న్యాయం చేయాలని కోరడం జరిగిందన్నారు. అందు నిమిత్తం సంబంధిత మండల తహసీల్దార్ కి విచారణ చేపట్టాలని కోరడం జరిగిందని. కానీ మే 21వ తేదీ ఉదయం అదే వ్యక్తులు కలెక్టర్ కార్యాలయం ముందు నిలబడి వీడియో ఇంటర్వ్యూలు ఇచ్చినట్లు తెలిసిందన్నారు. మా కార్యాలయలో ఇచ్చిన ఫిర్యాదుని చీఫ్ సెక్రటరీ, నారా లోకేష్ కి పంపినట్లు వీడియోలో ప్రదర్శించారు. ఆ వీడియోలను పరిశీలించిన వారు తాహసీల్దార్, సబ్ కలెక్టర్, జాయింట్ కలెక్టర్, జిల్లా కలెక్టర్ వారికి ఇటువంటి ఫిర్యాదు ఇవ్వకుండానే తమ పిటీషన్ పట్టించుకోలేదని ఉన్నతాధికారులను తప్పు పట్టడం చాలా గర్హనీయం. జిల్లా అధికారులకు ఇవ్వకుండా నేరుగా రాష్ట్రస్థాయి అధికారులకు ఫిర్యాదు చేయడంలో దురుద్దేశం కానవస్తోంది. కలెక్టరేట్ ముందు వీడియోలు ఇచ్చినవారు కనీసం ఫిర్యాదుని ఆ సమయానికి కలెక్టరేట్లో ఉన్న జాయింట్ కలెక్టర్ కి గాని, డిఆర్ఓ కి గానీ ఫిర్యాదు అందజేయలేదు. మైనింగ్ ఇంకా ప్రారంభం కాకముందే అధికారులు అక్రమ మైనింగ్ చేస్తున్నారని ఆరోపించడం దుర్మార్గం. చట్టప్రకారం అభ్యంతరం వ్యక్తం చేసిన తరువాత విచారించి నిబంధనల మేరకు చర్యలు చేపట్టడం జరుగుతుందని రాము తెలిపారు. ఇటీవల కాలంలో మైన్స్ శాఖ వారు పలు అక్రమ ఇసుక త్రవ్వకాలపై దాడులు జరిపి పలు వాహనాలపై చర్యలు చేపట్టడం జరిగిందని వారిచే దురుద్దేశ పూర్వకంగా ప్రేరేపింపబడిన వ్యక్తులు ఇటువంటి వీడియోలు చేయడం తీవ్రంగా ఖండిస్తున్నామని ఏ.డి రాము తెలిపారు.

తీవ్రమైన వడగాల్పుల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

– మొదటిపేజీ తరువాయి

కాలంలో నలుపు రంగు దుస్తులు, మందంగా ఉండే దుస్తులను అస్సలు ధరించరాదు. సూర్యకిరణాలకు, వేడి గాలికి నేరుగా గురికాకూడదు. వేడిగా ఉన్న సూర్యకాంతిలో గొడుగు లేకుండా, అలాగే తలకి టోపీ లేదా రుమాలు లేకుండా తిరగరాదు. శీతలపానీయములు, మంచు ముక్కలు వంటివి తీసుకోకూడదు, వీటి వల్ల గొంతుకు సంబంధించిన అనారోగ్య సమస్యలు ఏర్పడతాయి. వడదెబ్బకు గురి అయిన వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ వేడి నీటిలో ముంచిన బట్టతో తుడవరాదు. ?జిల్లాలో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడే సమయంలో ప్రజలు చెట్లు, టవర్లు, పోల్స్, పొలాలు మరియు బహిరంగ ప్రదేశాల్లో ఉండకూడదు. వెంటనే సురక్షితమైన భవనాలలో ఆశ్రయం పొందాలి.

జిల్లా యంత్రాంగం సన్నద్ధం: తీవ్రమైన ఎండలు, వడగాల్పుల నేపథ్యంలో జిల్లా యంత్రాంగం అన్ని ముందస్తు చర్యలు చేపట్టిందని, సంబంధిత అధికారులకు ఇప్పటికే తగిన ఆదేశాలు జారీ చేశామని ఇన్-ఛార్జ్ కలెక్టర్ తెలిపారు. కావున జిల్లా ప్రజలు ఎలాంటి ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదని, అయితే ప్రజలందరూ అప్రమత్తంగా ఉంటూ జిల్లా యంత్రాంగానికి పూర్తిగా సహకరించాలని ఎస్. సేధు మాధవన్ పిలుపునిచ్చారు.

కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చెయ్యాలి : ఆప్

విజయనగరం, మే 23 (మనసులో మాట) : వైద్య, విద్య కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే జాతీయ అర్హత ప్రవేశ పరీక్ష (నీట్) ప్రశ్నాపత్రాలు రక్షించలేని మోడీ ప్రభుత్వానికి దేశాన్ని పరిపాలించే అర్హత లేదని ఆప్ జిల్లా కన్వీనర్ డాక్టర్ పైలా రమేష్ రాజు అన్నారు. నీట్ ప్రశ్న పత్రాలు లీకేజ్ వ్యవహారంపై శనివారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. నీట్ ప్రశ్న పత్రాలను కాపాడలేని కేంద్ర విద్యా శాఖ మంత్రి తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి అన్ని అక్రమాలనేని ఆరోపించారు. ఎలక్షన్ కమిషన్ ను, న్యాయ వ్యవస్థను భ్రష్టు పట్టిం చారని, అమెరికాకి లొంగిపోయి విదేశాంగ విధానాన్ని భ్రష్టు పట్టించారని విమర్శించారు. ధరలను పెంచి ప్రజల జీవితాలను భ్రష్టు పట్టిస్తున్నారని, దేశంలో వనరులన్నీ కార్పొరేట్లకు దోచిపెట్టి దేశాన్ని నాశనం చేస్తున్నారని మండిపడ్డారు. నీట్ పేపర్ లీకేజీ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం చేతగాని తనానికి నిదర్శనమని, దేశ ప్రజల వైద్య విద్య ప్రమాదంలో పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. నీట్ పరీక్షలు వికేంద్రీకరణ చేసి పనికిమాలిన ఎన్టిఏను రద్దు చెయ్యాలని రమేష్ రాజు డిమాండ్ చేశారు. సుమారు 22 లక్షల మంది విద్యార్థులు నీట్ విద్యార్థుల జీవితాలతో కేంద్ర ప్రభుత్వం ఆటలాడుకోవడం తగదన్నారు.

ఆపరేషన్ క్లీన్‌స్వీప్‌లో ప్రజలు భాగస్వాములు కావాలి

ఎంఎల్ఏ అదితితో కలిసి జిల్లా ఇన్-ఛార్జి కలెక్టర్ ఎస్.సేధు మాధవన్ ప్రత్యేక కార్యక్రమానికి శ్రీకారం

విజయనగరం, (మనసులో మాట) జిల్లా ప్రతినిధి, మే 23 : పట్టణాల్లో పారిశుధ్యాన్ని మెరుగుపరిచి, పరిశుభ్రంగా రూపొందించే లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమంలో ప్రజలంతా స్వచ్ఛందంగా భాగస్వాములై విజయవంతం చేయాలని జిల్లా ఇన్ఛార్జి కలెక్టర్ ఎస్.సేధు మాధవన్ పిలుపునిచ్చారు. నెల రోజుల ఈ ప్రత్యేక కార్యక్రమానికి ఎంఎల్ఏ పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజుతో కలిసి శనివారం ఉదయం స్థానిక జెడ్పి కార్యాలయం సమీపంలో శ్రీకారం చుట్టారు. దీనిలో భాగంగా వాటర్ ట్యాంకర్లతో యెల్లో స్పాట్లను కడిగి దుర్వాసనను తొలగించే ప్రక్రియను, గోడలకు సున్నం వేసి మోరల్ పెయింటింగ్ చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. పట్టణంలో పచ్చదనాన్ని పెంచేందుకు మొక్కలు నాటారు. ముందుగా జెండా ఊపి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇన్ఛార్జి కలెక్టర్ సేధు మాధవన్ మాట్లాడుతూ, ప్రజల భాగస్వామ్యం ఉన్నప్పుడే కార్యక్రమం విజయవంతం అవుతుందని అన్నారు. వారానికో ప్రాధాన్యతాంశంతో నెలరోజులపాటు ఆపరేషన్ క్లీన్ స్వీప్ నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. దీనిలో భాగంగా పట్టణాల్లో గుర్తించిన 150 రెడ్, యెల్లో, బ్లాక్ స్పాట్లను గ్రీన్ స్పాట్లుగా మార్చడం, బల్క్ వేస్ట్ ఉత్పత్తిదారులకు అవగాహన కల్పించి, నిర్మూలనా చర్యల్లో వారిని భాగస్వాములను చేయడం జరుగుతుందని చెప్పారు. యెల్లో స్పాట్స్‌ను గ్రీన్ స్పాట్స్‌గా మార్చి గోడలపై నైతిక బోధనలతో కూడిన పెయింటింగ్స్ వేయిస్తామని తెలిపారు. ప్రజలు తమ ఇంటివద్దనే తడిచెత్త, పొడిచెత్తగా వేరుచేసి ఇవ్వాలని సూచించారు. విజయనగరాన్ని పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన కార్పొరేషన్ గా మార్చడంలో ప్రజలంతా తమవంతు సహకారాన్ని అందించాలని ఇన్ఛార్జి కలెక్టర్ కోరారు. ఎంఎల్ఏ అదితి విజయలక్ష్మి గజపతిరాజు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రాష్ట్రాన్ని పరిశుభ్రంగా మార్చాలని ఆపరేషన్ క్లీన్ స్వీప్ నిర్వహిస్తున్నామని చెప్పారు. గత ప్రభుత్వం చెత్తపన్ను వసూలు చేసినప్పటికీ, ఎక్కడికక్కడ చెత్త పేరుకొనేలా చేసిందని అన్నారు. చెత్త సమస్యను పరిష్కరించడమే కాకుండా, సింగపూర్ సాంకేతిక పరిజ్ఞానంతో చెత్తనుం చి విద్యుత్‌ను ఉత్పత్తి చేసే ప్రక్రియను ముఖ్యమంత్రి చంద్రబాబు గతంలోనే శ్రీకా రం చుట్టారని చెప్పారు. మన ప్రాం తాన్ని మనమే బాగు చేసుకొనేందుకు ప్రజలంతా ముందుకు రావాలని, స్వర్ణాంధ్రప్రదేశ్ సాధనలో భాగస్వాములు కావాలని ఎంఎల్ఏ పిలుపునిచ్చారు. ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమం, విధివిధానాలు, నిర్వహణ గురించి మున్సిపల్ కమిషనర్ బాలస్వామి వివరించారు. కార్యక్రమంలో మున్సిపల్ హెల్త్ఆఫీసర్ డాక్టర్ కె.సాంబమూర్తి, ఇతర అధికారులు, కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

చీపురుపట్టి రోడ్డును క్లీన్ చేసిన ఇన్చార్జి కలెక్టర్

– మొదటిపేజీ తరువాయి

అందంగా తీర్చి దిద్దాలంటే అందుకు ప్రతీ ఒక్కరి సహాయ సహకారాలు అవసరమన్నారు. చెత్తను కాలువల్లో వేయరాదన్నారు. లినగరంలో గల షాపుల యాజమాణ్యాలు షాపుల నుండి వచ్చిన చెత్తను రోడ్డు పై వేయరాదని, ప్రతి ఒక్క షాపు యజమాని షాపుల్లో డస్ట్ బిన్ ఏర్పాటు చేసుకొని చెత్త సేకరణకు మున్సిపల్ పారిశుధ్య కార్మికులు వచ్చినపుడు చెత్త అందజేయాల న్నారు. స్థానిక శాసన సభ్యులు గొండు శంకర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న ఆపరేషన్ క్లీన్ స్వీప్, తదితర కార్యక్రమాల్లో ప్రజలంతా పాల్గొనాలన్నారు. నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దుకుందామన్నారు. అందరు సహకరించాలని కోరారు. చెత్తను రోడ్లపై వేయరాదన్నారు. ఉదయాన్నే ఇంటింటికీ వచ్చే పారిశుధ్య కార్మికులకు చెత్తను అందజేయాలన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ హెచ్. కూర్మారావు మాట్లాడుతూ ఆపరేషన్ క్లీన్ స్వీప్ మే 23వ తేదీ నుండి జూన్ 20వ తేదీ వరకు ఉంటుందన్నారు. నాలుగు వారాలపాటు వివిధ కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీఎ పిడి కిరణ్ కుమార్, డ్వామా పీడీ లవరాజు, ఉద్యానవన శాఖ ఎడి వర ప్రసాద్, వివిధ జెసిఐ, లయన్స్ క్లబ్ స్వచ్ఛంద సంస్థలు, మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

దళిత నాయకుడు కుప్పిలి శీతప్పడు కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గొర్లె కిరణ్

ఎచ్చెర్ల, మే23, (మనసులో మాట): ఎచ్చెర్ల నియోజకవర్గం, రణస్థలం మండలం, రణస్తలం గ్రామంలో దళిత సంఘ నాయకుడు కుప్పిలి సీతప్పడు ఇటీవల స్వర్గస్తులైనారు. ఈ రోజు వారి కుటుంబ సభ్యులను ఎచ్చెర్ల నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు డ వైసీపీ ఇంచార్జ్ గొర్లె కిరణ్ కుమార్ పరామర్శించారు. కీ.శే. కుప్పిలి శీతప్పడు దళిత జాతి హక్కుల కోసం నిరంతరం పోరాటం చేసిన యోధుడని కోల్పోయామని, నేడు ఆయన మన మధ్య లేకపోయినా ఆయన ఆశయాలతో మనమంతా సమ సమాజ స్థాపన కోసం నిరంతరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. కుప్పిలి శీతప్పడు ఫోటోకు పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు తన

ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గొర్లె శ్రీనివాసరావు, నియోజకవర్గ బి సి సెల్ అధ్యక్షులు మజ్జి రమేష్, మాజీ ఎంపిటీసి మహంతి జోగి నాయుడు, నాయకులు మహంతి గురునాయుడు, చందక వెంకటరమణ, చోడిశెట్టి అప్పల నరసయ్య, కండవల్లి మణి కంట, కండువల్లి గోవింద, కెల్ల రాంబాబు, పసుపురెడ్డి సంతోష్, పసుపురెడ్డి గోవింద, కుప్పిలి పైడిరాజు, నేతల కేసు, సన్యాస శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర

- మొదటిపేజీ తరువాయి

సూచించారు. అధికారులు, పోలీసులు, సిబ్బంది కూడా బైక్‌లపై ప్రయాణిస్తూ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంధన పొదుపు, పర్యావరణ హిత చర్యల ప్రాముఖ్యతను మంత్రి వివరించారు. కార్యక్రమంలో భాగంగా మంత్రి స్వయంగా చీపురు పట్టి రోడ్డును శుభ్రం చేసి ప్రజలకు ఆదర్శంగా నిలిచారు. చెత్తను నిర్దిష్ట ప్రదేశాల్లో వేయాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ప్రజలకు సూచించారు. పారిశుధ్యంపై బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. పారిశుధ్య సిబ్బందితో కలిసి కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి వారి సేవలను అభినందించారు. పట్టణ పరిశుభ్రతలో పారిశుధ్య కార్మికుల పాత్ర ఎంతో కీలకమని కొనియాడారు. ప్రజలు కూడా పరిశుభ్రత కార్యక్రమాలకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పట్టణాల్లో పారిశుధ్యానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి తెలిపారు. స్వచ్ఛమైన పట్టణాల నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యమని, ప్రజల భాగస్వామ్యంతోనే ఈ కార్యక్రమాలు విజయవంతమవుతాయని పేర్కొన్నారు.

బిజెపి సిద్ధాంతాలు చాలా గొప్పవి

- బిజెపి పార్టీలో చేరడానికి ఆసక్తి చూపడం శుభ పరిణామం....
- పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం ఉంటుంది....
- అనకాపల్లి జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షుడు ద్వారపరెడ్డి

అనకాపల్లి రూరల్, మే 23 (మనసులో మాట): సంస్కృతి సంప్రదాయాలకు, దేశ భౌగోళిక అంశాలకు పెద్ద పీట వేయడంలో బిజెపి పార్టీ సిద్ధాంతాలు చాలా గొప్పవని, అనుసరణీయమని అనకాపల్లి జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షుడు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు పేర్కొన్నారు. చదువుల వారి వీధిలో ఉన్న అనకాపల్లి జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా నుంచి పలువురు నాయకులు, వ్యాపారులు బిజెపి పార్టీలో చేరారు. సందర్భంగా జిల్లా అధ్యక్షులు ద్వారపరెడ్డి పరమేశ్వరరావు మాట్లాడుతూ మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీజి ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన ద్వారా సాంప్రదాయ వృత్తుల ద్వారా జీవనం సాగించే వారికి ఆర్థికసహాయం, నైపుణ్య శిక్షణ, ఆధునిక పరికరాలు, తక్కువ వడ్డీ రుణాలు,మార్కెటింగ్ సహాయం లభించే విధంగా రూపకల్పన చేశారన్నారు. అనకాపల్లి జిల్లా బిజెపి ప్రధాన కార్య దర్శిబొడ్డేడ నాగేశ్వరరావుమాట్లాడుతూ వందల సంవత్సరాలుగా దేశంలో కుటీర పరిశ్రమలు బాగా ప్రాచుర్యం పొందాయని, అన్ని పూర్వీకుల నుంచి సంప్రదాయబద్ధంగా వస్తున్నాయని అటువంటి కులవృత్తులకు పెద్దపీట వేసి ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరేలా అద్భుతమైన పథకాలను ప్రధాని మోడీజీ ప్రవేశపెట్టి పక్కాగా అమలు చేయడం గొప్పవిషయమన్నారు. బిజెపి పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరిన నూతన సభ్యులను బిజెపి పార్టీ కండువా వేసి పరమేశ్వరరావు ఆహ్వానించారు.అనంతరం గోల్డ్ స్మిత్ యూనియన్ నాయకులు అగనంపూడి బిర్లకుర్తి సత్యనారాయణ, చోడవరం నియోజకవర్గం చుక్క సత్య రాజు అలాగే అనకాపల్లి నియోజకవర్గం నుండి కాంతిలాల్ మాట్లాడుతూ మోడీజీ కర్మ యోజన పథకంద్వారా వాస్తవంగా దేశవ్యాప్తంగా ప్రత్యక్షంగా లబ్ధి పొందుతున్నామన్నారు. ఈ స్థాయిలో ఆదుకున్నసందర్భాలు గతంలో లేవన్నారు. ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం దృష్టిలో పెట్టుకొని బిజెపి పార్టీలో జాయిన్ అయ్యామని ఆనందంగా ఉందన్నారు.

ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో కిషోర్ వికాసం వేసవికాలం సమావేశం

వి మాడుగుల మే 23 (మనసులో మాట) మాడుగుల మండలం, మాడుగుల ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలో కిషోర్ వికాసం వేసవి కాల సమావేశం కార్యక్రమాన్నిశుక్రవారం నిర్వహించడం జరిగినది. ఈ సమావేశ ముఖ్య ఉద్దేశం11 సంవత్సరంలో నుండి 18 సంవత్సరంలోపు గల బాల బాలికలకు జీవన నైపుణ్య అభివృద్ధి, రుతుస్రావం పరిశుభ్రత,ఆరోగ్యం,యోగ, విద్య, భవిష్యత్‌పై అవగాహన స్మార్ట్ ఫోన్స్, ఫోక్సో, గృహహింస చట్టాలపై అవగాహన డ్రగ్స్ వంటి విషయాలపై తేదీ మే 1 నుండి నుండి జూన్ 10 వరకు వారంలో రెండు రోజులు మంగళవారం మరియు శుక్రవారం ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు ఆడ పిల్లలతో మధ్యాహ్నం 3 గంటల నుండి 5 గంటల వరకు మగ పిల్లలతో సమావేశాలు ఏర్పాటు చేసి వారికి అర్థం అయిన భాషలో అన్ని విషయాలపై అవగాహన కల్పించి 15 మంది పిల్లలకు తక్కువ లేకుండా 20 మంది పిల్లలకు మించకుండా ఒక సంఘాన్ని ఏర్పాటు చేసి పిల్లల సమస్యలు లేని గ్రామంగా చేయడం దీని ముఖ్య ఉద్దేశం. ఈ కార్యక్రమానికి ఈ రోజు ముఖ్య అతిథిగా ఎమ్. రమేష్, జిల్లాబాలల సంరక్షణ అధికారి, హాజరై మాట్లాడుతూ కిషోరి వికాసం సెషన్ 7 లో భాగంగా ఆర్థిక లావాదేవీలు విషయం కోసం పిల్లలకు అవగాహన కల్పించడం జరిగింది.బాలల అవసరాలు చదువు చదువుకు కావలసిన పుస్తకాలు,ఆరోగ్యం, ఆడుకోవడానికి కావలసిన వస్తువులు,మానసిక స్థిరత్వం వంటి విషయాలను, పిల్లలపై జరుగుతున్న వేధింపులు,పిల్లల హక్కులకు భంగం కల్పించే విధంగా ఉండటం,చదువు మధ్యలో ఆపివేయడం,ఆర్థిక పరిస్థితులు,ఫీర్ గ్రూప్స్ ప్రెషర్,స్మార్ట్ ఫోన్ కి దూరంగా ఉంటూ వారి భవిష్యత్తును రక్షించుకోవాలని తెలియజేశారు. ఈ కార్య క్రమంలో కె.ఎల్.మనోహర్ - రక్షణ అధికారి, జె.సునీత - లీగల్ ఆఫీసర్, వన్ స్టాప్ సెంటర్, నాగమణి -ఏఎన్ఎం , రమాదేవి, మహిళా సంరక్షణ కార్యదర్శి లు, మంగ, సామాజిక కార్యకర్త, ఈశ్వరమ్మ మరియు రమణి, సూపర్వైజర్స్, అంగన్వాడీ టీచర్స్ పిల్లలు పాల్గొన్నారు.

ముత్యాల వెంకటేశ్వరరావు దయవల్ల తీర్థయాత్రలు చేస్తున్నాము

తిరుమలలో వెంకటేశ్వర స్వామి అనకాపల్లిలో వెంకటేశ్వరరావు.... సంపతిపురం గ్రామీణ పేద ప్రజల మనోగతం...

అనకాపల్లి రూరల్, మే 23 (మనసులో మాట): అనకాపల్లి జిల్లాలో ఉన్న మాలాంటి పేద ప్రజలు తీర్థయాత్రలు చేస్తున్నామంటే ముత్యాల వెంకటేశ్వరరావు (ఎం.వి.ఆర్) దయతో చూస్తున్నామని అనకాపల్లి మండలం, సంపదపురం గ్రామీణ మహిళలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. సంపతి పురం గ్రామ ప్రజలకు ముత్యాల వెంకటేశ్వరరావు (ఎం.వి.ఆర్) చేస్తున్న వివిధ సేవ కార్యక్రమాలు గురించి వివరిస్తూ - ఉచిత తీర్థ యాత్ర సేవ కోసం స్థానిక ప్రజలు కోరిక మేరకు బస్సు సౌకర్యం, ఇతర సౌకర్యాలు కల్పించారు. ఉత్తరాంధ్రలో ఆధ్యాత్మిక సేవలకు పేరుందిన ముత్యాల వెంకటేశ్వరరావు (ఎం.వి.ఆర్) చారిటబుల్ ట్రస్ట్ ద్వారా కనీసం తీర్థయాత్ర అంటే ఏంటో తెలియని పేద ప్రజలకు ఉచిత బస్సు, అల్పాహారం వంటి ఇతర సౌకర్యాలు కల్పిస్తూ భక్తులు ఇంటి వద్దకే సురక్షితంగా చేరుస్తూ ఉచిత సేవలు అందించే ఏకైక ట్రస్ట్ ఎం వి ఆర్ చారిటబుల్ ట్రస్ట్ మాత్రమే అని స్థానిక మహిళలు వెలుగెత్తి చాటారు. గ్రామస్తుల కోరిక మేరకు ఉచిత తీర్థయాత్ర కార్యక్రమం చారిటబుల్ ట్రస్ట్రతినిధులుప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎం వి ఆర్ కోట్లాది రూపాయలు తన సొంత నిధులతో పేద ప్రజలకు అనేక రకాల సేవలు చేస్తున్నారని అందులో భాగంగా ఆధ్యాత్మిక సేవా కార్యక్రమం ఒకటని వారు తెలి పారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి, ఎలమంచిలి, పెందుర్తి అసెంబ్లీ నియోజ కవర్గాల ఇంచార్జ్ గైపూరి రాజు, సత్తి మణికంఠ, గణేష్, భారీ ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

చిన్నయ్యపాలెం వద్ద 20 లక్షలు విలువ చేసే గంజాయి పట్టివేత

గొలుగొండ, మే23(మనసులో మాట): అనకాపల్లి జిల్లా గొలుగొండ మండలం చిన్నయ్యపాలెం గ్రామం వద్ద పోలీసులు 32 కేజీల గంజాయిని పట్టుకున్నారు.ఆటోలో ప్రత్యేక అర ఏర్పాటు చేసి ఏఓబి ప్రాంతంలో కొనుగోలు చేసిన గంజాయిని అల్లూరి జిల్లా మీదుగా తుని వరకు తరలిస్తుండగా పోలీసులు దాడి నిర్వహించారు.గొలుగొండ ఎస్సై రామారావు ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది తనిఖీలు చేపట్టారా 31 ఎజ 0658 నంబర్ గల ఆటోను స్వాధీనం చేసుకున్నారు. ఘటనలో ఒక మొబైల్ ఫోన్‌ను కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.పట్టుబడిన గంజాయి, ఆటో మొబైల్ ఫోన్ కలిపి సుమారు రూ.20 లక్షల విలువ గల ఆస్తిని పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

ఈ కేసులో ఒకరిని పోలీసులు అరెస్ట్ చేయగా మరో ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నట్లు సమాచారం.ఈ వివరాలను నర్సీపట్నం డీఎస్పీ పి. శ్రీనివాసరావు రూరల్ సి ఐ రేవతమ్మ నర్సీపట్నం రూరల్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు.

రెండు గ్రామాల ప్రజల సమస్య తీరేది ఎప్పుడు

వి మాడుగుల మే 23 (మనసులో మాట): మాడుగుల మండలం ఎం కోటపాడు, ఎం.కె , వల్లపురం గ్రామాలకు సంబంధించిన సచివాలయం సిబ్బంది కొరత వలన ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చ మండల ఉపాధ్యక్షుడు తాటికొండ స్వామి తాటికొండ స్వామి తెలియజేశారు. ఆ విషయమై ఎం పి డి ఒ అప్పారావు కి సచివాలయం సిబ్బంది కొరత వలన ప్రజలు ఎంత ఇబ్బందులు పడుతున్నారో తెలియచేసి మాడుగుల భారతీయ జనతా పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మండల సతీష్ ఆధ్వర్యంలో లో వినతి పత్రం అందజేశారు.

మాజీ ఎంపీ పెతకంశెట్టి అప్పలనరసింహం సేవలు అజరామరం

రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మల్ల సురేంద్ర

మునగపాక, మే 23, మనసులో మాట: మండలంలోని నాగులాపల్లి గ్రామంలో మాజీ ఎంపీ పెతకంశెట్టి అప్పలనరసింహం 17వ వర్ధంతి కార్యక్రమం శనివారం నిర్వహించారు. నాగులాపల్లి పంచాయతీ కార్యాలయం వద్ద గల పెతకంశెట్టి అప్పలనరసింహం విగ్రహానికి రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మల్ల సురేంద్ర.స్థానిక నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా సురేంద్ర మాట్లాడుతూ నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీ స్థాపించినప్పుడు అనకాపల్లి విశాఖ ఉమ్మడి జిల్లాలో ఎన్టీఆర్ వెంట నడిచిన వ్యక్తి అప్పలనరసింహం అని, సమితి అధ్యక్షులుగా, వుడా చైర్మెన్ గా, పార్లమెంట్ సభ్యులుగా, ప్రజలకు ఎన్నో సేవలందించారన్నారు. క్రమశిక్షణ కలిగిన అప్పలనరసింహం జయంతి, వర్ధంతులను నేటికీ నిర్వహిస్తూ, ఎన్నో సేవా కార్యక్రమాలు చేయడం ఆయన పట్ల ప్రజలకున్న ఆదరాభిమానాలకు నిదర్శనమన్నారు. అప్పలనరసింహం కుమారుడు పెతకంశెట్టి గణబాబు పశ్చిమ ఎమ్మెల్యేగా ప్రజల్లో మంచి పేరు తెచ్చుకొని, తండ్రికి తగ్గ తన యుడిగా, అప్పలనరసింహం ఖ్యాతిని ఇనుమడింపజేస్తున్నారు. నేటితరం రాజకీయ నాయకులకు అప్పలనరసింహం ఆదర్శనీయుడని కొనియాడారు. కార్యక్రమంలో మండల టీడీపీ మాజీ అధ్యక్షులు దొడ్డి శ్రీనివాసరావు, టీడీపీ సీనియర్ నాయకులు పెతకంశెట్టి రాజునాయుడు, పొలమరశెట్టి నాగు, స్కూల్ కమిటీ చైర్మన్ పొలమరశెట్టి నూకాలయ్య, మాజీ ఉప సర్పంచ్ గోసాల గోవింద, మోరా రమేష్, శరగడం జగన్మోహనరావు, దొడ్డి సాంబశివ, గోవాడ వెంకటఅప్పారావు, రాపేటి శ్రీను, పెంటకోట మన్మధరావు, మల్ల బాపునాయుడు, శరగడం సత్యనారాయణ, ఆదారి నాయుడు. భీమరశెట్టి భాస్కరరావు, బొడ్డేడ శ్రీను, రాజు, అప్పలనరసింహం అభిమానులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించండి సురక్షితంగా ప్రయాణం సాగించండి

మునగపాక ఎస్ ఐ పి ప్రసాద్ రావు

మునగపాక, మే 23, మనసులో మాట: మునగపాక జంక్షన్ వద్ద పోలీసులు ప్రత్యేక వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనదారులకు హెల్మెట్ ధరించడం యొక్క ప్రాముఖ్యత, ట్రాఫిక్ నియమాలు పాటించడం గురించి అవగాహన కల్పించారు. అలాగే మద్యం సేవించి వాహనం నడపడం, అతివేగంగా డ్రైవింగ్ చేయడం ప్రమాదాలకు కారణమవుతాయని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించి సురక్షితంగా ప్రయాణించాలని పోలీసులు ప్రజలను కోరారు. ప్రభుత్వ నిబంధనలు ప్రతి ఒక్కరూ పాటించాలని, లేనియెడల వారిపై చట్టపరమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని ప్రసాదరావు హెచ్చరించారు

ప్రజా భాగస్వామ్యమే ముఖ్యం

ఘనంగా ప్రారంభమైన 'ఆపరేషన్ క్లీన్ స్వీప్' పారిశుద్ధ్య ఉద్యమం.. జిల్లా కలెక్టర్ డా. ఎన్. ప్రభాకర రెడ్డి

పార్వతీపురం మనసులో మాట ప్రతినిధి , మే 23 : ఆపరేషన్ క్లీన్ స్వీప్' పారిశుద్ధ్య ఉద్యమ విజయానికి ప్రజా భాగస్వామ్యమే ముఖ్యం ఆని జిల్లా కలెక్టర్ డా. ఎన్. ప్రభాకర రెడ్డి అన్నారు. జిల్లాలో శనివారం వై కె ఎం కాలనీ దరి "వన్ స్టేట్.. వన్ క్లీన్ మిషన్" అనే నినాదంతో ఘనంగా ప్రారంభమైంది. స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ నిర్మాణంలో భాగంగా చేపట్టిన ఈ ప్రత్యేక పారిశుద్ధ్య ఉద్యమాన్ని పార్వతీపురంలో మన్యం జిల్లా కలెక్టర్ డా. ఎన్. ప్రభాకర రెడ్డి స్వయంగా పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. ఎన్. ప్రభాకర రెడ్డి గారు మాట్లాడుతూ 'ఆపరేషన్ క్లీన్ స్వీప్' విజయవంతం కావడానికి ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ ఈ ఉద్యమంలో భాగస్వాములు కావాలని, పరిసరాల పరిశుభ్రతను సామాజిక బాధ్యతగా భావించాలని పిలుపునిచ్చారు.

మే 23 నుండి జూన్ 20, వరకు నెల రోజుల పాటు పట్టణ స్థానిక సంస్థల పరిధిలో ఈ డ్రైవ్ నిరంతరాయంగా కొనసాగనుందన్నారు.

- ఈ వారం ప్రత్యేకంగా 'విజిబుల్ క్లీన్‌లినెస్' (కంటికి కనిపించే పరిశుభ్రత) అనే థీమ్‌తో ముందుకు వెళ్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా రోడ్ల పక్కన పేరుకుపోయిన చెత్తను, వార్డుల ఎంట్రన్స్ పాయింట్ల వద్ద ఉండే వ్యర్థాలను పూర్తిగా తొలగించి, అక్కడ మళ్లీ చెత్త వేయకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.
- ముఖ్యంగా పట్టణాల్లోని 'రెడ్ స్పాట్స్' (గోడలపై పాన్ మరకలు వంటివి), 'ఎల్లో స్పాట్స్' (బహిరంగ మూత్ర విసర్జన ప్రాంతాలు)లను గుర్తించి, వాటిని పూర్తిగా శుభ్రం చేయడంతో పాటు.. అక్కడ మళ్లీ అలాంటివి పునరావృతం కాకుండా ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని అధికారులను సూచించారు.
- ఈ పారిశుద్ధ్య డ్రైవ్‌లో పార్వతీపురం మున్సిపల్ కమిషనర్ డి. పావని, మున్సిపల్ కార్యాలయానికి చెందిన వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వీరితో పాటు మెప్మా అధికారులు, సిబ్బంది, స్థానిక మహిళా సంఘాల సభ్యులు, పట్టణ ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చి రోడ్లను శుభ్రం చేశారు.
- మున్సిపల్ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, ప్రజల సమన్వయంతో ఈ నెల రోజుల పాటు పట్టణాల రూపురేఖలను మార్చడమే లక్ష్యంగా పనిచేస్తామని మున్సిపల్ కమిషనర్ డి. పావని ఈ సందర్భంగా పేర్కొన్నారు.
- మున్సిపల్ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, ప్రజల సమన్వయంతో ఈ నెల రోజుల పాటు పట్టణాల రూపురేఖలను మార్చడమే లక్ష్యంగా పనిచేస్తామని మున్సిపల్ కమిషనర్ డి. పావని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

జియమ్మవలస మండలంలో దెబ్బతిన్న ప్రాంతాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్, కురుపాం ఎమ్మెల్యే.

కురుపాం, మే 23 : పార్వతీపురం మన్యం జిల్లాలో నిన్న కురిసిన భారీ వర్షాలు, ఈదురుగాలులతో నష్టపోయిన ప్రాంతాలను జిల్లా కలెక్టర్ డా.ఎన్ ప్రభాకర రెడ్డి, ప్రభుత్వ విప్ కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి వివిధ గ్రామాల్లో శనివారం పరిశీలించారు. జియమ్మవలస మండలం అలమండ గ్రామ పంచాయతీ పరిధిలోని చిన్నతోలుమండ గ్రామాన్ని సందర్శించిన కలెక్టర్, ఈదురుగాలుల కారణంగా దెబ్బతిన్న ఇళ్లు, నేలకూలిన చెట్లు, ప్రభావిత ప్రాంతాలను కురుపాం శాసన సభ్యులు, ప్రభుత్వ విప్ తోయిక జగదీశ్వరితో కలసి ప్రత్యక్షంగా పరిశీలించారు. జిల్లా కలెక్టర్, ప్రభుత్వ విప్ బాధిత కుటుంబాలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. నష్టపోయిన కుటుంబాలకు తక్షణ సహాయం అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విద్యుత్ సరఫరా పునరుద్ధరణతో పాటు అవసరమైన సహాయక చర్యలను వేగవంతం చేయాలని సూచించారు.ప్రకృతి విపత్తుల సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వం బాధితులకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అధికారులు గ్రామాల్లో నిరంతరం పర్యటిస్తూ పరిస్థితిని పర్యవేక్షించాలని ఆదేశించారు. పర్యటనలో ఉమ్మడి జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ డొంకాడ రామ కృష్ణ, రెవిన్యూ, సచివాలయ అధికారులు సిబ్బంది ఉన్నారు.

జనగణన ప్రక్రియ వేగవంతం చేయాలి : కలెక్టర్

విజయనగరం, (మనసులో మాట) జిల్లా ప్రతినిధి, మే 23 : జనగణన లో భాగంగా జరుగుతున్న ఇంటింటి గణన వేగంగా జరగాలని జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి తెలిపారు. ఈ నెల 30 లోపల పూర్తి కావలసి ఉన్నందున వేగం పెంచాలన్నారు. శనివారం జిల్లా అధికారులు, మండల అధికారులతో కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించి జనగణన, ఉపాధి హామీ పనులు, తాగు నీరు, సర్ లో భాగమైన ఓటర్ల జాబితా సవరణ పై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో సెన్సస్ ప్రక్రియ లో భాగంగా ఇంటింటి గణన 85 శాతం వరకూ పూర్తయ్యిందని, ఈ నెల 30 లోపల పూర్తి కావలసి ఉన్నందున డోర్ లాక్డ్ గృహాలను మరోసారి సందర్శించాలని, అలాగే ఫోన్ ద్వారా కూడా మాట్లాడి వారు అందుబాటులో ఉన్నపుడే వెళ్లాలని సూచించారు. వేసవి తీవ్రతను దృష్టిలో పెట్టుకొని ఉపాధి కార్మికులను ఉదయం 10 గంటలకే ఇంటికి పంపాలని, సాయంత్రం వేళల్లో ఎండలు ఎక్కువగా ఉన్నంత వరకూ విశ్రాంతి కల్పించాలని తెలిపారు. తాగు నీటి సరఫరా పై సమీక్షిస్తూ తాగు నీటి ఎద్దడి తలెత్తకుండా చూడడం తో పాటు కలుషితం కాకుండా చూడాలని తెలిపారు. పారిశుధ్యం పై కూడా దృష్టి పెట్టాలని అన్నారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) కింద పెండింగ్ దరఖాస్తులను ఈ నెల 25లోపల డిస్పోజ్ చేయాలన్నారు. ఖచ్చితమైన ఓటర్ల జాబితాలను, బి.ఎల్. ఓ మ్యాపింగ్ పూర్తి చేయాలన్నారు. డ్రాఫ్ట్ రోల్స్ ప్రచురణ జూలై 21 న ప్రచురించాలని, దాని పై వచ్చిన క్లెయిమ్స్, అభ్యంతరాలు సెప్టెంబర్ 18 లోపల డిస్పోజ్ కావాలని అన్నారు. తుది ఓటర్ల జాబితాను సెప్టెంబర్ 22 తేదీన ప్రచురించాలన్నారు. ఈ ఆర్. ఓ లు ఈ కార్యక్రమం పై దృష్టి పెట్టాలన్నారు. ఈ సమావేశం లో డి.ఆర్. ఓ సత్తిబాబు, సి.పి. ఓ బాలాజీ, ఏం. పీ.డి. ఓ లు, తహశీల్దార్లు పాల్గొన్నారు.

ప్రభుత్వాలు ఏవైనా ప్రజా సంక్షేమం కోసమే పాటు పడాలి

- నర్సీపట్నంలో వైద్య కళాశాల నిర్మాణం నిలిచిపోవడం విచారకరం
- అనకాపల్లి జిల్లాలో పూర్తి స్థాయి వసతుల ఆస్పత్రి లేదు
- తక్షణమే నర్సీపట్నంలో వైద్య కళాశాల నిర్మాణం పూర్తి చేయాలి
- క్షేత్ర స్థాయి పర్యటన సందర్భంగా తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్

నర్సీపట్నం: ప్రభుత్వాలు ఏవైనా ప్రజా సంక్షేమం కోసమే పాటు పడాల్సిన అవసరం ఉందని తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ వ్యాఖ్యానించారు. 2022లో అప్పటి వైసిపి ప్రభుత్వం నిర్మాణం ప్రారంభించిన నర్సీపట్నంలోని వైద్య కళాశాల వద్దకు రామ్ చేరుకున్నారు. ఈ సందర్భంగా అక్కడి నిర్మాణాలను శనివారం ఉదయం పరిశీలించారు. క్షేత్ర స్థాయి పర్యటన అనంతరం రామ్ మీడియాతో మాట్లాడుతూ.. జగన్ ప్రభుత్వం నిర్మాణాలు ప్రారంభించిన కొద్ది కాలం తర్వాత ప్రజలు వైసీపీని గద్దె దించిన సంగతి తెలిసిందేనన్నారు. అయితే ప్రజలు ఎంతో విశ్వాసంతో కూటమి ప్రభుత్వాన్ని గెలిపిస్తే ప్రజలకు మౌలిక వసతులలో ఒకటైన వైద్యానికి ప్రాధాన్యత ఇవ్వకపోవడం దారుణమన్నారు. నర్సీపట్నంలో ఇప్పటికీ నిర్మాణం పూర్తికాని వైద్య కళాశాల భవనాలే కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరికి ఒక ప్రత్యక్ష ఉదాహరణ అని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే, శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ప్రాతినిధ్యం వహిస్తున్న నర్సీపట్నం ప్రాంతంలోనే పరిస్థితి ఇలా ఉండడం విచారకరమని పేర్కొన్నారు. వైద్య కళాశాల అందుబాటులోకి వస్తే ముఖ్యంగా స్థానికంగా ఉన్న ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. వంద లాది మంది నర్సీపట్నం వైద్య కళాశాల కేంద్రంగా మంచి నైపుణ్యం గల వైద్యులుగా సమాజానికి ఉపయోగపడతారన్నారు. అంతేకాకుండా వైద్య కళాశాల చుట్టుపక్కల ప్రత్యక్షంగా పరోక్షంగా ఉపాధి అవకాశాలు కూడా లభిస్తాయని, ఈ సందర్భంగా రామ్ అంచనా వేశారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం తక్షణమే స్పందించాలని, శాసనసభ స్పీకర్, ఎమ్మెల్యే చింతకాయల అయ్యన్నపాత్రుడు కూడా వైద్య కళాశాల నిర్మాణం పూర్తయ్యాలే చూడాలని కోరారు.

ముగ్గురు పిల్లలు అంశంపై మహానాడులో తీర్మానం చేయాలి : రాష్ట్రం మరింతగా పురోగతి సాధించాలంటే ఎక్కువ మంది పిల్లలను కనాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన పిలుపు పై బి.వి.రామ్ తనదైన శైలిలో స్పందించారు. మూడో బిడ్డ పుడితే 30 వేల రూపాయలు, నాలుగో బిడ్డ పుడితే 40 వేల రూపాయలు ఇస్తామని చెబుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఈ విషయంలో తన వైఖరిని మరింత స్పష్టంగా ప్రకటించాల్సిన అవసరం ఉందన్నారు. ముగ్గురు లేదా నలుగురు పిల్లలు ఉన్న వారికి మాత్రమే పార్టీ టికెట్ ఇస్తుందని ప్రకటిస్తూ మహానాడులో తీర్మానం చేయాలన్నారు. అప్పుడే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాటలపై పారదర్శకత వస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చిందాడ నూకేశ్వరరావు, బొల్లినేని వెంకటేశ్వరరావు, కే.వినోద్, కే.వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

రేవళ్ళ చెరువుకు కొత్త జీవం

గరివిడి, మే 23 (మనసులో మాట) : గరివిడి మండలం గొట్నంది గ్రామంలోని రేవళ్ళ చెరువు ఇప్పుడు జలధార పథకం ద్వారా కొత్త జీవం పొందుతోంది. ఎన్నో సంవత్సరాలుగా పూడికతో నిండిపోయి నీటి నిల్వ సామర్థ్యం కోల్పోయిన ఈ చెరువు, ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి పనులతో మళ్లీ రైతులకు ఆశాకిరణంగా మారుతోంది. మట్టి పూడిక తొలగించడం, తుప్పలు తొలగించడం, గట్టు బలపరచడం వంటి పనులు వేగంగా కొనసాగుతుండగా, సుమారు 200 మంది వేతన దారులు ఉపాధి పొందుతున్నారు. 7.12 ఎకరాల విస్తీర్ణం గల ఈ చెరువు అభివృద్ధి పూర్తయిన తర్వాత 32 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించే సామర్థ్యం వస్తుంది. చెరువులో నుంచి తీసిన మట్టిని గట్టును బలోపేతం చేయడానికి వినియోగించడం వల్ల నీటి నిల్వ సామర్థ్యం మరింత పెరుగుతుంది. ఈ చెరువు ద్వారా గొట్నంది (గరివిడి మండలం), గొల్లలవలస (మెరకముడిదాం మండలం) గ్రామాలకు చెందిన రైతులు లబ్ధి పొందుతారు. రేవళ్ళ చెరువు అభివృద్ధి వల్ల 45 మంది రైతు కుటుంబాలకు వరి పంటతో పాటు అపరాల సాగుకు అవకాశాలు విస్తరించనున్నాయి. వర్షాలపై ఆధారపడే పరిస్థితి తగ్గి, సాగుకు స్థిరమైన నీటి వనరు అందుబాటులోకి రానుంది. జలధార పనులు పూర్తి అయితే ఈ ప్రాంతంలో వ్యవసాయాభివృద్ధికి బలమైన పునాది ఏర్పడి, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ మరింత బలోపేతం అవుతుంది.

బి.జే. పురం గ్రామ సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

ప్రజలకు వేగవంతమైన, పారదర్శక సేవలు అందించాలి

జిల్లా కలెక్టర్ డా. ఎన్. ప్రభాకరరెడ్డి: కురుపాం, మే 23: ప్రజలకు వేగవంతమైన, పారదర్శక సేవలు అందించాలని పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ డా. ఎన్. ప్రభాకరరెడ్డి అన్నారు. శనివారం తన పర్యటనలో భాగంగా జి.ఎం. వలస మండలంలోని బి.జే. పురం గ్రామపంచాయతీ సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. సచివాలయంలో సిబ్బంది హాజరు, రికార్డుల నిర్వహణ, ప్రజలకు అందుతున్న సేవలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా సచివాలయ సిబ్బందితో మాట్లాడిన కలెక్టర్, ప్రజలకు వేగవంతమైన, పారదర్శక సేవలు అందించాలని సూచించారు. ప్రజల సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా సకాలంలో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ సేవల విషయంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సిబ్బందికి సూచనలు చేశారు. అలాగే గ్రామ ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలపై వివరాలు అడిగి తెలుసుకున్న కలెక్టర్, అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వ పథకాలు చేరేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. గ్రామ స్థాయిలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సేవలు అందించాలన్నారు. ఈ పర్యటనలో రెవిన్యూ, సచివాలయ అధికారులు సిబ్బంది ఉన్నారు.

జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన డీఆర్‌డీఏ, పిడి

పార్వతీపురం మనసులో మాట, మే 23: పార్వతీపురం మన్యం జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ (డీఆర్‌డీఏ) ప్రాజెక్ట్ డైరెక్టర్‌గా సిహెచ్. ప్రభావతి శనివారం బాధ్యతలు తీసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ డా.ఎన్. ప్రభాకర రెడ్డిని జియమ్మవలస ఎంపీడీవో కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. జిల్లా పరిపాలన, గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలపై కలెక్టర్ పిడికి పలు సూచనలు చేశారు. జిల్లాలో గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేసి, ప్రజలకు ప్రభుత్వ సేవలు చేరేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ప్రభుత్వ లక్ష్యాల సాధనలో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని పేర్కొన్నారు. జిల్లాకు మెరుగైన సేవలు అందిస్తానని పిడి తెలిపారు.

భూ సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే గొండు శంకర్

శ్రీకాకుళం, మే 23 (మనసులో మాట) : శ్రీకాకుళం మండలం కిష్టప్పపేట గ్రామంలో శనివారం ఉదయం వన్ మంత్ – వన్ కాన్స్టిట్యూయెన్సీ – ఫోర్ విజిట్స్ కార్యక్రమాన్ని స్థానిక ఎమ్మెల్యే గొండు శంకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామస్థులతో సమావేశమై భూ సమస్యలు, రెవెన్యూ సంబంధిత అంశాలపై చర్చించారు. ప్రజలు ఎదుర్కొంటున్న భూ వివాదాలు, పట్టాదారు పాస్‌బుక్స్, సర్వే సమస్యలు, రికార్డుల సవరణ వంటి అంశాలను అధికారులు ప్రత్యేక దృష్టితో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని ఎమ్మెల్యే సూచించారు. గ్రామస్థుల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ప్రభుత్వం ప్రజలకు పారదర్శక పాలన అందించేందుకు కట్టుబడి ఉందని, ప్రతి గ్రామానికి అధికారులు వెళ్లి సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించే విధంగా చర్యలు చేపడుతున్నామని ఎమ్మెల్యే గొండు శంకర్ పేర్కొన్నారు. గ్రామ ప్రజల సహకారంతో పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

ప్రజల సమస్యల పరిష్కారమే ప్రథమ ప్రాధాన్యత

జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎన్.ప్రభాకర్ రెడ్డి, కురుపాం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ తోయిక జగదీశ్వరి

కురుపాం, మే 23: ప్రజల నుంచి వచ్చే అర్జీలను, సమస్యలను క్షేత్రస్థాయిలోనే పరిశీలించి, నిర్ణీత గడువులోగా పరిష్కరించడమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎన్. ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం జియమ్మవలస మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఆయన కురుపాం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయిక జగదీశ్వరి గారితో కలిసి పాల్గొన్నారు.

- ఈ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజల నుండి తాగునీరు, రహదారులు, పింఛన్లు, భూ సమస్యలు, రేషన్ కార్డులు మరియు ఇతర సంక్షేమ పథకాలకు సంబంధించిన వినతులను కలెక్టర్, ఎమ్మెల్యే స్వయంగా స్వీకరించారు.
- ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజలు సమర్పించిన ప్రతి అర్జీని అధికారులు బాధ్యతాయుతంగా పరిశీలించాలన్నారు. సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని, ఎక్కడా వినతులు పెండింగ్‌లో ఉండకుండా త్వరితగతిన పరిష్కారం చూపాలంటూ అక్కడికక్కడే అధికారులను ఆదేశించారు.
- ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే తోయిక జగదీశ్వరి మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందేలా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందన్నారు. స్థానిక సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, అవసరమైన నిధుల మంజూరు ద్వారా నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి కట్టుబడి ఉన్నామని ఆమె హామీ ఇచ్చారు.?ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాల గ్రంథాలయ చైర్మన్ డొంకాడ రామకృష్ణ, జియమ్మవలస మండల పరిషత్ అభివృద్ధి అధికారి, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల మండల స్థాయి అధికారులు, రెవెన్యూ సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో అర్జీదారులు పాల్గొన్నారు.

పేదల సొంతింటి కల నెరవేర్చడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

39 మంది లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేసిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

నిమ్మాడ/శ్రీకాకుళం, మే 23 (మనసులో మాట) : రాష్ట్రంలో గూడు లేని పేదలందరికీ సొంతింటి కల నెరవేర్చడమే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వ ముఖ్య ఆశయమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. శనివారం నిమ్మాడలోని క్యాంప్ కార్యాలయంలో కోట బొమ్మాళి మండలం, కురుడు పంచాయితీ దంత గ్రామానికి చెందిన 39 మంది లబ్ధిదారులకు మంత్రి అచ్చెన్నాయుడు చేతుల మీదుగా ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి పేదవానికి సొంత ఇల్లు ఉండాలనేది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంకల్ప మని, అందుకు అనుగుణంగానే ప్రభుత్వం శరవేగంగా చర్యలు చేపడుతోందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్ల పట్టాలు అందజేస్తామని భరోసా ఇచ్చారు. గత ఐదేళ్లూ మాయ మాటలే.. గత వైకాపా ప్రభుత్వం ఐదేళ్ల కాలంలో 'ఇళ్లు కాదు.. ఊళ్లు నిర్మిస్తున్నాం' అంటూ మాయమా టలతో కాలయాపన చేసిందని మంత్రి అచ్చెన్నాయుడు ధ్వజమెత్తారు. జగనన్న కాలనీల పేరుతో ఆ పార్టీ నేతలు పెద్ద ఎత్తున దందాలకు, దోపిడీకి పాల్పడ్డారని ఆరోపించారు. స్వచ్ఛందంగా ఇళ్లు నిర్మించుకోవడానికి ముందుకు వచ్చిన వారికి కూడా సకాలంలో బిల్లులు చెల్లించకుండా వేధించారని మండిపడ్డారు. సొంతింటి కోసం పేదలు కళ్లు కాయలు కాసేలా నిరీక్షించేలా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ వైఫల్యాల వల్ల పేదలు పడిన ఇబ్బందులను గమనించిన కూటమి ప్రభుత్వం.. ప్రస్తుతం ఇళ్ల నిర్మాణ ప్రక్రియపై ప్రత్యేక దృష్టి సారించిందని మంత్రి వివరించారు.కార్యక్రమంలో టెక్కలి ఆర్డీవో కృష్ణమూర్తి, పీఏసీఎస్ మాజీ అధ్యక్షులు కిజంరాపు హరివర ప్రసాద్ గారు, తెలుగు దేశం పార్టీ నాయకులు ఉన్నారు,

జనగణన ప్రక్రియలో మరింత పురోగతి సాధించాలి

సమీక్షించి అధికారులకు దిశానిర్దేశం చేసిన జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్

విశాఖపట్నం మే23(మనసులో మాట)

జనాభా గణన-2027 కార్యక్రమాన్ని నిర్దేశిత గడువులోగా పూర్తిచేసేందుకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమీక్షా సమావేశంలో గ్రామీణ ప్రాంతాలు, జీవీఎంసీ పరిధిలో జరుగుతున్న జనాభా గణన పురోగతిపై ఆయన సమీక్షించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ హౌస్ లిస్టింగ్, జనాభా నమోదు, ఖాళీ, తాళాలు వేసి ఉన్న ఇళ్ల గుర్తింపు వంటి అంశాలను క్షేత్రస్థాయిలో సమగ్రంగా నిర్వహించాలని సూచించారు. గ్రామాలు, వార్డుల్లో మిగిలిన కుటుంబాల నమోదును పూర్తి చేయడానికి ప్రత్యేక డ్రైవ్‌ను విస్తృతంగా చేపట్టాలని ఆదేశించారు. ప్రత్యేకించి ఇన్‌స్టిట్యూషనల్ హౌస్‌హోల్డ్స్ అయిన హాస్టళ్లు, వివిధ ఆశ్రమాలు, ఆస్పత్రులు, లాడ్జీలు తదితర ప్రాంతాల్లో పూర్తి స్థాయి సమాచారం సేకరించాలన్నారు. అలాగే లాక్‌డ్ హౌస్‌ల విషయంలో ఎన్యుమరేటర్లు పలుమార్లు సందర్శించి, పొరుగువారు, వాచ్‌మెన్లు, గ్రామ అధికారులు, అపార్ట్‌మెంట్ అసోసియేషన్ల ద్వారా వివరాలు సేకరించాలని సూచించారు. స్టీల్ ప్లాంట్ పరిధిలో నివాసితులకు ఉన్నతాధికారుల ద్వారా సమాచారం వెళ్లేలా ఛార్జ్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్టీఆర్ కాలనీల్లో నివాసం ఉంటున్న వారి వివరాలను, లేనివారి వివరాలను ప్రత్యేకంగా సేకరించాలని చెప్పారు. జిల్లాలో నమోదైన డేటాలో ఉన్న వ్యత్యాసాలను గుర్తించి తక్షణమే సరిదిద్దాలన్నారు. సమావేశంలో జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి, డీఆర్వో ఎం. విశ్వేశ్వరనాయుడు, ఆర్డీవోలు శేషశైలజ, సంగీత్ మాధుర్, ఏడీసీలు రమణమూర్తి, వర్మ, డిప్యూటీ కలెక్టర్లు దయానిధి, మధుసూధనరావు, జ్ఞానవేణి, సునీత, సంబంధిత రెవెన్యూ అధికారులు, జీవీఎంసీ అధికారులు, ఛార్జ్ అధికారులు, ఎన్యుమరేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

పోస్టు మాస్టర్ దాసరి భాస్కరరావుకి ప్రశంసా పత్రం అవార్డు

పలాస మే 23 మనసులో మాట పోస్టల్ శాఖ డివిజన్లో 2279 పొదుపు ఖాతాలు మందస పోస్ట ఆఫీస్ లో తెరచినందుకు డివిజన్లో మందస పోస్ట్ మాస్టర్ దాసరి భాస్కరరావు ప్రథమ స్థానంలో నిలిచారు. పోస్ట్ ఆఫీస్ ద్వారా ప్రజలకు తంతి తపాలా శాఖ చేపడుతున్న సంక్షేమ పథకాలు వివరించినందుకు పోస్ట్ ఆఫీస్ ద్వారా ప్రజలకు వివిధ రకాల సేవా కార్యక్రమాలు అందించిన పోస్ట్ మాస్టర్ దాసరి భాస్కరరావుకు ఈ ఉత్తమ అవార్డు లభించింది. ఈయనకు శనివారం శ్రీకాకుళం లో జిల్లా పోస్టల్ శాఖ సూపరిండెంట్ వి హరిబాబు అవార్డు ప్రశంసా పత్రాన్ని అందజేశారు. స్థానిక పోస్ట్మాస్టర్ దాసరి భాస్కరరావు ఈ అవార్డును అందుకోవడం తో ఆయన అభిమానులు స్నేహితులు పోస్టల్ శాఖ కార్యాలయం ఉద్యోగులు అభినందిం చి.హర్షం వ్యక్తం చేశారు.

ఈనెల 27, 28వ తేదీల్లో జరిగే హైబ్రిడ్ మహాసభ విజయవంతం చేయాలి: పప్పల చలపతిరావు మరియు ప్రగడ నాగేశ్వరరావు

అచ్యుతాపురం మే 23 మనసులో మాట.

ఎలమంచిలి నియోజకవర్గంలో అచ్యుతాపురం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మరియు ఎలమంచి నియోజక వర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు అధ్యక్షతన నియోజకవర్గ సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మాజీ పార్లమెంటు సభ్యులు పప్పల చలపతిరావు , మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీమతి లాలం భవాని భాస్కర్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పప్పల చలపతిరావు మాట్లాడుతూ ఈనెల 27 28వ తేదీలలో హైబ్రిడ్ విధానంలో జరుగు మహానాడును విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు. ప్రగడ నాగేశ్వరరావు మాట్లాడుతూ నియోజవర్గంలో మొత్తం 10 క్లస్టర్లు ఉన్నాయని, దీనికి అనుగుణంగా మండల అధ్యక్షులు మరియు క్లస్టర్ ఇన్చార్జిలు కో ఇన్చార్జులు ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమం భాగస్వామ్యం అయి విజయవంతంగా నడిపించాలని, రాష్ట్రంలోనే హైబ్రిడ్ విధానంలో జరుగు మహానాడు కార్యక్రమం ను ఎలమంచిలి నియోజకవర్గంను మొట్టమొదటి స్థానంలో నిలబడేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని, రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు మరియు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఆదేశాలను, తెలుగుదేశం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ ఆలోచనలకు అనుగుణంగా ఈ మహానాడు కార్యక్రమం జరగనుందని, ఈ కార్యక్రమం ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రాజాన రమేష్ కుమార్, యాదవ్ కార్పొరేషన్ డైరెక్టర్ దూళి రంగనాయకులు, తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆడారి మంజు, గవర కార్పొరేషన్ డైరెక్టర్ భీమరశెట్టి శ్రీనివాసరావు, కొలుకులూరి విజయరామరాజు, మండల అధ్యక్షులు పీల తులసీరామ్, ఇత్తంశెట్టి సన్యాసినాయుడు, గొర్లి శివన్నారాయణ మూర్తి, కొటారు సాంబశివరావు, ఇత్తంశెట్టి రాజా వెంకటరమణారావు, దాడి రమేష్, క్లస్టర్ ఇన్చార్జిలు పాల్గొన్నారు.

నర్సింగబిల్లి పిఎసిఎస్ ప్రహరీ గోడను ప్రారంభించిన డిసిసిబి చైర్మన్ కోన, ఎమ్మెల్యే కొణతాల

కశింకోట, మే 23, మనసులో మాట;మండలంలోని నర్సింగబిల్లీ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ప్రహరీ గోడను డిసిసిబి చైర్మన్ కోనా తాతారావు, ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ శనివారం ప్రారంభించారు. 6 లక్షల సి డి ఎఫ్ నిధులతో నిర్మించిన పురాహరి గోడను ప్రారంభించారు. ఈ సందర్భంగా కోన తాతారావు మాట్లాడుతూ ప్రాథమిక వ్యవసాయ సంఘాలను లాభాల బాటలో నడపాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ డెవలప్మెంట్పి కార్పొరేషన్ చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ,ఎసిఎస్ చైర్మన్ మజ్జి నిరంజన్ కుమార్, మండల పార్టీ అధ్యక్షుడు గొంతిన శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

నేలకొరిగిన చెట్లు తొలగింపు

విజయనగరం టౌన్, మే 23 (మనసులో మాట) : నగరంలో శుక్రవారం సాయంత్రం కురిసిన వర్షంతో పాటు, వీచిన ఈదురు గాలులకు నేలకొరిగిన చెట్ల కొమ్మలను కమిషనర్ బాలస్వామి ఆదేశాలతో ప్లాంటేషన్ సిబ్బంది శనివారం తొలగించి వేశారు. ఉద్యాన శాఖ అధికారి సంతోష్ నేతృత్వంలో ప్లాంటేషన్, ఇంజనీరింగ్ సిబ్బంది పలుచోట్ల రహదారులకు అడ్డంకిగా విరిగి ఉన్న చెట్లను యుద్ధ ప్రాతిపదికన తొలగించి వేశారు. సిబ్బంది గడ్డర్లు, కట్టర్లు, జెసిబిల సహాయంతో శుభ్రపరిచారు. వైఎస్సార్ నగర్, గెడ్డ వీది, పీఎస్ఆర్ కాలనీ, గాంధీ పార్క్, ఆచంట గార్డెన్ వంటి ప్రాంతాలలో విరిగిన చెట్లు, కొమ్మలను తొలగించి యధాస్థితికి తీసుకొచ్చారు. కొన్నిచోట్ల కార్లపై, రేకుల షెడ్డుల పై విరిగిన కొమ్మలను తొలగించారు. దీంతో ఆయా ప్రాంతాలలో రాకపోకలకు అంతరాయం లేకుండా ఇబ్బందులు తొలిగినట్లయింది.

ప్రభుత్వాలు ఏవైనా ప్రజా సంక్షేమం కోసమే పాటు పడాలి



నర్సీపట్నంలో వైద్య కళాశాల నిర్మాణం నిలిచిపోవడం విచారకరం
తక్షణమే నర్సీపట్నంలో వైద్య కళాశాల నిర్మాణం పూర్తి చేయాలి
క్షేత్ర స్థాయి పర్యటన సందర్భంగా తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్

నర్సీపట్నం, రూరల్, మే 23,(మనసు లో మాట): ప్రభుత్వాలు ఏవైనా ప్రజా సంక్షే మం కోసమే పాటు పడాల్సిన అవసరం ఉం దని తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ అన్నా రు. 2022లో అప్పటి వైసిపి ప్రభు త్వం నిర్మాణం ప్రారంభించిన నర్సీపట్నంలోని వైద్య కళాశాల వద్ద నిర్మాణాలను శనివారం ఉదయం ఆయన పరిశీలించారు. క్షేత్ర స్థాయి పర్యటన అనంతరం రామ్ మీడి యాతో మాట్లాడుతూ.. జగన్ ప్రభుత్వం నిర్మా ణాలు ప్రారంభించిన కొద్ది కాలం తర్వాత ప్రజలు వైసీపీని గద్దె దించిన సంగతి తెలిసిం దేనన్నారు. అయితే ప్రజలు ఎంతో విశ్వాసం తో కూటమి ప్రభుత్వా న్ని గెలిపిస్తే ప్రజలకు మౌలిక వసతులలో ఒకటైన వైద్యానికి ప్రాధా న్యత ఇవ్వకపోవడం దారుణమన్నారు. నర్సీప ట్నంలో ఇప్పటికీ నిర్మాణం పూర్తికాని వైద్య కళాశాల భవనాలే కూటమి ప్రభుత్వం అనుస రిస్తున్న వైఖరికి ఒక ప్రత్యక్ష ఉదాహరణ అని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే, శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు ప్రాతినిధ్యం వహిస్తున్న నర్సీపట్నం ప్రాంతంలోనే పరిస్థి తి ఇలా ఉం డడం విచారకరమని పేర్కొన్నా రు. వైద్య కళాశాల అందుబాటులోకి వస్తే ముఖ్యంగా స్థానికంగా ఉన్న ప్రజలకు ఎంతో ఉపయో గకరంగా ఉంటుందన్నారు. వందలాది మంది నర్సీపట్నం వైద్య కళాశాల కేంద్రంగా మంచి నైపుణ్యం గల వైద్యులుగా సమాజానికి ఉపయోగపడతారన్నారు. అంతే కాకుండా వైద్య కళాశాల చుట్టుపక్కల ప్రత్య క్షంగా పరోక్షంగా ఉపాధి అవకాశాలు కూడా లభిస్తాయని, ఈ సందర్భంగా రామ్ అంచనా వేశారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం తక్షణమే స్పందించాలని, శాసనసభ స్పీకర్, ఎమ్మెల్యే చింతకాయల అయ్యన్నపాత్రుడు కూడా వైద్య కళాశాల నిర్మాణం పూర్తయ్యాలే చూడాలని కోరారు. రాష్ట్రం మరింతగా పురోగతి సాధిం చాలంటే ఎక్కువ మంది పిల్లలను కనాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు ఇచ్చిన పిలుపు పై బి.వి. రామ్ తనదైన శైలిలో స్పందించారు. మూడో బిడ్డ పుడితే 30 వేల రూపాయలు, నాలుగో బిడ్డ పుడితే 40 వేల రూపాయలు ఇస్తామని చెబుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయు డు, ఈ విషయంలో తన వైఖరిని మరింత స్పష్టంగా ప్రకటించాల్సిన అవసరం ఉందన్నా రు. ముగ్గురు లేదా నలుగురు పిల్లలు ఉన్న వారికి మాత్రమే పార్టీ టికెట్ ఇస్తుందని ప్రకటిస్తూ మహానాడులో తీర్మానం చేయాల న్నారు. అప్పుడే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాటలపై పారదర్శకత వస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చిందాడ నూ కశ్వరరావు, బొల్లినేని వెంకటేశ్వరరావు, కే.వి నోద్, కే.వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

రూ.14 కోట్లతో శ్రీకాకుళంలో అంతర్జాతీయ క్రీడా కాంప్లెక్స్: ఎమ్మెల్యే గొండు శంకర్

శ్రీకాకుళం, (మనసులో మాట) మే 23: జిల్లా కేంద్రం పరిధిలోని పాత్రునివలస సమీపంలో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియం, స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం రూ.14 కోట్లు మంజూరు చేసినట్లు శ్రీకాకుళం నియోజకవర్గం ఎమ్మెల్యే గొండు శంకర్ తెలిపారు. శనివారం ఆయన నిర్మాణ స్థలాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో తీవ్ర నిర్లక్ష్యానికి గురైన ఈ ప్రాజెక్టును, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుల దృష్టికి తీసుకెళ్లి నిధులు సాధించామని వివరించారు. ఈ పనులను ఏడాది కాలంలోనే పూర్తి చేసి క్రీడాకారులకు అందుబాటులోకి తెస్తామని స్పష్టం చేశారు. దీనిని కేవలం స్టేడియానికే పరిమితం చేయకుండా అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన పూర్తి స్థాయి స్పోర్ట్స్ అకాడమీగా రూపుది ద్దనున్నట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. ఈ కాంప్లెక్స్‌లో అధునాతన సింథటిక్ కోర్టులు, రెండు స్క్వాష్ కోర్టులు, బ్యాడ్మింటన్, కబడ్డీ మైదానాలతో పాటు అంతర్జాతీయ స్థాయి హాకీ స్టేడియాన్ని కూడా నిర్మిస్తామన్నారు. క్రీడాకారుల వసతి కోసం డార్మిటరీలు, డైనింగ్ హాల్స్ ఏర్పాటు చేసి, శాప్ ఆధ్వర్యంలో నిపుణులైన కోచ్‌లతో శిక్షణ ఇప్పిస్తామని చెప్పారు. వీటితో పాటు కోడి రామ్మూర్తి స్టేడియం పనులను త్వరలోనే పూర్తి చేస్తామని, ఇదే ప్రాంగణంలో ఒలింపిక్ పతక విజేత కరణం మల్లీశ్వరి పేరుతో అకాడమీని స్థాపించడంతో పాటు సమీపంలో అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు పేర్కొన్నారు.

ఆమదాలవలసలో రూ.1.62 కోట్లతో కంపోస్టింగ్ యూనిట్

– శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కూన రవికుమార్

ఆమదాలవలస, మే 23 (మనసులో మాట) : పట్టణ ప్రజలకు పరిశుభ్రమైన వాతావరణం కల్పించడమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని ఇందులో భాగంగానే మున్సిపాలిటీ పరిధిలో పారిశుధ్య సమస్యల నివారణకు శాశ్వత పరిష్కారాలు చూపుతున్నామని ఆమదాలవలస శాసనసభ్యులు, రాష్ట్ర పబ్లిక్ అండర్‌టేకింగ్స్ కమిటీ చైర్మన్ కూన రవికుమార్ స్పష్టం చేశారు. మున్సిపాలిటీ పరిధిలోని జగ్గుశాస్త్రులపేట డంపింగ్ యార్డ్‌లో రూ. కోటి 62 లక్షల భారీ వ్యయంతో నిర్మించ తలపెట్టిన ఆధునిక వెట్ అండ్ డ్రై ప్రాసెసింగ్ యూనిట్‌కు శనివారం ఆయన ఘనంగా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మున్సిపాలిటీలో రోజువా రీగా ఉత్పత్తి అవుతున్న చెత్తను కేవలం పారబోయడమే కాకుండా, ఆధునిక సాంకేతికతతో శాస్త్రీయ పద్ధతుల్లో నిర్వహించడమే ఈ ప్రాజెక్టు ముఖ్య ఉద్దేశమన్నారు. ఈ కంపోస్టింగ్ యూనిట్ ద్వారా వ్యర్థాలను రీసైకిల్ చేసి, ఉపయోగకరమైన సేంద్రియ ఎరువులుగా మారు స్తామని వెల్లడించారు. ప్రస్తుతం డంపింగ్ యార్డుల నిర్వహణలో ఎదురవుతున్న సాంకేతిక, స్థానిక ఇబ్బందులను అధిగమించేందుకు ఈ యూనిట్ ఎంతో దోహదపడుతుందన్నారు. ఈ ప్రాజెక్టు పూర్తిస్థాయిలో అందుబా టులోకి వస్తే పట్టణ పరిధిలో చెత్త నిల్వలు పేరుకుపోవు. దుర్వాసన, కాలుష్య సమస్యలకు శాశ్వత చెక్ పెట్టవచ్చుని, పర్యావరణ హిత కార్యక్రమాలకు ప్రభుత్వం ఎల్లప్పుడూ పెద్దపీట వేస్తుందని, పట్టణ అభివృద్ధిలో భాగంగా మౌలిక సదుపాయాల విస్తరణకు కట్టుబడి పనిచేస్తున్నామని ఎమ్మెల్యే పునరుద్ఘాటించారు. ప్రజారోగ్యాన్ని కాపాడేందుకు భవిష్యత్తులో నియోజకవర్గ వ్యాప్తంగా మరిన్ని ఆధునిక అభివృద్ధి ప్రాజెక్టులను వేగవంతం చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి

రాంబిల్లి మండలంలో పారిశుద్ధ్యానికి మరింత బలం

19 చెత్త రిక్షాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్

(రాంబిల్లి మే 23 మనసులో మాట) సుందరపు విజయ్‌కుమార్ శనివారం రాంబిల్లి మండలంలో పారిశుద్ధ్య వ్యవస్థను మరింత బలోపేతం చేసే దిశగా 19 చెత్త రిక్షాలను పంపిణీ చేశా రు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచ డంలో పారిశుద్ధ్య కార్మికుల సేవలు అమూల్యమని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రా మాలు పట్టణాల కంటే మరింత పరిశుభ్రంగా ఉండేలా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోం దన్నారు. పారిశుద్ధ్య కార్మికులకు అవసరమైన సౌకర్యాలు కల్పిస్తూ ప్రజారోగ్య పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. గ్రామాల్లో చెత్త సేకరణను వేగవంతం చేసి, పారిశుద్ధ్య నిర్వహణను సమర్థవంతంగా అమలు చేయాలనే లక్ష్యంతో ఈ రిక్షాలను అందజేస్తున్నట్లు చెప్పారు. ప్రజలు కూడా పరిశుభ్రత పరిరక్షణలో భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కూటమి నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

అనకాపల్లి నూకాంబిక అమ్మవారి దేవస్థానంకు రెండు వీల్ చైర్స్ డొనేట్

రోటరీ క్లబ్ సభ్యులు ఎం.సి దాస్, బిల్లపాటి చిదంబరం ఉదారత

అనకాపల్లి ప్రతినిధి, మే 23 (మనసులో మాట): అనకాపల్లి నూకాంబిక అమ్మవారి దేవాలయానికి ఇరవై వేల రూపాయలు విలువగల రెండు వీల్ చైర్స్ ను రోటరీ క్లబ్ సభ్యులైన డాక్టర్ ఎం.సి దాస్, బిల్లపాటి చిదంబరం అందజేశారు. ఈ కార్యక్రమంలో అమ్మవారి దేవస్థాన చైర్మన్ పీలా నాగ శ్రీను, ధర్మకర్త సతీష్, అనకాపల్లి రోటరీ క్లబ్ అధ్యక్షులు బుద్ధ శ్రీనివాసరావు, ట్రైనర్ సత్యనారాయణ, పి.డి.జీ పూష , సానా వెంకట్రావు పాల్గొన్నారు

తెలుగు భాషపై విద్యార్థులకు అవగాహన

పాలకొండ, మే 23,మనసులో మాట :పాలకొండ శాఖా గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరంలో గ్రంథాలయాధికారి బబ్బురు గణేష్ బాబు అధ్యక్షతన తెలుగు భాషలో శతకపద్యాలు గురించి చర్చించడం జరిగింది. గ్రంథాలయంలో పాఠకులైన విద్యార్థులకు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార గ్రహీత తెలుగు కవి సంస్కృత పండితులు బొరోతు శంకరరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తాను రచించిన శంకర శతకము పద్యాలను తేలికైన తెలుగులో పద్యాలను చదివించి పాడించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నగేష్ కుమార్ , రిటైర్డ్ టీచర్ వెంకటరమణ విద్యార్థులు పాల్గొన్నారు.

వార్డుల విభజన అస్తవ్యస్తం

ఎమ్మెల్సీ విక్రాంత్ బాబు

పాలకొండ, మే 23,మనసులో మాట : పాలకొండ నగర పంచాయతీలో వార్డులు విభజన అస్తవ్యస్తంగా ఉందని శాస్త్రీయతంగా జరగలేదని ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్ బాబు పేర్కొన్నారు. శనివారం నగర పంచాయతీ కమిషనర్ కు వార్డుల విభజన పై విజ్ఞాపన పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ విభజనకు ముందు అఖిలపక్షం ఏర్పాటు చేసి అన్ని పార్టీల వారికి, మాజీ కౌన్సిలర్ కు పోటీకి సిద్ధంగా ఉన్నవారికి ముందస్తు సమాచారం ఇవ్వ కుండా నిండుగా ఉన్న వీధులను విడగొట్టి అశాస్త్రీయంగా వార్డులను విభజన చేయడం సరికాదని పేర్కొన్నారు. ఏ ప్రాతిపదికన చేశారో తెలియపరచాలని ప్రశ్నించారు. గతంలో 20 వార్డులు సక్రమంగా ఓటర్ జాబితా ప్రకారం ప్రతి వార్డుకి 1000 నుంచి 1100 ఓట్లు వరకు ఉండేవని ఇప్పుడు తాజాగా 28 వార్డులు చేసిన తర్వాత ఎన్ని ఓట్లు ఉన్నాయో కూడా తెలియని పరిస్థితి ఏర్పడిందని విభజన చేసి అడ్డగోలుగా వార్డులను కేటాయించారని ఇది సమంజసం కాదని అన్నారు. తక్షణమే వీటిపై స్పందించి సరి చేయాలని కోరారు ఇదే అంశంపై కమిషనర్ రత్నరాజు స్పందిస్తూ ఇప్పటికీ అన్ని వర్గాల నుంచి అన్ని రాజకీయ పార్టీల నుంచి పూర్తి వ్యతిరేకత ఈ వార్డుల విభజనపైఫిర్యాదులు అందుతున్నాయని ఈనెల 29న అఖిలపక్ష సమావేశం అన్ని పార్టీలకు ముందస్తు సమాచారం ఇచ్చి సమావేశం నిర్వహించడం జరుగుతుందని జవాబు ఇచ్చారు. ఎమ్మెల్సీ తో పాటు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు వెలమల మన్మధరావు సీనియర్ నాయకులు పాలవలస ధవళేశ్వరరావు మాజీ కౌన్సిలర్స్ కడగల వెంకటరమణ,దుప్పాడ పాపి నాయుడు, తూముల లక్ష్మణరావు,నీలాపు శ్రీనివాసరావు, పల్ల భానుబాబు, దుంపల రమేష్ బాబు, టేకి రామకృష్ణ, భాసూరు కాంతారావు తదితరులు ఉన్నారు.

ఆస్తి వివాదం.. అత్త పై దాడి

చికిత్స పొందుతున్న పాసి అక్కమ్మ

ఎచ్చర్ల, మే 23, (మనసులో మాట): శ్రీకాకుళం జిల్లా,

లావేరు మండలం తామాడ గ్రామంలో కుటుంబ ఆస్తి వివాదం తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. పెద్ద కుమారుడు రెండో భార్య,కుటుంబ సభ్యులు తన ఖాళీ స్థలం ఆక్రమించేందుకు ప్రయత్నించడంతో పాటు తన పై దాడికి పాల్పడ్డారని పాసి అక్కమ్మ ఆరోపించారు. ప్రస్తుతం బాధితురాలు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. బాధితురాలు పాసి అక్కమ్మ తెలిపిన వివరాల ప్రకారం. మాజీ సర్పంచ్ పాలిశెట్టి మధుబాబు ఇంటి పని చేసుకుని జీవనం సాగిస్తున్నట్లు చెప్పారు. అనంతరం చిన్న కుమారుడితో కలిసి జీవనం కొనసాగిస్తుండగా ఆస్తి విషయంలో తన పెద్ద కుమారుడుతో విభేదాలు తలెత్తినట్లు తెలిపారు. బుధవారం పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ పెట్టామని చెప్పారు. పెద్దమనుషుల సమక్షంలో సమస్యను పరిష్కరిస్తామని చెప్పిన అనంతరం తమకు కేటాయించిన ఖాళీ స్థలంను బలవంతంగా ఆక్రమించారని ఆరోపించారు. ఆస్తి గురించి ప్రశ్నించగా దుర్భాషలాడుతూ దాడులకు పాల్పడ్డారని పేర్కొన్నారు. గ్రామ పెద్దగా మునకాల రాంబాబు ఇంటి నుండి వస్తుండగా మరోసారి వివాదం చెలరేగడంతో రాములమ్మ ,కూతురు, కుటుంబ సభ్యులు తనపై దాడి చేశారని తెలిపారు. జుట్టు పట్టుకుని ఈడ్చడం,కర్రలతో కొట్టడం, కర్రలతో దాడి చేసేందుకు ప్రయత్నించారని ఆరోపించారు. అడ్డుకునేందుకు వచ్చిన మహిళలను కూడా బెదిరించినట్లు తెలిపారు. గాయపడిన పాసి అక్కమ్మ సామాజిక ఆరోగ్య కేంద్రం-రణస్థలం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. పాసి అక్కమ్మ ఆరోగ్యం కొంత మెరుగుపడి

నప్పటికీ బలహీనంగా ఉందని వైద్యులు పరిశీలనలో ఉంచినట్లు సమాచారం. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిసింది.

సంఘటిత అసంఘటిత కార్మికుల కనీస వేతనాలు పెంచాలి.. సిఐటియు డిమాండ్

విశాఖపట్నం, మనసులోమాట, మే 23: రాష్ట్రంలో పనిచేస్తున్న సంఘటిత, అసంఘటిత రంగ కార్మికులకు పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనాలు పెంచి అమలు చేయాలని సిఐటియు జిల్లా కమిటీ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుంది. ఈ మేరకు సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్కే ఎస్ వి కుమార్ శనివారం యూనియన్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా ఆంధ్రప్రదేశ్ లో 75 రకాల షెడ్యూల్డ్ పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు పెంచలేదన్నారు. ఈ కాలంలో నిత్యాసర వస్తువుల ధరలు అనేక రెట్లు పెరిగి ఆకాశాన్ని అంటుతున్నాయనని తెలిపారు. చంద్రబాబు నాయుడు ప్రభుత్వం మాట్లాడితే స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పేర్లతో పారిశ్రామికవేత్తలకు కార్పొరేట్ కంపెనీలకు కోట్లాది రూపాయలు రాయితీ లిస్తూ కార్మికుల జీతాలు మాత్రం పెంచకుండా తీవ్ర జాప్యం చేస్తుందన్నారు. అమెరికా ఇజ్రాయిల్ ఇరాన్ యుద్ధ నేపథ్యంలో పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు, ఇంటి అద్దెలు, విద్యుత్ చార్జీలు, స్కూల్ ఫీజులు, రవాణా చార్జీలు, ఇతర వస్తువులు పెరిగిన నేపథ్యంలో తక్షణమే కనీస వేతనాలను పెంచుతూ చంద్రబాబు ప్రభుత్వం జీవోలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో కార్మికుల కనీస వేతనాలు పెంచుతూ అక్కడి ప్రభుత్వ నిర్ణయం తీసుకుంటే, అటువంటి పరిస్థితి ఆంధ్రప్రదేశ్లో లేకపోవడం దారుణం అన్నారు. లేని పక్షంలో కార్మికుల ఆగ్రహానికి రాష్ట్ర ప్రభుత్వం గురికాక తప్పదని హెచ్చరించారు.

ఆటోలో ప్రత్యేక అరలో తరలిస్తున్న 20 లక్షల విలువైన గంజాయి స్వాధీనం

అల్లూరి జిల్లాకు చెందిన వ్యక్తి అరెస్ట్ .. పరారైన ఒరిస్సాకు చెందిన ఇద్దరి కోసం పోలీసుల గాలింపు

నర్సీపట్నం రూరల్, మే 23, (మనసులో మాట): ఆటోలో ప్రత్యేక అరలో తరలిస్తున్న 20 లక్షల విలువైన గంజాయిని అనకాపల్లి జిల్లా గొలుగొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని చిన్నయ్యపాలెం వద్ద నర్సీప ట్నం రూరల్ సర్కిల్ పోలీసులు స్వాధీనం చేసు కున్నారు. ఈ కేసు వివరాలను శనివారం నర్సీపట్నం డిఎస్పి పోతిరెడ్డి శ్రీనివాసరావు విలేకరులకు వెల్లడించారు. జిల్లా ఎస్పీ ద్వారా అందిన సమాచారం మేరకు నర్సీ పట్నం రూరల్ సీఐ ఎల్ రేవతమ్మ, గొలు గొండ, కేడీపేట ఎస్సైలు పి రామారావు, రిషికేశ్వరరావు సిబ్బంది గొలుగొండ మం డలం గొలుగొండ –చిన్నయ్యపాలెం మధ్య ప్రధాన రహదారిలో వాహనాలు తనిఖీలు నిర్వహిస్తుండగా, ఒక ఆటో (ఏపీ 31 జి సి 0658) వస్తుందని, దానిని ఆపడానికి ప్రయత్నించగా ఆటో నడుపుతున్న వ్యక్తి తప్ప అందులో ఉన్న మరో ఇద్దరు పరారయ్యారని డిఎస్పి తెలిపారు. ఈ సంఘటనలో అల్లూరి సీతా రామరాజు జిల్లా జిమాడుగుల మండలం వంజరి పంచాయతీ కృష్ణాపురం గ్రామా నికి చెందిన పాంగి రామ్మూర్తి(28) ని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆటోను క్షుణంగా తనిఖీ చేయగా ఆటో లోపల పై భాగంలో ప్రత్యేకంగా తయారు చేయించిన అరలో 32 కిలోల గంజాయిని గుర్తించి స్వాధీనం చేసుకున్నామన్నారు. దీని విలువ బహిరంగ మార్కెట్లో రూ. 20 లక్షల ఉంటుందని ఆయన తెలిపారు. పట్టుబడ్డ వ్యక్తి ఇచ్చిన సమాచారంతో పరా రైన ఒరిస్సా రాష్ట్రంలోని మల్కన్ గిరి జిల్లా పప్పులూరు పంచాయతీ పినపాడు గ్రామానికి చెందిన వంతల లింగరాజు, సిందేటి సుందర్రావుల కోసం గాలింపు చర్యలు చేపట్టామన్నారు. ముద్దాయి ఒరి స్సా రాష్ట్రంలోని పప్పులూరు నుండి తుని వరకు గంజాయి రవాణా చేస్తున్నాడని, సం ఘటనలో పరారైన ఇద్దరు వ్యక్తులు తుని వద్ద మరొకరికి అమ్ముతారని విచారణలో పట్టుబడిన వ్యక్తి తెలిపాడన్నారు. పట్టుబడిన ముద్దాయి ఈ నెలలోనే మూడుసార్లు గంజాయి రవాణా చేసినట్లు విచారణలో వెల్లడించాడన్నారు. వీటన్నిటి విషయంలో సమగ్రంగా దర్యాప్తు చేస్తున్నామని డిఎస్పి తెలిపారు. వినూత్న తరహాలో ఆటోలో తరలిస్తున్న గంజాయిని స్వాధీనం చేసుకున్న పోలీసులను జిల్లా ఎస్పీ, డి.ఎన్.పి అభినందించారు.

ఈదురుగాలులతో నేల కొరిగిన అరటి తోటలు

పంట నష్టం పరిశీలించిన ఎమ్మెల్యే ఎన్.ఈ.ఆర్

ఎచ్చెర్ల మే 23, (మనసులో మాట): ఎచ్చర్ల నియోజకవర్గంలోబంటుపల్లి, కోష్ట,

చిల్లపేట రాజాం పంచాయతీలలో అరటి తోట్లను ఎమ్మెల్యే ఎన్ఈఆర్ సందర్శించారు.

నిన్న శుక్రవారం సాయంత్రం నుండి ఈదురు గాలులతో కూడిన వర్షాల ప్రభావం వలన పెద్ద పెద్ద చెట్లు రోడ్లపై పడి, కరెంటు తీగలు తెగి, పంట నష్టం జరిగి నియోజకవర్గంలో రైతులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఈ నేపథ్యంలో తెల్లవారు ఈ రోజు జాము నుండే వివిధ గ్రామాల నుండి వస్తున్న పంట నష్టాల సమాచారం మేరకు అన్ని శాఖల అధికారులతో టెలి కాన్ఫరెన్స్లో మాట్లాడి వారు తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకుని, తక్షణమే పరిష్కారం కోసం శాసన సభ్యులు ఎన్ ఈ ఆర్ ఆదేశాలు జారీ చేసారు. వీలైనంత త్వరగా సమస్యలను పరిష్కారం చేయాలని అధికారులకు సూచించారు. అంతేకాకుండ బంటుపల్లి, కోష్ట, చిల్లపేట రాజాం పంచాయతీ ల పరిధిలో ఏర్పడిన పంట నష్టాలను స్వయంగా పరిశీలించారు. అగ్రికల్చర్, హార్టీ కల్చర్ అధికారులతో మాట్లాడి పంట నష్టాన్ని అంచన వేసి నివేదికలు అందించవలసిందిగా ఆదేశించారు.ఆయన వెంట లంక శ్యామలరావు, పిసిని జగన్నాధం నాయుడు, ఆకుల రవికుమార్, కొత్తకోట్ల సత్యం అప్పుడు, పిసిని అప్పలనాయుడు, చిల్ల శ్రీనివాసరెడ్డి, చిన్న శ్రీనివాసరెడ్డి, సింహాద్రి, అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

పెదబయలు గడ్డ లోగల్లంతైన నాగేశ్వరరావుమృతదేహం లభ్యం

పెదబయలు మే 23 మనసులో మాట : ఆంధ్ర–త్వగెడ్డ వంతెన సమీపంలో గల్లంతైన వంతాల నాగేశ్వరరావు (35) మృతదేహం శుక్రవారం ఉదయం లభ్య మైంది. మునిగిపోతున్న తన ఇద్దరు చిన్నారులను ప్రాణాలకు తెగించి ఒడ్డుకు చేర్చిన ఆయన.. ఆ తర్వాత ప్రవాహంలో కొట్టుకుపోయి గల్లంతవడం తెలిసిందే. ఈ ఘటన గురువారం చోటుచేసుకుంది. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు నాటు పడవల సహాయంతో రాత్రి వరకు గాలింపు చర్యలు చేపట్టారు. అయితే చీకటి పడటంతో గాలింపు నిలిపివేయాల్సి వచ్చింది. శుక్రవారం ఉదయం తిరిగి గాలింపు ప్రారంభించగా.. ప్రమాదం జరి గిన ప్రాంతానికి వంద అడుగుల దూరంలో, వంతెన కింద నాగేశ్వరరావు మృత దేహం లభ్యమైంది. ఎస్ఐ. టి.వెంకటేష్ ఆధ్వర్యంలో పోలీసులు కేసు నమోదు చేసి, మృతదేహాన్ని వెలికితీశారు. అనం తరం అంబులెన్స్లో ముంచంగిపుట్టు ప్రాంతీయ ఆసుపత్రికి తరలించి, పోస్టు మార్టం నిర్వహించిన అనంతరం మృత దేహాన్ని బంధువులకు అప్పగించారు. మాకు దిక్కెవరు?విలపించిన మృతుని భార్య పిల్లల ప్రాణాలు కాపాడి తన ప్రాణాలను అర్పించిననాగేశ్వరరావు కుటుంబంలో తీరని శోకాన్ని మిగిల్చింది. ఈశ్వరమ్మ బోరున విలపించింది. వ్యవసాయం, కూలి పనులు చేస్తూ ఆయనే మా కుటుం బాన్ని, ముగ్గురు పిల్లలను పోషించేవాడు. పిల్లలకు ప్రాణదానం చేసి ఆయన వెళ్లిపో యాడు.. ఇప్పుడు మా కుటుంబానికి పెద్ద దిక్కు కోల్పోయాం. మాకు దిక్కెవరు?.. అంటూ కంటతడి పెట్టింది. ప్రభుత్వం భర్త మృతదేహాన్ని చూసి భార్య ఈశ్వ స్పందించి తమ కుటుంబాన్ని, పిల్లల చదువులను ఆదుకోవాలని ఆమె వేడుకుం ది. మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన వారిలో స్థానిక ఎంపీటీసీ కిమంకరి బొం జుబాబు, మాజీ సర్పంచ్ పలాసి మాధవ రావు ఉన్నారు. బాధితురాలికి ప్రభుత్వం తక్షణ సహాయం అందించాలని వారు కోరారు.

ఇన్సులేటెడ్ సోలార్ కేబుల్ చోరీ కేసును చేదించిన పట్టణ పోలీసులు

మూడున్నర లక్షల చోరీ సొత్తు స్వాధీనం.. ఐదుగురి అరెస్ట్

నర్సీపట్నం రూరల్, మే 23, (మనసులో మాట) : నర్సీపట్నం మున్సిపాలిటీ పరిధిలోని షణ్ముఖ నగర్ లో సోలార్ ఆఫీసులో జరిగిన భారీ ఇన్సులేటెడ్ కేబుల్ వైర్ చోరీ కేసును పట్టణ పోలీసులు అత్యంత చాకచక్యంగా ఛేదించారు. సుమారు 1000 మీటర్ల పొడ వైన ఇన్సులేటర్ కేబుల్ వైర్ దొంగతనానికి గురైనట్లు వచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు, దర్యాప్తును ముమ్మరం చేసి అతి తక్కువ సమయంలో నిందితులను గుర్తించి పట్టుకున్నారు. కేసు వివరాలను శు క్రవారం సాయంత్రం పట్టణ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డీఎస్పీ పి. శ్రీనివాసరావు వెల్లడించారు. సోలార్ ఆఫీసులో దొంగతనం జరిగినట్లు ఫిర్యాదు అందడంతో టౌన్ సీఐ ఆధ్వర్యంలో పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేసి, ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి అక్కడ ఉన్న సీసీటీవీ ఫుటేజీలను క్షుణ్ణంగా పరిశీలించి నిందితులను గుర్తించారు. దీని ఆధారంగా ప్రత్యేక నిఘా ఉంచి, గాజువాకలో ఉన్న 5గురు ముద్దాయిలను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి చోరీకి గురైన సొత్తును రికవరీ చేశారు. స్వాధీనం చేసుకున్న కేబుల్ వైర్ విలువ సుమారు రూ. 3, లక్షల 50 వేలు ఉంటుందని డీఎస్పీ తెలిపారు. ఈ కేసులో పాత నేరస్థుడైన రౌతు మల్లేష్ తో పాటు గాజువాక ప్రాంతానికి చెందిన వెంపాల సంతోష్ కుమార్, గుంటూరు కృష్ణమూర్తి. చొప్ప పవన్, చేతన నవీన్, సిన్నిబోదుల మహేష్ లను అరెస్టు చేశారు. వీరిలో నవీన్ అనారోగ్యానికి గురికావడంతో చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. మరో నిందితుడు మహేష్ ప్రస్తుతం పరారీలో ఉన్నట్లు. అతని కోసం గాలిస్తున్నట్లు డీఎస్పీ పేర్కొన్నారు. పట్టుబడిన వారిలో మిగిలిన నలుగురు ముద్దాయిలను రిమాండ్ నిమిత్తం కోర్టులో హాజరుపరిచారు. చోరీ జరిగిన కొద్ది సమయంలోనే సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి నిందితులను పట్టుకోవడంలో చురుకైన పాత్ర పోషించిన పోలీస్ సిబ్బందిని ఎస్పీ తుహిన్ సిన్హా ప్రత్యేకంగా అభినందిం చినట్లు డీఎస్పీ శ్రీనివాసరావు తెలిపారు. ఈ సమావేశంలో పట్టణ సీఐ షేక్ గఫూర్, ఎస్సైలు ఉమామహేశ్వరరావు, రమేష్, ఏ ఎస్ ఐ కృష్ణమూర్తి, దర్యాప్తులో పాల్గొన్న సిబ్బంది పాల్గొన్నారు.

గోరాపూర్‌లో ఉచిత కంటి వైద్య శిబిరం

దుంబ్రిగూడ, మే 23, మనసులో మాట :మండలంలోని కురిడి పంచాయితీ గోరపూర్ గ్రామంలో జిల్లా పిర్యాదుల కమిటీ ఛైర్పర్సన్ కె కృష్ణ కుమారి ఆధ్వర్యంలో శనివారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు.వ శిబిరంలో కంటి వ్యాధులతో బాధపడుతున్న సుమారు 110 మంది. వ్యాధి గ్రస్తులు పాల్గొన్నారు.అందులో 66 మందికి కళ్లద్దాలు అవసరమని వైద్యాధికారులు సూచించారు. మిగిలిన వారికి కంటి పరీక్షలు నిర్వహించి వైద్య సేవలను అందించారు. ఈ కార్యక్రమంలో కంటి వైద్య సిబ్బంది, వ్యాధిగ్రస్తులు తదితరులు పాల్గొన్నారు.

అనకాపల్లి జిల్లా నర్సీపట్నం

నర్సీపట్నం మండల ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులుగా శిరం లక్ష్మణరావు నియామకం

నర్సీపట్నం రూరల్, మే 23, (మనసులో మాట) : నర్సీపట్నం మండల ఆర్యవైశ్య మహాసభ నూతన అధ్యక్షులుగా ప్రముఖ వ్యాపారవేత్త, సామాజిక కార్యకర్త శిరం లక్ష్మణరావు నియమితులయ్యారు. ఆర్యవైశ్య మహాసభ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు కుంచం లక్ష్మయ్య, ఉమ్మడి విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు యలమర్తి నర్సింగరావుల ప్రత్యేక ఆశీస్సులు, ఆదేశాల మేరకు ఈ నియామకం జరిగినట్లు సంఘ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా నూతన మండల అధ్యక్షుడు శిరం లక్ష్మణరావు మాట్లాడుతూ... తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి, మండల పరిధిలోని ఆర్యవైశ్య బంధువులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో మండలంలో ఆర్యవైశ్య సమాజ అభ్యున్నతికి, నిరుపేద ఆర్యవైశ్యుల సంక్షేమానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని, అందరినీ కలుపుకుని సంఘాన్ని మరింత బలోపేతం చేస్తానని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. లక్ష్మణరావు ఎన్నిక పట్ల నర్సీపట్నం మండల ఆర్యవైశ్య సంఘం సభ్యులు, ప్రముఖులు హర్షం వ్యక్తం చేశారు.

శ్రీకాకుళం జిల్లా, ఇచ్చాపురం నియోజకవర్గం శాసనసభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ విప్ శ్రీ బెండలం అశోక్ జోనల్ కోఆర్డినేటర్‌గా నియమితులైన సందర్భంగా తొలిసారిగా అనకాపల్లి విచ్చేసి ముందుగా శ్రీశ్రీశ్రీ నూకంబిక అమ్మవారిని దర్శించుటకు విచ్చేసిన సందర్భంగా వీరిని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి పార్లమెంటు అధ్యక్షులు శ్రీ బత్తుల తాతయ్య బాబు, అనకాపల్లి మాజీ శాసనసభ్యులు శ్రీ పీలా గోవింద సత్యనారాయణ తెలుగుదేశం పార్టీ ఉమ్మడి విశాఖ జిల్లా మాజీ అధ్యక్షులు శ్రీ దాడి రత్నాకర్ , జిల్లా ప్రధాన కార్యదర్శి లాలం కాసీనాయుడు గారు ముఖ్య నాయకులు కలిసి ముందుగా అమ్మవారిని దర్శించారు. అనంతరం అనకాపల్లి జిల్లా టి.డి.పి కార్యాలయంలో పుష్పగుచ్చంతో ఘనంగా స్వాగతం పలికిన అనంతరం అనకాపల్లిలోని ముఖ్య నాయకులతో కలిసి సమావేశం నిర్వహించారు.

క్షయ నిర్మూలనకు మందులతో పాటు పోషకాహారమూ అవసరమే

గరివిడి, మే 23: టీబీ ముక్త్ భారత్ అభియాన్ 100 రోజుల కార్యక్రమంలో భాగంగా విజయనగరం జిల్లా చీపురుపల్లి టీబీ యూనిట్ పరిధిలోని గరివిడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం 13 మంది క్షయ వ్యాధిగ్రస్తులకు పోషకాహార బాస్కెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ఏపీఈపీడీసీఎల్ అసిస్టెంట్ అకౌంట్స్ అధికారి అడ్డూరి సీతబాబు సహకరించి న్యూట్రిషనల్ ఫుడ్ బాస్కెట్లను అందజేశారు. ఈ సందర్భంగా గరివిడి వైద్యాధికారి డాక్టర్ కె. రాజ్యలక్ష్మి, డాక్టర్ సాయి కిరణ్ మాట్లాడుతూ టీబీ రోగులు మందులతో పాటు పౌష్టికాహారం తీసుకోవడం వల్ల త్వరగా కోలుకునే అవకాశాలు అధికంగా ఉంటాయని తెలిపారు. టీబీ వ్యాధి నిర్మూలనలో సమాజంలోని ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. టీబీ చీపురుపల్లి యూనిట్ పర్యవేక్షిక అధికారి లలిత మాట్లాడుతూ చీపురుపల్లి పరిధిలోని ఇతర ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఉన్న టీబీ రోగులకు కూడా పోషకాహారం అందించేందుకు దాతలు ముందుకు రావాలని కోరారు. అలాగే టీబీ రోగులు చికిత్స సమయంలో మంచి పోషకాహారం తీసుకుంటే వ్యాధి నుంచి పూర్తిగా విముక్తి పొందే అవకాశం ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో పిహెచ్సీ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

సెగిడిపేట లో సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేసిన ఎచ్చెర్ల ఎంపీపీ చిరంజీవి

ఎచ్చెర్ల, మే23, (మనసులో మాట): శ్రీకాకుళం జిల్లా, ఎచ్చెర్ల మండలం ముద్దాడ పంచాయతీ సేగిడిపేట గ్రామం లో మండల పరిషత్ నిధుల నుండి 2.00 లక్షలు రూపాయల అంచనా వ్యయం తో సేగిడిపేట గ్రామంలో మండల ప్రాథమికోన్నత పాఠశాల నుండి రామమందిరం వరకు సీసీ రోడ్డు కు ఎచ్చెర్ల మండల పరిషత్ అధ్యక్షులు శ్రీ మొదలవలస చిరంజీవి మరియు వైస్ ఎంపీపీ బెండు రామారావు శంకుస్థాపన చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. నూతన సీసీ రోడ్డు ఉ డ్రైన్ నిర్మాణ పనులను వేగవంతం గా పూర్తి చేయాలని సూచించారు. గతంలో మండల పరిషత్ నిధుల నుండి ఎన్నడూ జరగనంత అభివృద్ధి మన ముద్దాడ గ్రామం లో ఈ 5 ఏళ్ల కాలం లో జరిగింది అని అన్నారు సెగిడి పేట గ్రామ ప్రజలు ఎంపీపీ చిరంజీవి రోడ్డు ఉ డ్రైన్ పనులకు శంకుస్థాపన చేయడం పై హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సాదు ఆసిరినాయుడు (వైస్ సర్పంచ్)నక్క లక్ష్మినారాయణ మాజీ ఎంపీటీసీ కొంగరం వీరమల్ల ప్రభాకర్ రావు,వండాన చిన్నికృష్ణ ,పట్ట రాజు, పెద్ద మేస్త్రి ముద్దాడ వేణు, ఇర్రి రామారావు, పడ్డ గణేష్, బెవర సురేష్ (బుజ్జి), సేగిడిపేట గ్రామ పెద్దలు మరియు పెద్ద ఎత్తున మహిళలు తదితరులు పాల్గొన్నారు.

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ సత్తా చాటాలి

ముఖ్య అతిథి అనకాపల్లి పార్లమెంట్ జోనల్ టిడిపి కోఆర్డినేటర్, ఇచ్చాపురం ఎమ్మెల్యే బేదాళం ఆశోక్ పిలుపు

అనకాపల్లి ప్రతినిధి, మే 23 (మనసులో మాట): రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ సత్తా చాటి, అనకాపల్లి కంచుకోట ని మరోసారి నిరూపించాలని అనకాపల్లి పార్లమెంట్ జోనల్ టిడిపి కోఆర్డినేటర్, ఇచ్చాపురం శాసనసభ్యులు బేదాళం ఆశోక్ అన్నారు. స్థానిక రింగ్ రోడ్డు లోని అనకాపల్లి పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో శనివారం టిడిపి పార్లమెంట్ కమిటీ సభ్యులతో సమావేశం జరిగింది. తొలుత ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అంతకుముందు అనకాపల్లి నూకాంబిక అమ్మవారిని ఇచ్చాపురం ఎమ్మెల్యే ఆశోక్ దర్శించికొని ప్రత్యేక పూజలు జరిపారు. ముందుగా ఎమ్మెల్యే ఆశోక్‌కు ఆలయ మర్యాదలతో పూర్ణకుంభంతో స్వాగతం పలికి, అమ్మవారి దర్శనంతరం వేదమంత్రాలతో అర్చకులు ఆశ్వీరదించారు. అనంతరం తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ కమిటీ సభ్యులు సమావేశంలో టిడిపి పార్లమెంట్ కమిటీ కోఆర్డినేటర్,

ఎమ్మెల్యే ఆశోక్ మాట్లాడుతూ..

తెలుగుదేశం పార్టీ బలోపేతం చేయడానికి అందరూ కృషి చేయాలని ఆయన అన్నారు. స్థానిక సంస్థలు ఎన్నికల్లో విజయం సాధించే విధంగా ముందుకు వెళ్లాలని పిలుపు నిచ్చారు. తెలుగుదేశం పార్టీ పరిస్థితి పై ప్రతి కార్యకర్తతో ముఖాముఖి మాట్లాడుతానని అందరికీ హామీ ఇచ్చారు. అంతకు ముందు మాజీ శాసనమండలి సభ్యులు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి బుద్ధ నాగజగదీశ్వరరావు తదితరులు జోనల్ కోఆర్డినేటర్ అశోక్‌కి పూలమాల వేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ అనకాపల్లి పార్లమెంటు అధ్యక్షులు, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాత య్యబాబు, మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగజ గదీష్, రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ళ సురేంద్ర, అనకాపల్లి నియోజకవర్గ టిడిపి ఇంచార్జి, మాజీ శాసనసభ్యులు పీలా గోవింద సత్యనారా యణ, రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ పి.వి.జి కుమార్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి కొణతాల రత్నకుమారి, తెలుగు దేశం పార్టీ ఉమ్మడి విశాఖ జిల్లా మాజీ అధ్యక్షులు దాడి రత్నాకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి లాలం కాశినాయుడు, డిసిఎంఎస్ చైర్మన్ కోట్ని బాలాజీ, అనకాపల్లి నూకాంబిక అమ్మవారి దేవస్థాన చైర్మన్ పీలా నాగ శ్రీను, వెంకటేశ్వర స్వామి దేవస్థాన చైర్మన్ బొలిశెట్టి శ్రీనివాస్, అధికసంఖ్యలో టిడిపి నాయకులు మాదంశెట్టి నీలబాబు తదితరులు పాల్గొన్నారు.

అగనంపూడి ఉక్కు నిర్వాసిత కాలనీ గ్రామాలన్నీ ఒకే వార్డులో ఉండాలి ఏడీసీ చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ

గాజువాక (మనసులోమాట)మే 23 : జీవీఎంసీ అగనంపూడి జోనల్ కార్యాలయము వద్ద అగనంపూడి ఉక్కునిర్వాసిత నాయకులు సమావేశంలో బలిరెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ ఉక్కుని ర్వాసిత కాలనీలో అన్ని గ్రామాలు ఐక్యతగా బంధుత్వంతో కలిసి మలిసి ఉన్న పరిస్థితుల్లో 2005 వ సంవత్సరంలో నిర్వాసిత కాలనీ 56, 57 వార్డులుగా విభజించితిరి. అప్పుడు చాలా ఇబ్బంది పడ్డారు మరల 2001లో జరిగిన జీవిఎంసి ఎన్నికల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు కు ఉక్కు నిర్వాసిత కాలనీ అంతా ఒకే వార్డు ఉండాలని విన్నపము చేసుకున్నాము. మా విన్నపం మేరకు జీవీఎంసీ 85 వార్డు లో ఉక్కు పునరావాస కాలనీ గ్రామాలన్నీ ఉంచారు మరల ఇప్పుడు 120 వార్డులు చేసి స్థానిక ప్రజాభిప్రాయం లేకుండా ఉక్కురావాస కాలనీ గ్రామాల్ని విడగొట్టి 102, 103 వార్డులుగా విభజన చేయడం పట్ల ఉక్కు నిర్వాసితులు అసంతృప్తితో ఉన్నారు. కావున అన్ని నిర్వాసిత గ్రామాలు అన్నీ ఒకే వార్డు 102 లో ఉంచాలని, 2011 లో జనాభా 15 లక్షలు ఉండేది అదే ప్రాతిపదికపై నేడు వార్డులు విభజించడం, జీవీఎంసీ పాలకవర్గం ముగిసిన తర్వాత ఏకపక్ష వైఖరితో వార్డులు 120 గా ప్రకటించడం జరిగినది. 15 సంవత్సరాల తర్వాత 2026వ సంవత్సరంలో అదే ప్రతిపాదికపై వార్డు లు విభజించారు. ఇప్పుడు ఉన్న విశాఖ నగర జనాభా 26 లక్షలు పైచిలుక ఉన్నారు. కావున ప్రజా పరిపాలన సౌరాభ్యం కొరకు 150 వార్డులు చేయాలని అధికారులు తగు చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో నిర్వాసిత నాయకులు శిర0 శెట్టి బాబ్జి, బలిరెడ్డి శ్రీను, విందుల మోహన్రావు, కొలిపాక అప్పారావు, గోడి రామకృష్ణ, వి వేయాకుల శంకరరావు, సంక బత్తుల ఉమామహేశ్వరరావు, వేయాకుల లక్ష్మణరావు, కే లోవరాజు నిర్వాసిత నాయకులు పాల్గొ న్నారు. అనంతరం అగనంపూడి జోనల్ కమిషనర్ మనిషా త్రిపాటికి వినతి పత్రం అందచేశారు.

ప్రధాని నరేంద్ర మోదీతో మర్యాదపూర్వకంగా రామ్మోహన్ నాయుడు భేటీ

శ్రీకాకుళం, మే 23 (మనసులో మాట) :ప్రధాని నరేంద్ర మోదీతో మర్యాదపూర్వకంగా కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు శనివారం భేటీ అయ్యారు. కుటుంబ సభ్యులతో కలసి నిర్వహించిన ఈ ఆత్మీయ భేటీ సందర్భంగా ప్రధాని మోదీకి మొక్కను బహుకరించి 'ఏక్ పేడ్.. మా కే నామ్' నినాదాన్ని రామ్మోహన్ నాయుడు తల్లి విజయమ్మ గుర్తు చేశారు. తన కుటుంబంలోని మూడు తరాలపై మోదీ ప్రభావం ఉందని రామ్మోహన్ నాయుడు ప్రధానికి వివరించారు. రామ్మోహన్ నాయుడు కుమారుడు కింజరాపు శివాన్ ఎర్రంనాయుడు ఈ భేటీలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

అమ్మాయిల ఫోటో పెట్టి హాని ట్రాప్‌కు పాల్పడుతున్న హైదరాబాదుకు చెందిన వ్యక్తి అరెస్టు

విశాఖపట్నం, మనసులోమాట, మే 23: అందమైన అమ్మాయిల ఫోటోలను ఫేస్బుక్ లో పెట్టి హాని ట్రాప్ కు పాల్పడుతున్న హైదరాబాదుకు చెందిన వ్యక్తిని సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్టు చేసిన విషయం శనివారం బెలుగులోకి వచ్చింది. అమ్మాయి ఫోటో ఫేస్ బుక్ లో పెట్టాడు. అమ్మాయి ఎర్రగా, సన్నగా, చాలా అందంగా ఉండటంతో విశాఖకు చెందిన వ్యక్తి ఫేస్ బుక్ లోనే పరిచయం చేసుకున్నాడు. తరువాత అమ్మాయి అనుకోని చాటింగ్ మొదలుపెట్టాడు. తరువాత లక్షలు పోగొట్టుకున్నాడు. హైదరాబాద్ కు చెందిన అన్నపురెడ్డి సాంబశివరావు (33) ఆర్థిక ఇబ్బందులు, ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్ అలవాటు కారణంగా తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో "సంధ్యారాణి", "కావ్య" పేర్లతో నకిలీ ఫేస్‌బుక్ అకౌంట్లు సృష్టించి, అమాయక యువకులు, పెద్ద వయసు వారితో అమ్మాయిల లాగా మగవారితో చాట్ చేసి, వారిని మోసం చేసి వారి వద్ద నుండి డబ్బులు తీసుకునేవాడు. ఈ క్రమంలో విశాఖకు చెందిన 62 సంవత్సరాల వయస్సు గల వ్యక్తికి సంధ్యారాణి పేరున, తరువాత కావ్య పేరున సాంబశివరావు ఫేస్ బుక్ రిక్వెస్ట్‌లు పంపి, అమ్మాయిల ఫోటోలు పెట్టి అతనితో చాట్ చేసి, అతనికి మాయమాటలు చెప్పి తనకు చాల సమస్యలు ఉన్నాయని చెప్పాడు. సాంబశివరావు చెప్పే మాయ మాటలు నమ్మి బాధితుడు ధపదపాలుగా డబ్బులు వేసేవారు. ఇలా బాధితుడుకి నిందితుడు లేనిపోనివి చెప్పగా అవి అన్నీ నిజము అని బాధితుడు నమ్మి సుమారు రూ.20 లక్షలు దపదపాలుగా ముద్దాయి బ్యాంకు ఖాతాకు పంపారు. తర్వాత బాధితుడు మోసపోయానని గ్రహించి నగర సీపీ బాగ్చీకి తన గోడు వినిపించారు. దీంతో సైబర్ క్రైమ్ పోలీసులు సీపీ ఆదేశాల మేరకు కేసు నమోదు చేసి సాంకేతిక నైపుణ్యత, ఫీల్డ్ వెరిఫికేషన్ చేసి సాంబశివరావును అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి కటకటాల్లోకి నెట్టారు. తెలియని వ్యక్తుల ఫ్రెండ్ రిక్వెస్ట్‌లను అంగీకరించవద్దని, సోషల్ మీడియా ద్వారా పరిచయమైన వ్యక్తులపై నమ్మకం ఉంచి డబ్బులు పంపవద్దని, వ్యక్తిగత, బ్యాంక్ వివరాలు ఎవరికీ ఇవ్వవద్దని, అనుమానాస్పద సంఘటనలు గమనించిన వెంటనే సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ను సంప్రదించాలని పోలీసులు చెప్తున్నారు.

కార్మిక ఉద్యమ నేత పర్సా సత్యనారాయణకు ఘన నివాళి..

విశాఖపట్నం, మనసులోమాట, మే 23: సిఐటియు ఆంధ్ర రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు, కార్మిక ఉద్యమ నేత పర్సా సత్యనారాయణ 11వ వర్ధంతి సభ మద్దిలపాలెం సీతారామ్ ఏచూరి భవన్లో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి సిఐటియు రాష్ట్ర నాయకులు ఎం జగ్గు నాయుడు, పి మణి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. జిల్లా అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు తులసి ద్వితీయ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి కూడా శ్రామిక మహిళా సమన్వయ కమిటీ నాయకులు ఏ సీతాలక్ష్మి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కుమార్ మాట్లాడుతూ పర్సా సత్యనారాయణ సింగరేణి బొగ్గు గని కార్మికుడిగా పనిచేస్తూ వామపక్ష పార్టీల పట్ల ఆకర్షితుడై ఆంధ్ర రాష్ట్రంలో సీఐటీయూ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడిగా ఎన్నిక కాబడ్డారన్నారు. ఆ రోజు నుంచి నిత్యం కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాడారన్నారు. ఆంధ్ర రాష్ట్రంలో కార్మిక ఉద్యమాన్ని నిర్మించడం, విస్తరించడంలో వీరి పాత్ర చాలా కీలకమైంది అన్నారు. కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపైనే కాకుండా కార్మిక వర్గ పోరాటాలతో పాటు వారిలో చైతన్యం నింపేందుకు వారిని ఎడ్యుకేట్ చేసేందుకు కార్మికుల కోసం మాస పత్రికను ఏర్పాటు చేసి దాన్ని ముద్రించడం, పంపిణీ చేయడంలోనూ కీలక పాత్ర పోషించారన్నారు. కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాడటమే వారికి ఇచ్చే ఘనమైన నివాళులన్నారు. అలాగే అంగన్వాడి జిల్లా అధ్యక్షురాలుగా పనిచేసిన తులసి అంగన్వాడీల సమస్యల పరిష్కారానికై 42 రోజులు జరిగిన సమ్మెలో కీలకమైన పాత్ర పోషించారన్నారు. అంగన్వాడీలకు కనీస వేతనం 26 వేల రూపాయలు చెల్లించాలని గ్రాడ్యుటీ ఇవ్వాలని ఉద్యోగ భద్రత కల్పించాలని తది తర హక్కుల కోసం పోరాడారన్నారు. కార్యక్రమంలో సిఐటియు శ్రీనివాస్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కుమార్ మంగళం, జ్యోతి శ్వరరావు, రామస్వామి, సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

గంట్యాడ ఎస్ఐ సాయి కృష్ణ ఆధ్వర్యంలో మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు

గంట్యాడ, మే 23 (మనసులో మాట): వేసవి ఎండల తీవ్రత నేపథ్యంలో ప్రజలు, వాహనదారులు, బాటసారుల దాహార్తిని తీర్చేందుకుగాను గంట్యాడ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్ ఐ సాయి కృష్ణ ఆధ్వర్యంలో పోలీసులు మజ్జిగ చలివేంద్రాన్ని శనివారం ఏర్పాటు చేశారు. జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ఆదేశాల మేరకు పోలీస్ శాఖ తరపున ఏర్పాటు చేసిన మజ్జిగ చలివేంద్రాన్ని గంట్యాడ ఎస్ ఐ సాయి కృష్ణ ప్రారంభించారు. అనంతరం వాహనదారులకు, స్థానికులకు మజ్జిగను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై సాయి కృష్ణ మాట్లాడుతూ, ఎండల తీవ్రత సమయంలో అత్యవసరమైతే తప్ప ప్రజలు బయట తిరగవద్దని సూచించారు. అత్యవసర పరిస్థితిలో బయటకు వెళ్లాల్సిన వారు మంచినీరు, మజ్జిగ, ఓఆర్ఎస్ వంటి ద్రావణాలను తప్పనిసరిగా వెంట తీసుకువెళ్లాలని ఎస్ఐ సాయి కృష్ణ సూచించారు. కార్యక్రమంలో ఏఎస్ఐ ఎం రమణ, స్టేషన్ రైటర్ కృష్ణ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

వేసవి శిక్షణా శిబిరంలో ఆటల పోటీల విజేతలకు బహుమతులు

గాజువాక (మనసులోమాట)మే 23:ఉడా కాలనీ వినాయక నగర్ 72 వార్డులో ఓం శాంతి సెంటర్‌లో 21,22,23 తేదీలలో నిర్వహించిన సమ్మర్ క్యాంపులో పిల్లలకి మైండ్ గేమ్స్ పాటల పోటీలు డాన్స్ పోటీలు డ్రాయింగ్ కాంపిటేషన్ నిర్వహించి గెలుపొందిన విజేతలకు బహుమతుల ప్రధానం చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అంతర్జాతీయ క్రీడాకారుని హైకోర్టు న్యాయవాది గాజువాక బార్ అసోసియేషన్ మహిళా ప్రతినిధి అండి బోయిన లక్ష్మి జిల్లా యాత విభాగ అధ్యక్షులు అండి బోయిన అప్పారావు పాల్గొని పిల్లలకు బహుమతులు ప్రధానంచేశారు ముఖ్య అతిథి గాజువాక బార్ అసోసియేషన్ మహిళా ప్రతినిధి అండి బోయిన లక్ష్మీ మాట్లాడుతూ వేసవి కాలంలో పిల్లలకు ఓం శాంతి విశ్వ విద్యాలయం వారు ఈ సమ్మర్ క్యాంపులో పిల్లలకు పాటల పోటీలు డాన్స్ పోటీలు డ్రాయింగ్ కాంపిటీషన్ నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేసి వాళ్లలో ఆలోచన శక్తి ఆత్మవిశ్వాసం పెంపొందించారు వాళ్లతో మెడిటేషన్ చేయించి దైవభక్తి నేర్పించి మంచి మార్గం వైపు పిల్లలు నడిచే విధంగా తయారు చేస్తున్నారన్నారు పిల్లలందరూ బాగా చదువుకొని అభివృద్ధి చెందాలని మంచి మార్గంలో నడవాలని ఆటల్లో పాటల్లో ముందుండి వాళ్ళ ప్రతిభను చాటుకోవాలని ఆరోగ్యంగా ఆనందంగా వారి జీవన శైలి పెంపొందించుకోవాలని ఆశీర్వదించారు పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు ఈ కార్యక్రమంలో నూకరాజు, ఓం శాంతి అక్కయ్యలు, శాంతి,అనురాధ,పిల్లలు పేరెంట్స్, ఓం శాంతి అక్కయ్యలు పాల్గొన్నారు.

ఫిర్యాదుదారుల పట్ల మర్యాదపూర్వకంగా మెలగండి

ద్వారక, ఫోర్ట్ టౌన్ పోలీసుస్టేషన్లను సందర్శించిన సీపీ

విశాఖపట్నం మనసులోమాట,మే 23: పోలీసుస్టేషన్‌కు వచ్చే పిర్యాదుదారుల పట్ల సిబ్బంది నిర్లక్ష్యం వహించకుండా మర్యాద పూర్వకంగా మెలగాలని పోలీసు కమీషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి పోలీసు సిబ్బందికి సూచించారు. ఈ మేరకు శుక్రవారం సాయంత్రం ద్వారక, ఫోర్ట్ టౌన్ శాంతిభద్రతల పోలీస్ స్టేషన్‌ను సీపీ సందర్శించారు. ఈ మేరకు సిపి అక్కడ పరిశీలిస్తూ స్టేషన్ ఆనుకొని ఉన్న ఖాళీ ప్రాంతాలను వ్యర్థాలతో నింపకుండా, ఆయా ఖాళీ ప్రాంతాలను శుభ్రము చేయించాలని ఆదేశించారు. మరుగుదొడ్లను ఎల్లవేళలా పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. స్టేషన్ నందు ఎల్లవేళలా తగు సిబ్బంది అందుబాటులో ఉండాలని ఆదేశించారు. పెండింగ్ కేసులు తక్షణం పరిష్కరించాలని తెలిపారు. అన్ని రిజిస్టర్లు ఎల్లవేళలా అప్డేట్ గా ఉండాలని ఆదేశించారు. అనంతరం స్టేషనుకు వచ్చే ఫిర్యాదుదారులతో స్పందిస్తున్న తీరు తెలుసుకొని, ఫిర్యాదుదారులకు మర్యాద ఇస్తూ వారి సమస్యలను కూర్చోబెట్టి వినాలని, వాటిని పారదర్శకముగా విచారణ చేసి త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు, రౌడీ షీటర్స్, సస్పెక్ట్ షీటర్స్ ప్రతి కదలిక ఎల్లవేళలా పరిశీలించాలని, గంజాయి రవాణాదారులను అరెస్టు చేయాలని, స్టేషన్ల పరిధిలో ఒక్క గంజాయి పెడ్లర్ కూడా ఉండరాదని స్పష్టమైన అదేశాలు జారీ చేశారు. విధులలో ఎటువంటి అధికార దుర్వినియోగానికి పాల్పడినా కఠిన చర్యలు తీసుకోబడతాయని, కావున ఎటువంటి నిర్లక్ష్యం వహించరాదని సూచించారు.

ఘనంగా ఉమెన్ ఎంటర్ ప్రేన్యూర్ సొసైటీ కిడ్స్ లైఫ్ స్కిల్స్ వర్క్ షాప్

విశాఖపట్నం, మనసులోమాట, మే 23: ఉమెన్ ఎంటర్ ప్రేన్యూర్ సొసైటీ కిడ్స్ లైఫ్ స్కిల్స్ వర్క్ షాప్ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ మేరకు శనివారం నగరంలోని ద్వారకా నగర్ పౌర గ్రంథాలయంలో ఉమెన్ ఎంటర్ ప్రేన్యూర్ సొసైటీ ఈ వర్క్ షాప్ ను నిర్వహించింది. ఆరేళ్ల నుండి 14 ఏళ్ల బాలబాలికలు ఎంతో ఉత్సాహంతో ఈ వర్క్ షాప్ లో పాల్గొనడం విశేషం. చిన్నారులు ఏ విధంగా మాట్లాడాలి, మోరల్ వాల్యూస్ ఎలా డెవలప్ చేసుకోవాలి అనే విషయాలను పలువురు నిష్ణాతులైన మహిళలు వివరించారు. అదే విధంగా నేర్చుకునే ఏ సబ్జెక్టులో నైనా శిక్షణలో స్కిల్స్ ఉపయోగంపై వారు చిన్నారులకు బోధించారు. అదే విధంగా చిన్నారులు నృత్య ప్రదర్శనలో అహభావాలను ఏ విధంగా పెంపొందించుకోవాలో శిక్షణలో తర్ఫీదు ఇచ్చారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఇంద్రజాల ప్రదర్శన బాల బాలికలను కట్టిపడేసింది. బాల బాలికలను వారి వారి సబ్జెక్టులలో నైపుణ్యత సాధించడానికి తమ సంస్థ కిడ్స్ లైఫ్ స్కిల్స్ వర్క్ షాప్ ఏర్పాటు చేసినట్టు ఉమెన్ ఎంటర్ ప్రేన్యూర్ సొసైటీ తెలిపారు. ఆసక్తి గల బాల బాలికలు ఇందులో పాల్గొనేలా నామమాత్రపు రుసుముతో రిజిస్ట్రేషన్ ప్రక్రియ చేశామని, చిన్నారుల నుండి, వారి వారి తల్లిదండ్రుల నుండి మంచి స్పందన లభించిందని వారు ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఉమెన్ ఎంటర్ ప్రేన్యూర్ సొసైటీ సభ్యులు, అధిక సంఖ్యలో బాల బాలికలు పాల్గొన్నారు.

20 లక్షలతో ఉపాధి పనులు

చీడికాద, మే 23, (మనసులో మాట) మండలంలో చుక్కపల్లి గ్రామంలో 20 లక్షలతో లంకవాని చెరువులో ఉపాధి పనులు జరుగుతున్నాయి లంకవాని చెరువును అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం 20 లక్షల నిధులు మంజూరు చేసింది ఈ నిధులతో లంకవాణి చెరువులో పనులు ప్రారంభించినట్లు విఆర్ పి మురుకుర్తి అప్పారావు తెలిపారు ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటం వల్ల ఉదయం ఐదు గంటలకే పనులు ప్రారంభిస్తున్నట్లు విఆర్ పి అప్పారావు దులిపారు

భూ సమస్యలపై మండల స్థాయి కమిటీ సమావేశం

ఎస్ రాయవరం, మే 23,(మనసులో మాట):భూ సమస్యల పరిష్కారం పై మండల స్థాయి కమిటీ సమావేశం శనివారం మండలపరిషత్ కార్యలయంలో నిర్వహించారు. మండల ప్రత్యేక అధికారి,డిప్యూటీ కలెక్టర్ మనోరమ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పలు గ్రామాల నుంచి ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్)ఫిర్యాదు చేసిన భూ సమస్యల సంబంధించి ఇరువర్గాలను పిలిచి మాట్లాడటం జరిగింది. ఈ సమావేశంలో ఎంపీడీవో మీనా కుమారి, ఇన్ చార్జ్ తహసిల్దార్ నీరజ ,ఏఎస్ఐ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

"మత్స్యకార సేవలో" పథకంలో ఎంతమందికి నగదు ఇచ్చారో శ్వేత పత్రం విడుదల చేయాలి..

తెప్ప బోట్లు, వలలతో వినూత్న రీతిలో మత్స్యకారుల నిరసన

విశాఖపట్నం, మనసులోమాట, మే 23: ఇప్పటి వరకు ఎంత మంది మత్స్యకారులకు "మత్స్యకార సేవలో"పథకం ద్వారా నగదు ఇచ్చారో రాష్ట్ర ప్రభుత్వం శ్వేత పత్రం విడుదల చేయాలని మాజీ ఎమ్మెల్యే, వైసీపీ దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ డిమాండ్ చేశారు. అర్హులైన మత్స్యకార కుటుంబాలు అందరికీ మత్స్యకార సేవలో నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద రెండు తెప్ప బోట్లు, వలలతో వినూత్న రీతిలో శనివారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో గణేష్ కుమార్ మాట్లాడుతూ మత్స్యకారులను గత 40 సంవత్సరాలుగా చంద్రబాబునాయుడు మోసం చేశారని, ఇప్పుడు లోకేష్ కూడా మోసం చేస్తున్నారన్నారు. ప్రతి ఎజెండాలో మత్స్యకారులకు ఐదు కిలోమీటర్లు జెట్టి, ఫిషింగ్ హార్బర్లు నిర్మాణం, మత్స్యకారులను ఎస్టీ జాబితాలో చేర్చుతామని లోకేష్ ప్రగల్భాలు పలికాడని తెలిపారు. మత్స్యకారులను నా ఎదురుగానే చంద్రబాబు తాటతీస్తాను, తోలు తీస్తానని అన్నాడని ఆరోపించారు.చంద్రబాబు మత్స్యకారులకు ఇచ్చే గౌరవం ఇదే అన్నారు. రాష్ట్రంలో 10 ఫిషింగ్ హార్బర్లు నిర్మించిన ఘనత జగన్మోహన్ రెడ్డిది అని చెప్పారు. ఒక్కో ఫిషింగ్ హార్బర్ కి 500 కోట్లు చొప్పున కేటాయించారని గుర్తు చేశారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని పోర్టులను ప్రైవేటీకరణ చేస్తున్నారన్నారు. చంద్రబాబు నాయుడు రెండేళ్ల పాలనలో 3లక్షల కోట్ల అప్పు తెచ్చాడని తెలిపారు. కేవలం 47వేల కోట్లు అమరావతి ఎత్తిపోతల పథకంలో పెట్టినట్టు వెల్లడించారు. చంద్రబాబు పాలనలో ఒక్క ఫిషింగ హార్బర్ నిర్మాణం చేపట్టలేదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 5లక్షల మత్స్యకారులు ఉంటే కేవలం 1లక్ష 30వేల మందికి మత్స్యకార సేవలో ఇచ్చి చంద్రబాబు నాయుడు భుజాలు ఎగురవేస్తున్నారని ఎద్దేవా చేశారు. దీంతో మిగిలిన మత్స్యకారులు వలసలు పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని ప్రభుత్వ పథకాల్లో బినామీ పేర్లతో పేదల డబ్బు దారి మళ్లిస్తున్నారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం మత్స్యకార భరోసా పథకాన్ని అస్తవ్యస్తం చేసిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం తక్షణమే మత్స్యకార సేవలో నిధులు విడుదల చేసి మత్స్యకారులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో త్వరలో జిల్లా కలెక్టర్ కార్యాలయాలను ముట్టడిస్తాని హెచ్చరించారు. నిరసనలో వైసిపి నియోజకవర్గ పరిశీలకులు వీసం రామ కృష్ణ, సీనియర్ నాయకులు జాన్ వెస్లీ, మాజీ కార్పొరేటర్లు చెన్నా జానకిరామ్, తోట పద్మావతి,బిపిన్ కుమార్ జైన్, మత్స్యకార నాయకులు కంటుముచ్చు సాగర్, చేపల నూక రాజు, వాసుపల్లి జానకిరామ్, వార్డు అధ్యక్షులు, కార్యకర్తలు, మత్స్యకారులు పాల్గొన్నారు.

66వార్డు లో ఆపరేషన్ క్లీన్ స్వీఫ్ కార్యక్రమం

గాజువాక (మనసులోమాట)మే 23 గాజువాక 66వ వార్డులో ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మరియు ఆంధ్ర రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాస్ ఆదేశాలతో ఆపరేషన్ క్లీన్ స్లీప్ 2026 స్వచ్ఛ్ ఆంధ్ర కోసం రాష్ట్రవ్యాప్తంగా పరిశుభ్రత కార్యక్రమం మే 22 నుండి జూన్ 20 వరకు పట్టణాలలో పరిశుభ్రతను ప్రజా ఉద్యమంగా మార్చి స్వచ్ఛ సర్వేక్షన్ లో 2026 లో ఆంధ్ర రాష్ట్రం అత్యుత్తమ రాష్ట్రంగా తీర్చిదిద్దడానికి ఆపరేషన్ క్లీన్ కార్యక్రమం చేపట్టడం జరిగినది ఈ కార్యక్రమం గాజువాక మార్కెట్ కనితి రోడ్ నుండి చేపట్టడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గాజువాక జీవీఎంసీ జోనల్ కమిషనర్ శేషాద్రి, 66వ వార్డు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ కార్పొరేటర్ మహమ్మద్ రఫీ,గాజువాక ఏఎంహెచ్పీ కిరణ్ కుమార్,ఎస్ ఎస్ కోటేశ్వరరావు,సానిటరీ ఇన్స్పెక్టర్ ఈశ్వర్ రావు,66 వార్డు తెలుగుదేశం పార్టీ మైనార్టీ నాయకులు అన్సర్ వల్లి,మోతి,మిశ్రా, సానిటరీ సూపర్వైజర్స్ లక్ష్మణరావు, రామారావు, శ్రీహరి, సచివాలయ సిబ్బంది, స్థానికులు,కూటమి నాయకులు పాల్గొన్నారు.

రైతుల సమక్షంలోనే రీసర్వే

జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ ఎస్.సేధు మాధవన్

బొండపల్లి /విజయనగరం, మే 23 (మనసులో మాట): రైతుల సమక్షంలోనే గ్రౌండ్ ట్రూతింగ్ నిర్వహించాలని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ ఎస్.సేధు మాధవన్ అధికారులను ఆదేశించారు. ముందుగా రైతులకు 19 నోటీసు ఇచ్చి, వారి ఈకెవైసి తీసుకున్న తరువాతే రీసర్వే ప్రక్రియను నిర్వహించాలని సూచించారు. ప్రక్రియను అత్యంత పారదర్శకంగా, పకడ్బంధీగా చేపట్టాలని స్పష్టం చేశారు. ఆయన శనివారం ఉదయం బొండపల్లి మండలం గొట్లాం గ్రామంలో నిర్వహిస్తున్న రీసర్వే ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గ్రౌండ్ ట్రూతింగ్‌ను పర్యవేక్షించారు. రైతులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. తప్పులు లేని, అత్యంత ఖచ్చితమైన వివరాలతో రికార్డులను రూపొందించేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. రీసర్వే ప్రక్రియకు సంపూర్ణంగా సహరించాలని ఆయన రైతులను కోరారు. ఈ పర్యటనలో ఏఎంసి వైస్ ఛైర్మన్ కోరాడ కృష్ణ, తాహసీల్దార్ డి.రాజేశ్వర్రావు, మండల సర్వేయర్ ఎ.చంద్రశేఖర్, రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పోలీసుశాఖకు తిరుమల మెడికవర్ హాస్పిటల్ వారిచే డ్రోన్ వితరణ

విజయనగరం (మనసులో మాట) జిల్లా ప్రతినిధి, మే 23 :జిల్లా ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణకు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవడం అత్యంత అవసరమని జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ తెలిపారు. స్థానిక తిరుమల మెడికవర్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డా.తిరుమల ప్రసాద్ సామాజిక బాధ్యతలో భాగంగా ముందుకు వచ్చి, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం కలిగిన డ్రోన్ ను శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ కు అందజేసారు. ఈ సందర్భంగా తిరుమల మెడికవర్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డా.తిరుమల ప్రసాద్ ను శాలువాతో సత్కరించి, పూల మొక్కను అందచేసారు. డ్రోన్ సహాయంతో అసాంఘిక కార్యక్రమాల కట్టడి, ముఖ్య ప్రాంతాలపై నిఘా, ట్రాఫిక్ పర్యవేక్షణ, ఆధ్యాత్మిక కార్యక్రమాల పర్యవేక్షణ, నేరాల నిరోధక చర్యలను మరింత సమర్థవంతంగా నిర్వహించవచ్చని తెలిపారు. ముఖ్యంగా పెద్ద ఎత్తున జరిగే సభలు, ఉత్సవాలు మరియు అత్యవసర పరిస్థితుల్లో డ్రోన్ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. సామాజిక బాధ్యతలో భాగంగా "తిరుమల మెడికవర్ హాస్పిటల్" వారిచే పోలీసు శాఖకు అందించిన ఈ సహకారం అభినందనీయమని కొనియాడారు. జిల్లా పోలీసు శాఖ తరపున కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సహకారం కొనసాగాలని ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు ఈ డ్రోన్ ఉపయోగపడుతుందని తెలిపారు. వితరణ చేసిన డ్రోన్ ను విజయనగరం 1వ పట్టణ పోలీసు స్టేషన్ సిఐ ఆర్.వి.ఆర్.కే.చౌదరికి అందచేశారు. నేర నియంత్రణ, ప్రజల భద్రత, రక్షణ, అసాంఘిక కార్యకలాపాల కట్టడిలో విస్తృతంగా వినియోగించాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, 1వ పట్టణ పోలీసు స్టేషన్ సిఐ ఆర్.వి.ఆర్.కే.చౌదరి, ఎస్సీ సిఐ ఎ.వి.లీలారావు, ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

87వ వార్డులో ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమం

గాజువాక (మనసులోమాట)మే 23: ఆపరేషన్ క్లీన్ స్వీప్ ప్రత్యేక పారిశుద్ధ్య పనులు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఇందులో భాగంగా గాజువాక నియోజకవర్గం 87వ వార్డు పరిధి లక్ష్మీపురంలో ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ వార్డ్ కార్పొరేటర్ బొండా జగన్నాథం (జగన్) పాల్గొని మార్కెట్ ఏరియా రోడ్లను జీవీఎంసీ సిబ్బందితో కలిసి శుభ్రం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే మనం ఆరోగ్యకరమైన జీవితం జీవించవచ్చని అందరూ ఫ్రైడే డ్రైడే, స్వర్ణాంధ్ర స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమాలను ఏ విధంగా పాటిస్తున్నారో అదేవిధంగా ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమాన్ని నిర్వహించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వార్డ్ అధ్యక్షులు విజయరామరాజు, సెక్రెటరీ బొట్టా ప్రకాష్, మాజీ హాస్పిటల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ బెల్లంకొండ రాజన్ రాజు, సిరసపల్లి బాబురావు,బొడ్డా ప్రకాష్, గండిమాన కనకరాజు, వెంకటరావు, తిరుమల నగర్ అసోసియేషన్ సిబ్బంది , శానిటరీ ఇన్స్పెక్టర్ అనిల్, జీవీఎంసీ శానిటేషన్ సిబ్బంది, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

కాంగండువా గ్రామానికి అంగన్వాడీ కేంద్రం మంజూరు చేయాలని గ్రామస్తుల విజ్ఞప్తి

హుకుంపేట మే 23 మనసులో మాట :- మండలం శోభకోట పంచాయతీ పరిధిలోని కాంగండువా గ్రామంలో కనీస సౌకర్యాలు లేక చిన్నారులు విద్యకు దూరమై గ్రామానికే పరిమితమవుతున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో మొత్తం 15 కుటుంబాలు, సుమారు 65 మంది జనాభా నివసిస్తుండగా, ఇప్పటివరకు అంగన్వాడీ కేంద్రం ఏర్పాటు కాలేదని తెలిపారు.ఈ గ్రామం హుకుంపేట కేంద్రానికి సుమారు 6 కిలోమీటర్ల దూరంలో ఉండగా, ప్రస్తుతం శోభకోట గ్రామంలోని ప్రధాన అంగన్వాడీ కేంద్రానికి వెళ్లాల్సి వస్తోందన్నారు. అక్కడికి వెళ్లాలంటే కొండ ప్రాంతం దిగాల్సి రావడం వల్ల చిన్నపిల్లలు, గర్భిణీలు, బాలింతలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. అంగన్వాడీ కిట్లు, పోషకాహారం కోసం తల్లిదండ్రులు దూర ప్రయాణం చేయాల్సి వస్తోందని పేర్కొన్నారు.అంగన్వాడీ సౌకర్యం లేక చిన్నారులు ప్రాథమిక విద్యకు దూరమై అక్షరాలు కూడా నేర్చుకోలేని పరిస్థితి ఏర్పడిందని గ్రామ పెద్దలు తెలిపారు. అధికారులు గ్రామ పరిస్థితిని పరిశీలించి తక్షణమే కాంగండువా గ్రామంలో అంగన్వాడీ కేంద్రం మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పేసా ఉపాధ్యక్షులు లకే మహేష్, పాడేరు పేసా డివిజన్ కమిటీ సభ్యులు బద్నాయిని సింహాచలం, బి. అప్పన్న, గ్రామ పెద్ద వి. చిట్టిబాబు, గా. వెంకట్, గా. మోహన్, గా. రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

రైతులు తమ సమస్యలపై సంఘటితం కావాలి:వి కృష్ణయ్య

మునగపాక, మే 23, మనసులో మాట: రైతులు తమ సమస్యలను పరిష్కరించుకునేందుకు సంఘటితం కావాలని ఏపీ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్ష, ఉపాధ్యక్షులు వీ కృష్ణయ్య, ముర్రాపు సూర్యనారాయణ పిలుపునిచ్చారు. ఈ మేరకు ఏపీ రైతు సంఘం జిల్లా 9వ మహాసభలు శనివారం స్థానిక సంఘ జిల్లా పూర్వ అధ్యక్షులు కీర్తిశేషులు బాలకృష్ణ నగర్ లోని రాధాకృష్ణ ఫంక్షన్ హాల్‌లో ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. ముందుగా జిల్లా వ్యాప్తంగా విచ్చేసిన రైతు సంఘాల ప్రతినిధులు,రైతులు ర్యాలీగా బయలుదేరి మార్కెట్ ప్రాంగణంలో గల మాజీ ఎమ్మెల్యే, రైతు నాయకులు కీర్తిశేషులు పివి రమణ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. సభా ప్రాంగణంలో సీనియర్ రైతు నాయకులు సాపిరెడ్డి నారాయణమూర్తి పతాకావిష్కరణ చేయగా సభలో కీర్తిశేషులు పివి రమణ, ఏ. బాలకృష్ణ, పి. జగన్నాథం చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో వారు మాట్లాడుతూ జిల్లాలో రైతుల పరిస్థితి నానాటికి దిగజారుతోందన్నారు. అభివృద్ధి పేరుతో ప్రభుత్వాలు రైతుల నుండి కారు చౌకగా భూములు లాక్కునేందుకు రంగం సిద్ధం చేస్తున్నారన్నారు. దేశంలో ప్రకృతి విపత్తులు ఎన్ని వచ్చినా యావత్ కుటుంబంతో కలిసి రేయింబవళ్లు శ్రమించి రైతు వ్యవసాయం పండిస్తున్నారు అన్నారు. కానీ పండించిన పంటలకు గిట్టుబాటు లేక నష్టాన్ని చవి చూడవలసిన పరిస్థితి దాపురించిందన్నారు. రైతులతో అవసరం ఉన్న పత్తి, ధాన్యం, ఎరువుల మిల్లుల యజమానులు లాభసాటిగా ఉన్నా రైతుల మాత్రం తమ పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తపరిచారు. కాంప్లెక్స్ ఎరువులు రేట్లు తగ్గించి 50% సబ్సిడీ ఇవ్వడంతో పాటుగా యూరియా రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని, జిల్లాలోని నాలుగు సుగర్ ఫ్యాక్టరీలను ఆధునికరించడంతో పాటుగా రైతుల బకాయిలను చెల్లించాలని, విశాఖ డైరీ అవినీతి అక్రమాలపై ప్రభుత్వం నియమించిన కమిటీ నివేదిక బహిర్గతం చేయాలని సభలో తీర్మానించారు.కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఎం అప్పలరాజు కోశాధికారి గండి నాయన బాబు, సహాయ కార్యదర్శి ఎస్వీ నాయుడు, ఉపాధ్యక్షులు సాపిరెడ్డి నారాయణమూర్తి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వెంకన్న, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎస్ బ్రహ్మాజీ, సహాయ కార్యదర్శి కాండ్రేగుల రామ సదాశివరావు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఆలమహేశ్వరరావు, రైతు నాయకులు జి దేవుడు నాయుడు, కాండ్రేగుల రామసూరి అప్పారావు, టెక్కలి జగ్గప్పారావు, పెంటకోట సత్యనారాయణ, కూండ్రపు సోమ నాయుడు, బుద్ధ రంగారావు, పెంటకోట శ్రీనివాసరావు, రామ్ కుమార్ ప్రజానాట్యమండలి కళాకారులు ఎస్ కన్ను మ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

నేర నియంత్రణకు అందరూ సహకరించాలి ..

డి.ఎస్.పి.ఎస్ రాఘవులు..

చీపురుపల్లి మే 23 సమాజంలో జరుగుతున్న నేరాలను నియంత్రించడానికి ప్రతి ఒక్క పౌరుడు సహకరించాలని చీపురుపల్లి డిఎస్పి ఎస్ రాఘవులు కోరారు. జిల్లా ఎస్పీ ఆర్ దామోదర్ ఆదేశాల మేరకు గంజాయి నిర్మూలన, నేర నియంత్రణ, లక్ష్యంగా 'కార్డన్ అండ్ సెర్చ్ చీపురుపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ జి శంకర్రావు సారాధ్యంలో కార్యక్రమాన్ని శనివారం నాడు చీపురుపల్లి పట్టణ పరిధిలోని మెట్ట కాలనీలో నిర్వహించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల భద్రత రక్షణ నేరాల నియంత్రణ గంజాయి నిర్మూలన అనుమానిత వ్యక్తులపై సమాచారం అసంఘిక కార్యక్రమాలను అరికట్టడమే లక్ష్యంగా కార్బన్ చర్చి కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అన్నారు. గరివిడి ఎస్ఐ బుడుమూరు లోకేశ్వరరావు , చీపురుపల్లి ఇన్చార్జి ఎస్ఐ లోకేష్ లతోపాటు సర్కిల్ పరిధిలో 40 మంది పోలీస్ సిబ్బందితో 8 బృందాలుగా ఏర్పడి మెట్ట కాలనీలో పరిశోధన జరిపమన్నారు. మెట్ట కాలనీలో సుమారు 500 ఇండ్లలోను, బహిరంగ ప్రదేశాల్లో ఆకస్మికంగా సోదాలు నిర్వహించి, అపరిచిత వ్యక్తుల వివరాలు సేకరించి, వారి వ్రేలి ముద్రలను ఎం.ఎస్.సి.డి. పరికరాలతో తనిఖీలు చేయడం జరిగిందన్నారు. అదే విధంగా వాహనాల రికార్డులను పరిశీలించి, రికార్డులు సక్రమంగాలేని వాహనాలను తదుపరి చర్యల నిమిత్తం పోలీసు స్టేషనుకు తరలించి, అనుమానిత వ్యక్తులు పారిపోయేందుకు అవకాశం ఉన్న మార్గాలను ముందుగా గుర్తించి, ఆయా మార్గాలను పోలీసు బృందాలతో ముందుగానే దిగ్బంధనం జరిపామన్నారు. రాబోయే రోజుల్లో "ఆపరేషన్ వజ్రప్రహార్"లో భాగంగా ఇదే తరహాలో చీపురుపల్లి సబ్ డివిజనల్ పరిధి ప్రాంతాలలో తరుచూ "కార్డన్ అండ్ సెర్చ్" ఆపరేషన్స్ ఆకస్మికంగా చేపడతామని ఈ సందర్భంగా వివరించారు. చీపురుపల్లి సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ ఎస్. రాఘవులు ఆపరేషన్లో పాల్గొన్న పోలీసు అధికారులు, సిబ్బంది తో కలిసి "కార్డన్ అండ్ సెర్చ్" ఉద్దేశ్యాన్ని, ఈ ఆపరేషన్ లో అధికారులు, సిబ్బంది నిర్వర్తించాల్సిన విధులు, తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలను వివరించి, ప్రజలెవ్వరితో దురుసుగా వ్యవహరించవద్దని దిశా నిర్దేశం చేసారు. కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషనులో ఎటువంటి నిషేధిత వస్తువులు, గంజాయి, నాటుసారావంటివి లభ్యం కాలేదన్నారు. మెట్ట కాలనీ లోని సస్పెక్ట్ షీట్ ఉన్న వ్యక్తులతో మాట్లాడి, వారి కదలికలపై నిత్యం నిఘా ఉంటుందని వివరించారు. అదేవిధముగా ఎవరూ కూడా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడవద్దని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, సైబర్ నేరాలు, రహదారి భద్రత, మహిళల రక్షణ చట్టాలపై గ్రామస్థులకు అవగాహన చేపట్టి, గంజాయి గురించి ఏదైనా సమాచారం తెలిస్తే వెంటనే 1972కు గాని, డయల్ 100/112కు గాని, స్థానిక పోలీసు స్టేషన్ కు గాని సమాచారం అందించాలని ప్రజలను కోరారు. అనంతరం అక్కడ ఉన్న యువత, ప్రజలతో యాంటి డ్రగ్స్ పై ప్రతిజ్ఞ చేయించి, గంజాయి వలన కలిగే దుష్ప్రభావాలను వివరించి ఎవరు కూడా గంజాయి జోలికి వెళ్ళకుండా ఉండాలని కోరారు.

కోనాడ పంచాయతీలో పర్యటించిన మాధమ్మ బృందం

నెల్లిమర్ల, మే 23: మనసులో మాట న్యూస్; నెల్లిమర్ల నియోజకవర్గ శాసనసభ్యురాలు లోకం నాగమాధవి ఆదేశాల మేరకు, శనివారం 'మాధమ్మ బృందం' కోనాడ పంచాయతీలో క్షేత్రస్థాయిలో పర్యటించింది. ఈ పర్యటనలో భాగంగా బృంద సభ్యులు జనసేన నాయకులు, కొవ్వాడ అగ్రహారం మాజీ సర్పంచి, జనసేన పార్టీ ముఖ్య నాయకులు కోట్ల రఘు నేతృత్వంలో ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న శ్రామికులను కలుసుకుని, వారి యోగక్షేమాలను ఆరా తీశారు.పంచాయతీ పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను, స్థానిక సమస్యలను బృంద సభ్యులు అడిగి తెలుసుకున్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించడమే తమ బాధ్యత అని, ఈ సమస్యలన్నింటినీ ఎమ్మెల్యే లోకం నాగమాధవి దృష్టికి తీసుకువెళ్లి, త్వరితగతిన పరిష్కారమయ్యేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కేవలం ప్రజలతోనే కాకుండా, కోనాడ పంచాయతీ స్పెషల్ ఆఫీసర్‌తో మాధమ్మ బృందం మాట్లాడనుంది. పంచాయతీలో నెలకొన్న మౌలిక వసతుల లోపాలు మరియు ఇతర సమస్యలపై స్పెషల్ ఆఫీసర్‌తో చర్చిస్తారు. ఈ సమస్యల పరిష్కారానికి అధికారుల సహకారం తీసుకోవాలని, ప్రజలకు మెరుగైన పాలన అందించే దిశగా అడుగులు వేస్తామని బృంద సభ్యులు స్పష్టం చేశారు.ఈ పర్యటనలో నాయకులు బాల అప్పలరాజు, గుడివాడ జమరాజు, పిన్నింటి కుమార్, పి గణేష్ పాల్గొన్నారు.

కనక మహాలక్ష్మి అమ్మవారికి తులసి దళ్ళార్చన పూజ

విశాఖ సిటీ..మే23(మనసులో మాట)
విశాఖ బురుజుపేట శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంహో శనివారం తులసి దళ్ళార్చన పూజ ఘనంగా నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో అయిదుగురు ఉభయదాతలు,దేవస్థానం అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాలకు ఆకర్షితులై ఎంవిఆర్‌ను కలసిన విజయనగరం జిల్లా నేతలు

అనకాపల్లి రూరల్ మే 23 (మనసులో మాట): ప్రముఖ సామాజిక సేవకులు, పారిశ్రామికవేత్త, బీజేపీ ముఖ్య నాయకులు ముత్యాల వెంకటేశ్వరరావు (ఎం వి ఆర్) అందిస్తున్న నిరంతర సేవా కార్యక్రమాలకు ఆకర్షితులై, విజయన గరం జిల్లా చీపురుపల్లికు చెందిన ప్రముఖ నేతలు ఆయనను శనివారం నాడు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. సమాజ హితం కోసం ఎం వి ఆర్ చేస్తున్న సేవా కార్యక్రమాల గురించి విన్న విజయనగరం జిల్లా వైస్ ప్రెసిడెంట్ బెల్లాన త్రినాథరావు, ప్రముఖ నాయకులు సంజయ్ లు ప్రత్యేకంగా ఆయనను కలిసేందుకు వచ్చారు. ఈ సందర్భంగా ఎం వి ఆర్ కోట్లాది రూపాయలు తన సొంత నిధులతో సేవా దృక్పథాన్ని, నిరంతర ప్రజా సేవలను వారు అభినందించారు.ఈ భేటీలో భాగంగా బెల్లాన త్రినాథరావు, సంజయ్‌లు ముత్యాల వెంకటేశ్వర రావు (ఎం వి ఆర్) ను తన కార్యాలయంలో పూలమాలవేసి, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ మర్యాదపూర్వక సమావేశంలో పలువురు ముఖ్య నాయకులు, అనుచరులతో పాటు ఎం వి ఆర్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం...

ఇద్దరు మృతి ఆరుగురుకు తీవ్ర గాయాలు

కశింకోట, మనసులో మాట : దైవ దర్శనం చేసుకొని తిరిగి తమ గమ్యస్థానానికి కేవలం 15, 20 నిమిషాల్లో చేరుకుంటారు ఆ సమయంలో డైవర్ చేసిన తప్పిదం వలన రెండు ప్రాణాలు బలయ్యాయి. ఆరుగురు తీవ్ర గాయాల పాలయ్యారు. అందులో ఇద్దరు పరిస్థితి చాలా విషమంగా ఉంది. ఈ నేపథ్యంలో ఈ రోడ్డు ప్రమాదం కోసం కశింకోట ఎస్సై లక్ష్మణరావు మాట్లాడుతూ మునగపాక మండలం అరబు పాలెం, మూలపేట గ్రామానికి చెందిన బంధువులుభద్రాచలం మహీంద్రా టెక్ వాహనంలో వెళ్లారు. తిరిగి వస్తున్న సమయంలో శనివారం తెల్లవారుజామున ఉగ్గినపాలెం జాతీయ రహదారి వద్దకు చేరుకునే సమయంలోనే డ్రైవరు నిద్రమత్తుకు గురి కావడం గమనించిన వ్యాన్ లోని వారు కొంత సమయం పక్కకి తీసి తర్వాత వెళ్దామని చెప్పినా సరే డ్రైవరు లేదు నాకు నిద్ర రాలేదు అంటూ పార్కింగ్ చేసిన ఉన్న లారీను ఢీకొట్టడంతో మహీంద్రా టెక్ వాహనంలో ఉన్న ఆదారి కూర్మా రావు(42), జ్యోతి (31) అక్కడికక్కడే మృతి చెందారు. ప్రమాదంలో ఆరుగురు గాయపడగ చికిత్స నిమిత్తం ఎన్టీఆర్ ఆసుపత్రికి తరలించారు. వీరిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. ఆరుగురు మెరుగైన వైద్యం కోసం ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్లడం జరిగిందన్నారు. కేసును దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

జూలై 15 నుంచి శ్రీ వారాహి అమ్మవారి మహోత్సవాలు

పోస్టర్ను ఆవిష్కరించిన పల్లా శ్రీనివాసరావు

గాజువాక (మనసులోమాట)మే 23 :వడ్లపూడి ప్రాంతంలో లోక కళ్యాణార్థం వెంకటేశ్వర వైదిక సంస్థావనం వారి నిర్వహణలో జులై 15వ తేదీ నుంచి 24వ తేదీ వరకు శ్రీ వారాహి అమ్మవారి నవరాత్రి మహోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. రాష్ట్ర టిడిపి అధ్యక్షులు గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు చేతులు మీదుగా పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ గాజువాక ప్రాంతంలో వారాహి అమ్మవారి మహోత్సవాలు నిర్వహించడం శుభ పరిణామం అని అన్నారు. అనంతరం శ్రీ వెంకట హరీష్ శర్మ మాట్లాడుతూ గత ఏడాది వడ్లపూడి ప్రాంతంలో శ్రీ వారాహి అమ్మవారు మహోత్సవాలు ఘనంగా నిర్వహించామని, ప్రముఖులు,భక్తులు మాకు ఎంతగానో సహకరించారని అన్నారు.ఈ ఏడాది కూడా వడ్లపూడిలో జులై 15వ తేదీ నుంచి అమ్మవారి మహోత్సవాలు ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. ప్రతిరోజు ప్రత్యేక పూజలు, హోమాలు పీఠాధిపతులు,స్వామీజీలు పాల్గొంటారని తెలిపారు. భక్తులందరూ మహోత్సవాల్లో పాల్గొని అమ్మవారి ప్రసాదాలు స్వీకరించాలని తెలిపారు.

లోకేశ్ ప్రజాశక్తి ఫౌండేషన్ కార్యాలయానికి గ్రీన్ సిగ్నల్

– అధ్యక్షులు చదరం తులసిరామ్

గాజువాక (మనసులోమాట)మే 23:యువనేత నారా లోకేష్ అభిమానంతో పాదయాత్రలో ప్రారంభించిన లోకేష్ ప్రజాశక్తి ఫౌండేషన్ రాష్ట్రవ్యాప్తంగా పలు సేవా కార్యక్రమాలు తో ప్రజాధరణ పొందడంతో తెలుగుదేశం పార్టీ గర్వించేలా చేస్తున్న సేవల్ని తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రజలు అభినందించారు అలాగే నేడు లోకేష్ పేషీ నుంచి లోకేష్ ప్రజాశక్తి ఫౌండేషన్ కార్యాలయానికి అనుమతి రావడంతో మహానాడు షెడ్యూల్ అనంతరం లోకేష్ ప్రజాశక్తి ఫౌండేషన్ కార్యాలయం ప్రారంభిస్తామని ముందుగా విశాఖపట్నం, అన్నవరం, విజయవాడ లో తెది ఖరారు చేస్తామని అన్నారు.విశాఖపట్నం మెయిన్ బ్రాంచ్ గా నడిపిస్తామని గాజువాక శాసనసభ్యులు రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు సూచనలతో ముందుకు వెళ్తామని అధ్యక్షులు చదరం తులసిరామ్ తెలిపారు.

అనకాపల్లిలో ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమం

చీపిరిలు పట్టిన అనకాపల్లి జోనల్ ఇంచార్జి కమిషనర్ డాక్టర్ లక్ష్మి తులసీ, కూటమి నేతలు

అనకాపల్లి ప్రతినిధి, మే23 (మనసులో మాట): అనకాపల్లి పట్టణం లోని 83 వ డివిజన్ పరిధి లోగల వేల్పులవీధి, పార్క్ సెంటర్ ప్రాంతాలలో శనివారం ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమం నిర్వహించారు.పరిశుభ్రత లక్ష్యంగా నేటి నుంచి జూన్ 20 వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, డిప్యుటీ సిఎం కొణిదెల పవన్ కళ్యాణ్‌ల పిలుపు మేరకు మాజీ మంత్రి అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ, ఆంధ్రప్ర దేశ్ రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ చైర్మన్, మాజీ శాసనసభ్యులు, అనకాపల్లి నియోజ వర్గం, టీడీపీ ఇంచార్జ్ పీలా గోవింద సత్యనారాయణల ఆదేశాలతో అనకాపల్లి జీవీఎంసీ జోనల్ 7 కార్యాలయం పరిధిలో ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమం నిర్వహించారు. అనకాపల్లి జీవీఎంసీ ఇంచార్జీ జోనల్ కమిషనర్ డాక్టర్ లక్ష్మి తులసి, 83వ డివిజన్ కూటమి పార్టీ ఇంచార్జ్‌లు బొద్దపు ప్రసాద్, మంగ ఈశ్వర్ తదితరులు ఆ ప్రాంత రోడ్లు చీపిరి పట్టి శుభ్రపరిచారు. అనంతరం జీవీఎంసీ జోనల్ ఇంచార్జ్ కమిషనర్ లక్ష్మీ తులసి మాట్లాడుతూ పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ముఖ్యమంత్రి సూచనల మేరకు జిల్లాలో అధికారులు అందరూ కూడా కృషి చేస్తున్నారని తెలిపారు. రోడ్లు, డ్రైన్లు, ప్రజా ప్రదేశాలు చెత్త రహితం గా ఉండేలా ప్రత్యేక చర్యలు చేపడుతు న్నామని వెల్లడించారు. ఆపరేషన్ క్లీన్ స్వీప్, స్వర్ణఆంధ్ర–స్వచ్ఛఆంధ్ర కార్యక్రమాలలో భాగంగా నెల రోజులపాటు ప్రత్యేక ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. అధికారుల నుంచి పారిశుద్ధ్య కార్మికుల వరకు అందరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో 83వ డివిజన్ కూటమి పార్టీ నాయకులు వాకాడ బాబు, గొర్లి శేఖర్, కుసుమ, కొణతాల గణేష్, ఎస్. భానుచందర్ (అఖి), షేక్ రియాజ్, దొండా నాగు, వేల్పులవీధి ప్రాంత పెద్దలు, అనకాపల్లి జీవీఎంసీ శానిటరీ ఇన్స్పెక్టర్ రవికుమార్, 83వ డివిజన్ జీవీఎంసీ శానిటరీ ఇన్స్పెక్టర్ మాడుగుల అప్పారావు, సచివాలయం కార్యవర్గ సెక్రటరీలు, ఆర్.పిలు, ఆశ వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శిగా బొత్స జగదీష్ నియామకం

నూతనంగా నియమితులైన వారికి కెఎన్నార్ ఆధ్వర్యంలో నియామక పత్రాల అందజేత

గాజువాక (మనసులోమాట)మే 23

విశాఖ జిల్లాలో భాజపా ఓబీసీ మోర్చాను బలోపేతం చేసే దశలో గాజువాక నుంచి పలువురుకి పదవులు దక్కాయి.ఈ మేరకు గాజువాక భాజపా కార్యాలయంలో రాష్ట్ర మీడియా ప్యానలిస్ట్,నియోజకవర్గ కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు రోనశికి విజయ చంద్రుడు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.జిల్లా కార్యదర్శిగా బొత్స జగదీశ్, నియోజకవర్గ లీగల్ సెల్ ఇంచార్జిగా పతివాడ జయకృష్ణ లను నియమిస్తూ నియామక పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా విజయ చంద్రుడు కేఎన్ఆర్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీకి ఓబీసీలు మూల స్తంభాలని అన్నారు.పార్టీని బలోపేతం చేయడంలో ఓబీసీలు కీలక పాత్ర పోషించాలని అందుకోసమే జిల్లాలో సమర్థులకు గుర్తించి పదవులు కల్పిస్తున్నట్లు తెలిపారు. గాజువాకలో కెఎన్నార్ సారధ్యంలో అన్ని విభాగాల సమర్థవంతంగా పనిచేస్తున్నామని కితాబిచ్చారు. ఓబీసీకి అండగా నిలుస్తోన్న భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్,రాష్ట్ర ఓబీసీ మోర్చా అధ్యక్షుడు రొంగలి గోపి శ్రీనివాస్, జిల్లా బీజేపీ అధ్యక్షు డు పరశురామరాజులకు కృతజ్ఞతలు తెలియజేసారు. అనంతరం ఇటీవల రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలిగా నియమితులైన ఈగలపాటి యువశ్రీతో పాటు నూతనంగా నియమితులైన వారిని ఘనంగా సన్మానించారు. కార్యాల యంలో కొత్త గాజువాక మండల అధ్యక్షులు ఒమ్మి రంగ నాయకులు,ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి కొల్లి మనోహర్,పేర్ల సత్యారావు, లోకేష్,రామస్వామి,రామునాయుడు,రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

చైన్ దొంగతనం కేసులో నిందితులు అరెస్ట్

శృంగవరపుకోట, మే 23:(మనసులో మాట) కొత్తవలస మండలం, తాడివాణిపాలెం వద్ద, గడుపు భవాని 17. 5. 2026 సాయంత్రం తన కుమారుడు చికిత్స నిమిత్తం ఫిర్యాది, ఆమె భర్త, ఆమె కుమారుడు కలసి ఒక మోటార్ సైకిల్ పై పెందుర్తి వెళ్లి వస్తుండగా, సాయంత్రం 6:30 నుండి 7.00 గంటల మధ్యలో తాడివానిపాలెం వద్ద ఉన్న వెయిట్ కాట వద్ద చేరుసరికి ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు నలుపు రంగులో ఉన్న మోటార్ సైకిల్ వెనుక కూర్చున్న వ్యక్తి ఫిర్యాది మెడలో ఉన్న పావు తక్కువ రెండు తులాల బంగారు పుస్తెల తాడు పట్టుకొని తెంపుటకు ప్రయత్నిస్తుండగా, వెంటనే ఫిర్యాది అడ్డుకోవడానికి ప్రయత్నించగా, సదరు మోటార్ సైకిల్ వెనకాల కూర్చున్న ఒక వ్యక్తి కత్తి తీసి నువ్వు వదలకపోతే చంపేస్తానని బెదిరించి, భయపెట్టి తన మెడలో ఉన్న పుస్తెల తాడు తెంపుకొని అక్కడ నుండి స్పీడుగా వెళ్లిపోయినట్లు ఫిర్యాదు చేయగా కొత్తవలస పోలీస్ స్టేషన్ వారు కేసు నమోదు చేయడమైనది.దర్యాప్తు చేస్తున్న సమయంలో కొత్తవలస పోలీస్ వారికి రాబడిన ఖచ్చితమైన సమాచారం మేరకు ఈ దినం పై ముగ్గురు వ్యక్తులను స్వాధీనంలోకి తీసుకొని, అరెస్ట్ చేసి వారి వద్ద నుండి బైక్, ఆటో మరియు దొంగిలించబడిన పావు తక్కువ రెండు తులాల బంగారు పుస్తెల తాడును సీజ్ చేయడమైనది. మొదటి ఇద్దరు ముద్దాయిలు అయినా పటాన్ సలీం, మచ్చ వెంకటేష్ 3వ ముద్దాయి అయిన బుల్లిపల్లి కిరణ్ కుమార్ ఆశ్రయమిచ్చి, నేరానికి ప్రేరేపించి, నేరానికి సహకరించినాడు.పై నేరస్తులను జ్యుడీషియల్ రిమాండ్ నిమిత్తం ఈరోజు కోర్టు ముందు హాజరు పరిచిచున్నాము. ఈ పత్రిక సమావేశంలో కొత్తవలస సీఐ టి వి విజయ్ కుమార్ మరియు ఎస్ ఐ జోగారావు మరియు సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్తవలస మండలంలో ప్రతి వాణిజ్యదారు లు మరియు గృహ నిర్వాహకులు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని కోరడమైనది మరియు ఎవరైనా విహారయాత్రలకు కానీ ఏదైనా పని నిమిత్తం కానీ ఇంటిని లాక్ చేసి వెళ్లే క్రమంలో కొత్తవలస పోలీస్ స్టేషన్లో తెలియపరచవలసినదిగా ఈ సందర్భంగా కోరడమైనది.

ఎల్.కోట క్యాంప్ కార్యాలయంలో 'ప్రజాదర్బార్'

ప్రజా సమస్యలపై వినతులు స్వీకరించిన ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి శృంగవరపుకోట మే, 23(మనసులో మాట): ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించి, వారికి మెరుగైన పాలన అందించడమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ఎస్.కోట శాసనసభ్యురాలు కోళ్ల లలితకుమారి పేర్కొన్నా రు. ఎల్.కోట పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శనివారం నియోజకవర్గ స్థాయి ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని వివిధ గ్రామాలనుండి తరలివచ్చిన ప్రజల నుంచి ఆమె స్వయంగా అర్జీలను స్వీకరించి, వారి సమస్యల ను అడిగి తెలుసుకున్నారు. ఈ ప్రజాదర్బార్ కార్యక్రమానికి నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజల నుండి విశేష స్పందన లభించింది. ప్రజా సమస్యల పరిష్కార వేదికగా సాగిన ఈ కార్యక్రమంలో మొత్తం 137

వినతులు వచ్చాయి. వీటిలో అత్యధికంగా వృద్ధాప్య, వితంతు, వికలాంగుల పింఛన్లకు సంబంధించి 127 అర్జీలు రాగా, నూతన ఇళ్ల స్థలాల మంజూ రు కోసం 4 వినతులు, నియోజకవర్గంలో విద్యుత్ సమస్యలు మరియు లో-వోల్టేజీ ఇబ్బందులను పరిష్కరించాలని కోరుతూ 4 అర్జీలు అందాయి. వీటితో పాటు ఇతర ప్రజా సమస్యలపై మరో రెండు వినతులు వచ్చాయి.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి గారు మాట్లాడుతూ.. ప్రజాదర్బార్‌లో అందిన ప్రతి ఒక్క అర్జీని క్షుణ్ణంగా పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. అర్జీ దారులకు ఎటువంటి అన్యాయం జరగకుండా, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూస్తామన్నారు. ముఖ్యంగా పింఛన్లు, ఇళ్ల స్థలాల అర్జీలపై ప్రత్యేక శ్రద్ధ వహించి, సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రజా సంక్షేమమే పరమావధిగా ఎస్.కోట నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని ఈ సందర్భంగా ఆమె పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కూటమి కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

కూటమి పాలనలోనే సాగునీటి కాలువలకు మహర్దశ

అనకాపల్లి ఆవకాలవ చైర్మన్ ఆడారి ఆనంద సన్యాసినాయుడు

మునగపాక, మే 23, మనసులో మాట : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుండి సాగునీటి రంగానికి అత్యధిక నిధులు కేటాయించి రైతుల ప్రయోజనం కోసం ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తుందని అనకాపల్లి ఆవకాలవ చైర్మన్ ఆడారి ఆనంద సన్యాసినాయుడు అన్నారు. అనకాపల్లి ఆవకాలవ జంగిల్ క్లియరెన్స్, పూడికతీత పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సన్యాసినాయుడు మాట్లాడుతూ ఇప్పటికే చాలావరకు సాగునీటి కాలువలకు పూడిక తీత పనులు పూర్తి కావచ్చు అని,

రాబోవు వర్షాకాలం లో సాగునీటి ప్రవాహానికి ఆటంకం లేకుండా పంట పొలాలకు పుష్కలంగా నీరు అందించే విధంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి మాజీ ఉపాధ్యక్షుడు ఆడారి జనార్దన్ రావు పాల్గొన్నారు.

అసంక్రమిత వ్యాధిగ్రస్తులకు మెరుగైన వైద్య సేవలందించాలి : డిఎంహెచ్ఓ డా. భాస్కరరావు

పార్వతీపురం మనసులో మాట,మే23 : అసంక్రమిత వ్యాధిగ్రస్తుల ఆరోగ్యమే ధ్యేయంగా వైద్య సేవలందించాలని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. భాస్కరరావు సూచించారు. ఎన్.సి.డి ప్రోగ్రాంకు చెందిన వైద్యాధికారులు, సిబ్బందితో శనివారం వైద్యారోగ్యశాఖ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ఎన్.సి.డి ప్రోగ్రాంలో ఉన్న వివిధ కార్యక్రమాలకు సంబంధించి ఏ మేరకు వైద్య సేవలు అందిస్తున్నారు, నివేదికల వివరాలపై ఆ యా సిబ్బందిని ఆరా తీశారు. ఎన్.సి.డి క్లినిక్ లలో సంబంధిత వైద్య సేవలపై ప్రత్యేక దృష్టి సారించి, రికార్డులు, నివేదికలు పక్కగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్.సి.డి పిఓ డా. జగన్ మోహనరావు, డిఐఓ డా వై. విజయ్ మోహన్, ఎన్.సి.డి డిఈఓ తాజ్ తదితరులు ఉన్నారు.

పోగొట్టుకున్న మొబైల్‌ను తిరిగి పొందిన బాధితుడు

సీఇఐఆర్ పోర్టల్ ద్వారా అద్భుతమైన ఫలిత భోగాపురం సిఐ కె. దుర్గాప్రసాద్

నెల్లిమర్ల,మే 23: మనసులో మాట న్యూస్; సాంకేతిక పరిజ్ఞానం సాయంతో పోలీసులు సామాన్యులకు భరోసా కల్పిస్తున్నారు. తాజాగా, సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్‌ను సమర్థవంతంగా

వినియోగించుకుని, పోగొట్టుకున్న మొబైల్ ఫోన్‌ను పోలీసులు ట్రేస్ చేసి యజమానికి అప్పగించారు.ఎల్‌అండ్టి ఎయిర్‌పోర్ట్ కంపెనీలో పనిచేస్తున్న పర్వత్ సింగ్ అనే కార్మికుడు తన మొబైల్ ఫోన్‌ను పోగొట్టుకున్నారు. ఫోన్ కోసం ఎంతో వెతికినా ఫలితం లేకపోవడంతో, ఆయన ఆందోళన చెందారు. ఆయన వెంటనే CEIR పోర్టల్‌లో తన ఫోన్ పోయినట్లు ఫిర్యాదు నమోదు చేశారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదును స్వీకరించిన సిఐ కూన దుర్గా ప్రసాద్ CEIR పోర్టల్ లోని అధునాతన ట్రాకింగ్ సిస్టమ్ సాయంతో ఆ ఫోన్ యొక్క లొకేషన్‌ను గుర్తించారు. సాంకేతిక ఆధారాలను విశ్లేషించి, నిశితంగా పరిశోధన చేసిన పోలీసులు, ఎట్టకేలకు సదరు మొబైల్‌ను స్వాధీనం చేసుకున్నారు.పోలీసుల కృషి ఫలితంగా రికవరీ అయిన మొబైల్ ఫోన్‌ను సీఐ దుర్గా ప్రసాద్ బాధితుడు పర్వత్ సింగ్‌కు స్వయంగా అందజేశారు. తన ఫోన్ తిరిగి రావడంతో బాధితుడు ఎంతో ఆనందం వ్యక్తం చేస్తూ, పోలీసులకు మరియు ఆధునిక సాంకేతికతకు ధన్యవాదాలు తెలిపారు.

పెద్ద మనసు చాటుకున్న ఎం.ఎల్.ఆర్ కన్స్ట్రక్షన్స్ అధినేత లక్ష్మణరావు

తన కారు డ్రైవర్ తల్లికి రూ. 50 వేలు ఆర్థిక సాయం

నెల్లిమర్ల, మే 23, మనసులో మాట: మండలంలోని మొయిద గ్రామానికి చెందిన ఎం. ఎల్. ఆర్ కన్స్ట్రక్షన్స్ అధినేత మొయిద లక్ష్మణరావు పెద్ద మనసు చాటుకున్నారు. తన గ్రామ పరిధిలోని మదుర గ్రామం మొయిద నారాయణపట్నం గ్రామానికి చెందిన మజ్జి లక్ష్మి (47) గుండె సమస్యతో బాధపడుతూ విశాఖపట్నంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విషయాన్ని తెలుసుకుని ఆమె వైద్య ఖర్చులకోసం 50వేల రూపాయలు ఆర్థిక సాయం చేశారు. ఈ మొత్తాన్ని ఆమె కుమారుడు మజ్జి శశికి శనివారం అందజేశారు. అలాగే ఆసుపత్రికి చేరుకొని వైద్యులతో మాట్లాడారు. లక్ష్మికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు. లక్ష్మి కుమారుడు శశి లక్ష్మణరావు వద్ద కారు డ్రైవర్ గా గత కొంతకాలంగా విధులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా లక్ష్మణరావు మాట్లాడుతూ ఈ సందర్భంగా తన డ్రైవర్ కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటానని హామీ ఇచ్చారు.

నిషేధిత కలుపు మందును అమ్మకాలు నిలిపివేయాలి :ఏవో సౌజన్య

ఎస్ .రాయవరం, మే23,(మనసులో మాట):ప్రభుత్వం నిషేధించిన కలుపు మందులు అమ్మకాలు నిలిపివేయాలని మండల వ్యవసాయ అధికారిని డి. సౌజన్య ఆదేశించారు. శనివారం మండలంలోని అడ్డు రోడ్డు జంక్షన్ లోని గల శ్రీనివాస సీడ్స్ ఫెర్టిలైజర్స్ దుకాణంలో తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా పురుగుమందులను పరిశీలించి కలుపు మందుల గురించి ఆరా తీశారు నిషేధించిన పారాక్ట్ డైక్లోరైడ్ 24%ఎస్ ఎల్ అనే గడ్డి మందు రైతులు ఎవరు వినియోగించవద్దని సూచించారు. ఈ

దుకాణంలో ఉన్న సుమారు 20 లీటర్ల ఈ మందును గుర్తించి తక్షణము వీటిని అమ్మకాలు చేయవద్దని నోటీసులు ఇవ్వడం జరిగింది. మిగతా దుకాణాలు కూడా తనిఖీ చేసి వీటిని అమ్మకాలు చేయకుండా చేస్తామని తెలిపారు. ఈ మందు వల్ల అనేక ప్రమాదాలు జరిగాయని గుర్తించడం వల్లనే ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఏవో వెల్లడించారు.

జనసేన పార్టీ బలోపేతానికి కార్యకర్తలు నాయకులు కృషి చేయాలి ఎమ్మెల్యే సుందరపు

అచ్యుతాపురం మే 23 మనసులో మాట.:అనకాపల్లి జిల్లా యలమంచిలి నియోజవర్గం..అచ్యుతాపురం.కేంద్రమైన.. ఎస్ కే ఆర్..ఫంక్షన్ కళ్యాణ మండపంలో గల జనసేన కార్యకర్తలు,నాయకులతో శుక్రవారం ప్రత్యేక సమావేశం నిర్వహించిన యలమంచిలి నియోజకవర్గ ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ,కూటమి నియమము ప్రకారం మిగతా రెండు పార్టీలతో కలిసి పనిచేయాలన్నారు.గ్రామ గ్రామానా ఈ రెండున్నర సంవత్సరాల వ్యవధిలో అనేక అభివృద్ధి పనులు చేశామని,వాటిని ప్రజలందరికీ తెలియజెప్పే బాధ్యత ప్రతీ కార్యకర్త,జనసైనికుడిపై ఉందని ఎమ్మెల్యే అన్నారు.అదే విధంగా గ్రామాల్లో ఎటువంటి అభివృద్ధి పనులు ఉదాహరణకు డ్రైనేజీ నిర్మాణాలు,రోడ్డు నిర్మాణాలు ఉన్నా ప్రతీ నాయకుడు పెండింగ్ పనులను ఒక పేపర్ పై రాసుకుని ఆయనకు తెలియజేయాలన్నారు. గ్రామాల్లో ప్రజలు ఎటువంటి ఇబ్బందులు పడకూడదన్నారు.జలజీవన్ మిషిన్ పథకంలో భాగంగా ప్రతీ ఇంటికి మంచినీటి కుళాయిలు ఇస్తామన్నారు. అదే తరహాలో గోదావరి జలాలు కూడా ఇస్తామన్నారు.త్వరలో అధికారులతో కలిసి ప్రతీ గ్రామంలో పర్యటిస్తానని, ఇప్పటి వరకు చేసిన అభివృద్ధి పనులు ఎలా ఉన్నాయనేది పరిశీలించి, ఇంకా గ్రామాభివృద్ధిలో పంచాయతీ రాజ్ శాఖా మంత్రి,జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్న నేపథ్యంలో, వారిని ఆదర్శంగా తీసుకుంటూ మన పల్లెలను కూడా అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకుందామన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు....

నిషేధిత కలుపు మందును అమ్మకాలు నిలిపివేయాలి :ఏవో సౌజన్య

ఎస్ .రాయవరం, మే23,(మనసులో మాట):

ప్రభుత్వం నిషేధించిన కలుపు మందులు అమ్మకాలు నిలిపివేయాలని మండల వ్యవసాయ అధికారిని డి. సౌజన్య ఆదేశించారు. శనివారం మండలంలోని అడ్డు రోడ్డు జంక్షన్ లోని గల శ్రీనివాస సీడ్స్ ఫెర్టిలైజర్స్ దుకాణంలో తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా పురుగుమందులను పరిశీలించి కలుపు మందుల గురించి ఆరా తీశారు నిషేధించిన పారాక్ట్ డైక్లోరైడ్ 24%ఎస్ ఎల్ అనే గడ్డి మందు రైతులు ఎవరు వినియోగించవద్దని సూచించారు. ఈ దుకాణంలో ఉన్న సుమారు 20 లీటర్ల ఈ మందును గుర్తించి తక్షణము వీటిని అమ్మకాలు చేయవద్దని నోటీసులు ఇవ్వడం జరిగింది. మిగతా దుకాణాలు కూడా తనిఖీ చేసి వీటిని అమ్మకాలు చేయకుండా చేస్తామని తెలిపారు. ఈ మందు వల్ల అనేక ప్రమాదాలు జరిగాయని గుర్తించడం వల్లనే ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఏవో వెల్లడించారు.

ఉపాధి హామీ కార్మికుల సమస్యలపై ఆందోళన సిఐటియూ

అచ్యుతాపురం మే 23 మనసులో మాట.:దుప్పుతూరు ఉపాధి హామీ కార్మికుల సమస్యల పరిష్కరించాలని పని ప్రదే శంలో సిఐటియు ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఆర్ రాము, మండల కన్వీనర్ సోము నాయుడు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకానికి సరిపడ నిధులు కేటాయించకపోవడంతో గ్రామీణ పేదలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని

తెలిపారు. గతంలో అమలులో ఉన్న విధానాలను మార్చడం వల్ల కార్మికులకు పని దొరకడం కష్టమైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఫేస్ యాప్ విధానం కారణంగా నెట్‌వర్క్ సమస్యలతో కార్మికులు గంటల తరబడి పనిస్థలాల్లో వేచి ఉండాల్సి వస్తోందన్నారు. అలాగే వేసవి కాలంలో కార్మికులకు సమ్మర్ అలవెన్స్, మంచినీటి సౌకర్యం, మెడికల్ కిట్లు, టెంట్లు వంటి మౌలిక వసతులు కల్పించాలని కోరారు. ప్రతి కుటుంబానికి 200 రోజుల పని కల్పించి, రోజుకు రూ.700 వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. పెండింగ్ వేతనాలను వెంటనే విడుదల చేయాలని, పని కోరిన ప్రతి కార్మికుడికి ఉపాధి కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. 10 లక్షల రూపాయలు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో దేశంసెట్టి సత్యవతి, కొత్తమ్మ, శెట్టి లక్ష్మి , మంగ ,ప్రగాఢ వరలక్ష్మితదితరులు పాల్గొన్నారు.

తిమ్మాపురంలో మురుగు కాలువపై ఆక్రమణలు తొలగింపు

ఎస్. రాయవరం, మే 23,నసులోమాట): మండలంలోని అడ్డురోడ్డు తిమ్మాపురం గ్రామంలో మురుగు కాలు పై ఆక్రమణలు తొలగింపు ప్రక్రియ ప్రారంభించారు. స్థానిక పంచాయతీ ఆధ్వర్యంలో కాలువపై ఉన్న చిన్న చిన్న షాపులతోపాటు సిమెంటు పలకలు తొలగించి కాలువలో ఉన్న చెత్తాచెదరులను బయటకు తీసి పంచాయతీ ట్రాక్టర్ పై దూరంగా పంపడం జరుగుతుంది. ఎప్పటినుంచో పూడికపోయిన వాటిని

తీయడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు . ఎటువంటి ట్రాఫిక్,ఇతర ఇబ్బందులు లేకుండా ఎస్సై రమేష్ బందోబస్తు ఏర్పాటు చేశారు .పంచాయతీ కార్యదర్శి ప్రసాద్ దగ్గరుండి పనులు పర్యవేక్షిస్తున్నారు.

విశాఖ జిల్లా పరిశుభ్రత లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కలిసి రావాలి

ఆపరేషన్ క్లీన్ స్వీప్ ప్రారంభంలో జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్

భాగస్వామ్యమైన జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, ఇతర అధికారులు

విశాఖ సిటీ.. మే23(మనసులో మాట): పరిశుభ్ర విశాఖే లక్ష్యంగా నిర్వహించే ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ పిలుపునిచ్చారు. నగరంలో "ఆపరేషన్ క్లీన్ స్వీప్" కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ శనివారం ప్రారంభించారు. ఆర్.కె. బీచ్ పరిధిలోని లుంబినీ పార్కు వద్ద నిర్వహించిన కార్యక్రమంలో అధికారులు, పారిశుధ్య సిబ్బంది పాల్గొని శుభ్రతా చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ రూల్స్-2026 అమలుపై సుప్రీంకోర్టు కీలక ఆదేశాల జారీ చేసిందని, దానికనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం పరిశుభ్రత, శాస్త్రీయ వ్యర్థాల నిర్వహణపై మార్గదర్శకాలు అమలు చేస్తున్నట్లు గుర్తు చేశారు. ముఖ్యమంత్రి సూచనల మేరకు నగరంలో సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ నిబంధనలను 100 శాతం అమలు చేయడమే లక్ష్యంగా చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. రోడ్లు, డ్రైన్లు, ప్రజా ప్రదేశాలు గార్బేజ్ ఫ్రీగా ఉండేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు."ఆపరేషన్ క్లీన్ స్వీప్" పేరుతో ప్రభుత్వం నెల రోజుల ప్రత్యేక ప్రచార కార్యక్రమాన్ని చేపట్టిందని, తొలి వారంలో ఎల్లో పాయింట్స్, రెడ్ పాయింట్స్, గార్బేజ్ డంప్స్ తొలగింపుపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు తెలిపారు. జిల్లాస్థాయి అధికారుల నుంచి పారిశుద్ధ్య కార్మికుల వరకు అందరినీ భాగస్వామ్యం చేయాలని పిలుపునిచ్చారు. ప్రజల్లో సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ నిబంధనలపై అవగాహన కల్పించడం ప్రధాన ఉద్దేశమని చెప్పారు. విశాఖలో ఇప్పటికే వ్యర్థాల నిర్వహణను సమర్థవంతంగా అమలు చేస్తున్నామని పేర్కొన్న కలెక్టర్ మెర్జ్ విలేజెస్‌లో కనిపిస్తున్న చెత్త కుప్పలను పూర్తిగా తొలగించేందుకు జీవీఎంసీ ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతోందన్నారు. నాలుగు వారాల పాటు "ఆపరేషన్ క్లీన్ స్వీప్" కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తామని, విశాఖను మరింత పరిశుభ్రమైన నగరంగా తీర్చిదిద్దేందుకు కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. స్వచ్ఛ సర్వేక్షణ్-2026 మూల్యాంకనం ఇప్పటికే ప్రారంభమైందని, కేంద్ర గృహ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ తరఫున థర్డ్ పార్టీ సర్వేలు కొనసాగుతున్నాయని తెలిపిన ఆయన విశాఖకు మంచి ఫీడ్‌బ్యాక్ ఇచ్చి దేశంలోనే అత్యుత్తమ పరిశుభ్ర నగరంగా నిలబెట్టాలని ప్రజలను కోరారు. స్వచ్ఛ సర్వేక్షణ్‌లో విశాఖకు ఫస్ట్ ర్యాంక్ సాధించేందుకు ప్రజల సహకారం అత్యంత అవసరమని కలెక్టర్ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.కార్యక్రమంలో జీవీఎంసీ అదనపు కమిషనర్ నల్లనయ్య, సీఎంవో నరేష్ కుమార్, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్లు రామిరెడ్డి, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఎం కోడూరులో పెంట కొప్పలు- పట్టించుకోని అధికారులు



వి మాడుగుల మే 23 (మనసులో మాట)
మాడుగుల మండలంలోని ఎం కోడూరు గ్రామంలో పెంటకోప్పలు చెత్తాచెదారం గ్రామంలో పెరిగిపోతుండడంతో గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామం నుండి పెంటకుప్పలను చెత్త చదరాన్ని తరలించకపోవడంతో వీటి నుండి తీవ్ర దుర్గంధం వెదజల్లుతూ పలు రోగాలకు కారణమవుతున్నాయి. జిల్లా కలెక్టర్ గ్రామాలలో అపారిశుద్ధ్యని తొలగించాలని ఆదేశాలు చేస్తున్నప్పటికీ అవి ఆచరణకు నోచుకోవడం లేదు ప్రభుత్వం పలు పథకాల ద్వారా గ్రామాలలోని పెంటకుప్పలను తరలించాలని సూచనలు చేస్తున్నప్పటికీ గ్రామ పంచాయతీ అధికారులు స్పందించడం లేదు దీనిపై జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేయనున్నట్లు గ్రామస్తులు పేర్కొన్నారు ఈ విషయమే ఎం కోడూరు గ్రామ కార్యదర్శిని శనివారం నాడు వివరణ కోరేందుకు ప్రయత్నించగా కార్యదర్శి ప్రసాద్ అందుబాటులో లేరు.

గంజాయి నిర్మూలనే ధ్యేయంగా జిల్లాలో 'కార్డన్ అండ్ సెర్చ్' ఆపరేషన్ : ఎస్పీ

విజయనగరం, (మనసులో మాట) జిల్లా ప్రతినిధి, మే 23 :

విజయనగరం జిల్లాలో శనివారం ఉదయం 5 గంటల నుండి 'కార్డన్ అండ్ సెర్చ్' ఆపరేషన్ చేపట్టినట్లు ఎస్పీ ఎ. ఆర్. దామోదర్ తెలిపారు. ఆపరేషన్ వజ్రప్రహార్ లో భాగంగా ప్రజల రక్షణ, భద్రత, నేరాలు నియంత్రణ, గంజాయి నిర్మూలన, అనుమానిత వ్యక్తులు, నాటుతుపాకులు, నాటుసారా, అసాంఘిక కార్యకలాపాలు అరికట్టడమే లక్ష్యంగా 'కార్డన్ అండ్ సెర్చ్' ఆపరేషన్స్ నిర్వహించామని పేర్కొన్నారు. విజయనగరం 2వ పట్టణ పోలీసు స్టేషన్ పరిధిలో పూల్ భాగ్ ఏరియా, లెప్రసీ కాలనీలో, చీపురుపల్లి పోలీసు స్టేషన్ పరిధిలోని మెట్ట కాలనీలో సుమారు 100 మంది పోలీసు అధికారులు, సిబ్బంది, ఈగల్, స్పెషల్ పార్టీ సిబ్బందితో బృందాలుగా ఏర్పడి ఆకస్మిక తనిఖీలు చేపట్టినట్టు తెలిపారు. ప్రజల రక్షణ, భద్రత, నేరాలు నియంత్రణ, గంజాయి నిర్మూలన,

అనుమానిత వ్యక్తులు, అసాంఘిక కార్యకలాపాలు అరికట్టడమే లక్ష్యంగా సుమారు 350 ఇండ్లలోను, బహిరంగ ప్రదేశాల్లో ఆకస్మికంగా సోదాలు నిర్వహించామన్నారు. లెప్రసీ కాలనీలో మరియు మెట్ట కాలనీలోని అన్ని ఇండ్లలో ఆకస్మికంగా సోదాలు నిర్వహించి, అపరిచిత వ్యక్తుల వివరాలు సేకరించి, వారి వ్రేలి ముద్రలను ఎం.ఎస్.సి.డి. పరికరాలతో తనిఖీలు చేశామన్నారు. అదే విధంగా వాహనాల రికార్డులను పరిశీలించి, రికార్డులు సక్రమంగాలేని 21 మోటారు సైకిళ్ళను సీజ్ చేసి తదుపరి చర్యల నిమిత్తం పోలీసు స్టేషనుకు తరలించామన్నారు. అనుమానిత వ్యక్తులు పారిపోయేందుకు అవకాశం ఉన్న మార్గాలను ముందుగా గుర్తించి, ఆయా మార్గాలను పోలీసు బృందాలతో ముందుగానే దిగ్బందనం చేసామన్నారు. ఈ ఆపరేషన్లో పాల్గొన్న పోలీసు అధికారులు, సిబ్బందితో ఇంచార్జ్ అధికారులు మమేకమై "కార్డన్ అండ్ సెర్చ్" ఉద్దేశ్యాన్ని, ఈ ఆపరేషన్ లో అధికారులు, సిబ్బంది నిర్వర్తించాల్సిన విధులు, తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలను వివరించి, ప్రజలెవ్వరితో దురుసుగా వ్యవహరించవద్దని దిశా నిర్దేశం చేసినట్లు తెలిపారు. ఈ కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్లో చీపురుపల్లి డీఎస్పీ ఎస్. రాఘవులు, విజయనగరం 2వ పట్టణ పోలీసు స్టేషన్ సిఐ టి.శ్రీనివాసరావు, చీపురుపల్లి సిఐ శంకరరావు, ఎస్ఐలు, ఈగల్ మరియు స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

వివిధ రాజకీయ పార్టీలు సహకారంతోనే ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ సుగమం

రిటర్నింగ్ అధికారి అరుణ కుమారి

నెల్లిమర్ల, మే 23 :మనసులో మాట న్యూస్; కేంద్ర ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి అరుణ కుమారి కోరారు. శనివారం నెల్లిమర్ల తహశీల్దార్ కార్యాలయంలో సహాయ రిటర్నింగ్ అధికారి కె. శ్రీకాంత్ ఆధ్వర్యంలో జరిగిన అఖిలపక్ష సమావేశంలో ఆమె మాట్లాడారు. ఓటర్ల జాబితాలోని డూప్లికేట్ పేర్లు, మరణించిన వారి పేర్లు, అనర్హులను తొలగించి జాబితాను నవీకరించడం. 18 ఏళ్లు నిండిన యువత, వలసదారులు మరియు ఇప్పటివరకు జాబితాలో లేని అర్హులైన వారందరికీ అవకాశం కల్పించడం. "ఒక వ్యక్తి - ఒక ఓటు" అనే సూత్రాన్ని అమలు చేస్తూ, ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో నమ్మకాన్ని బలోపేతం చేయాలని కోరారు.

తాజా జనాభా లెక్కల ప్రకారం ఓటర్ల సంఖ్యకు అనుగుణంగా పోలింగ్ కేంద్రాలను కేటాయించడం. ఈ కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ ప్రతినిధి గేదెల రాజారావు, టిడిపి ఎస్సీసెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి పోతల రాజప్పన్న, వైసిపి నాయకులు సముద్రపు రామారావు, రాష్ట్ర ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి రేగాన శ్రీనివాసరావు, బిజెపి నాయకులు బూర్లే శ్రీధర్, జనసేన నాయకులు కరుమజ్జి గోవిందరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కె పద్మనాభం పాల్గొన్నారు.

ఈదురు గాలులకు కొబ్బరిచెట్టు కూలిన సంఘటనలో ఇద్దరు వ్యవసాయ కూలీలు మృతి.

పాయకరావుపేట మే 23 మనసులో మాట.: ఈదురు గాలులకు కొబ్బరి చెట్టు కూలి ఇద్దరు వ్యవసాయ కూలీలు మృతి చెందారు.అనకాపల్లి జిల్లా పాయకరావుపేట మండలం అరట్లకోటకు చెందిన వ్యవసాయ కూలీలు శనివారం మండలంలోని సత్యవరం గ్రామ శివారులో తమలపాకుతోటలలో పనులకు వెళ్ళి తిరిగి వస్తుండగా ఈదురు గాలులు బలంగా వీచడంతో గర్లంక ఎరకయ్య(41),గెడ్డమూరి శంకరయ్య(55) వీరిపై కొబ్బరి చెట్టు కూలి పడడంతో వీరిద్దరూ అక్కడికక్కడే మృతి చెందారు.ప్రమాద సంఘటన స్థలం వద్దకు సీఐ శంకర్రావు వెళ్లి పరిశీలించారు.జరిగిన సంఘటన పై ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ శంకర్రావు తెలిపారు.

అభినయ్ దర్శన్ దుశ్చర్యలను ఖండించిన అల్లూరి జిల్లా పాస్టర్లు

ఘటనతో తమకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం.. వాస్తవాలు వెలికితీసిన ఎస్పీ బృందానికి కృతజ్ఞతలు

అరకులోయ, మే 23 (మనసులో మాట): గత కొద్ది రోజులు కిందట అల్లూరి సీతారామరాజు జిల్లాలో క్రైస్తవ సమాజాన్ని కేంద్రంగా చేసుకొని చోటుచేసుకున్న దురదృష్టకర పరిణామాల నేపథ్యంలో అరకులోయ నియోజకవర్గం ఆరు మండలాలకు చెందినపాస్టర్ల సంఘ నాయకుల సమావేశంశుక్రవారంహుకుంపేట లోనితోమాచర్చిలోనిర్వహించారు.ఈ సమావేశానికి అనంతగిరి, దుంబ్రిగుడ, అరకులోయ, హుకుంపేట, పెదబయలు, ముంచంగిపుట్టు మండలాల పాస్టర్ల ఫెలోషిప్ అధ్యక్షులు, నాయకులు హాజరై ప్రస్తుత ఏజెన్సీలో ఇటీవల చోటు చేసుకున్న పరిణామాలపై పరిస్థితులపై విస్తృతంగా చర్చించారు. అనంతరం విడుదల చేసిన ఓ ప్రకటనలో అభినయ్ దర్శన్ ఈ ప్రాంతంలో నిర్వహించిన చర్యలను తీవ్రంగా ఖండించారు.సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన అల్లూరి సీతారామరాజు జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు మోద బాబూరావుమాట్లాడుతూ ఘటన జరిగిన 24 గంటల్లోనే వాస్తవాలను వెలికితీసిన అల్లూరి జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ మరియు పోలీసు బృందాన్ని అభినందించారు.ఈ సందర్భంగా పలువురు పాస్టర్లుమాట్లాడుతూ, అభినయ్ దర్శన్ కార్యకలాపాలకు అల్లూరి జిల్లా పాస్టర్లకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. తమ ప్రమేయం లేకుండానే ఆయన కొన్ని చర్యలు చేపట్టి క్రైస్తవ సమాజంపై, ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంత పాస్టర్లపై అపవాదులు మోపే పరిస్థితి తీసుకొచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు.అభినయ్ దర్శన్‌ను తాము మొదటినుంచేవ్యతిరేకిస్తున్నామ నిరాజకీయ రంగుతో తమ ప్రాంతంలో కార్యక్రమాలు నిర్వహించవద్దనిహెచ్చరించామని తెలిపారు. ఇప్పటికే ఉన్న రాజకీయ పార్టీల్లో చేరి రాజకీయాలు చేయవచ్చని సూచించినప్పటికీ, తమ సహకారం అందదని స్పష్టంగా చెప్పామని పేర్కొన్నారు. అయితే తమ మాటలను పట్టించుకోకుండా ఆయన తన యూట్యూబ్ ఛానల్ మరియు సోషల్ మీడియా వేదికల ద్వారా స్థానిక పాస్టర్లపై విమర్శలు చేస్తూ పోస్టులు, సందేశాలు ప్రచారం చేశారని ఆరోపించారు. ఆయన నిర్వహించిన పాదయాత్రకు తాముఎటువంటిసహాయసహకారం అందించలేదని స్పష్టం చేస్తూ ప్రజలు వాస్తవ పరిస్థితులను అర్థం చేసుకోవాలని కోరారు.భవిష్యత్తులో ఈ ప్రాంతంలో క్రైస్తవకార్యక్రమాలునిర్వహించేందుకు వచ్చే ఏ దైవసేవకులైనా సువార్తికులైనా స్థానిక పాస్టర్స్ ఫెలోషిప్అనుమతితీసుకోవాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. ఈ మేరకు ఆయా మండలాల పోలీసు సబ్ఇన్‌స్పెక్టర్లు, జిల్లా ఎస్పీకిమెమోరాండంసమర్పించనున్నట్లు వారు తెలిపారు.